
AR
177

# Childambaram Kaifyat and Kaifyats

# చిదంబరం కైఫీయత్ మొదలైన కైఫీయతులు



Editor : T. Sridharamurthy
General Editor: Natana Kasinathan., M.A.,

# CHIDAMBARAM KAIFIYAT
# AND
# OTHER KAIFIYATS

Editor
Vidvan. **T. Sreedharamurthy,**
*Telugu Pandit,*
Govt. Oriental Manuscripts Library,
Madras - 5

General Editor
**Natana Kasinathan,**
*Director,*
Department. of Archaeology,
Madras.

Price: Rs.104/-

©

***Govt. Oriental Mss. Library,***
**1995**

# చిదంబరం కైఫీయతు మొదలైన కైఫీయతులు

సంపాదకుడు
**టి. శ్రీధరమూర్తి,**
తెలుగుపండితులు,
ప్రాచ్యలిఖిత భాండాగారము.
చెన్నపట్టణము - 5

పునఃసంపాదకుడు
**నటన కాశీనాధన్,**
డైరక్టర్,
ఆర్కేఆలజి, తరమణి
మద్రాస్ - 600 113

వెల: రూ. 104/-

©

*ప్రాచ్య లిఖిత భాండాగరం*
**1995**

# Preface

In this volume we have local accounts like

1. **Chidambaram Kaifiyat**
2. **Senji Samasthanam Kaifiyat**
3. **Ratnagiriswara Kaifiyat**
4. **Matla Vamsa, Prasamasa Padyamulu**
5. **Sethyupathi Samasthana Kaifiyat etc.**

All these had been collected by Colin Mackenzi.

Local accounts, though contain sometimes, unbelievable events, have their own historical value. Hence this volume.

My thanks are due to former Tamil Development Secretary Mr. S.P. Ilangovan, I.A.S, present secretary Mr.R. Christodass Gandhi, I.A.S., Natana Kasinathan M.A., Director, Archaeology for their efforts to bring this volume.

Selvi P.Jayamma M.A.,M.Phil., read the proof of this book.

Yours
**Dr.S. Soundarapandian**
M.A.(Tamil), M.A.C(Eng),B.Ed.,Dip.Skt.,Ph.D.,
Curator



## A NOTE ON SANCTUM SANTORUM IN HINDU TEMPLES.

**Dr.S.Soundarapandian,**
M.A.,M.A.,B.Ed.,Dip.Skt.,Ph.D.,
Curator
Govt. Oriental Manuscripts Library
University Library Building
Madras - 5.

Sanctum sanctorum in Hindu temples, invariably, is quite narrow and congested, without ventillation for light and air!

Why is this?

Before seeing the exact reason, let us view the ideas putforth higherto in regard to this:

1. To prevent theft
2. To follow the cave traditions.

1. This idea holds no water because, as such, in the very set up of the sanctum sanctorum there is no special provision of whatever to prevent stealing of idols.

Moreover, not all the temples possess valuable idols of deities inside the santum sanctorum.

2. 'Since caves are narrow, people, following the cave temples, constructed the sacntum sanctorums also like caves.' This is one idea.

We can not say that our present temples had been developed only from cave temples. Even before temples people had been worshipiing deities in open area without shelters. That was the real origin of temples.

Now, let us ponder over the real reason for the conjestion of sanctum sanctorum.

In those days while grazing cattles, cowboys would go and sit under the trees. If there was sheltered house, they would prefer it. So, when small temples constructed, devotees,

taking this in mind, had been leaving the roof unbuilt. This we can see even today in countrysides in small temples without roof.

So, in the next stage, when devotees began to build better temples, the same idea dominated i.e. giving no room for cowherds and the like in sanctum sanctorums.

Later on, when Agamas were written, the sivacharyas and stapatis made it a rule to build the 'garbagraha' in a small room, irrespect of the area and size of the temple.

As a result, even great kings when they built great temples in vast area, constructed the garbagrahas in a congested manner.

So, only in order to keep the immediate place around the main deity, clear and free from peoples' touch, our sanctum sanctorums were built in such a type and this tendency has no connection with vedic or religious principles.



## CONTENT


| S.No. | Title | Pages |
|---|---|---|
| 1. | Chidambaram Kaifiyat | 1-18 |
| 2. | Senji Samasthanam Kaifiyat | 19-23 |
| 3. | Chennamala Devasthanam Kaifiyat | 24-27 |
| 4. | Jambukesrava devasthanam Kaifiyat | 28-36 |
| 5. | Tiruvallara Kaifiyat | 37-39 |
| 6. | Tondaman Palegaru Kaifiyat | 40-45 |
| 7. | Ratnagiriswarula Kaifiyat | 46-50 |
| 8. | Talakantisvara Temple Kaifiyat | 51-66 |
| 9. | Matlaraja Vamsa Prasamsa | 67-77 |
| 10. | Matlarvani Prasamsa | 78-83 |
| 11. | Sethupathi Samasthanam Kaifiyat | 84-87 |
| 12. | Elumalai Palyapattu Kaifiyat | 88-90 |
| 13. | Ramanathapuram Temple Kaifiyat | 91-97 |
| 14. | Surakkudi Chokkanatha Temple Kaifiyat | 98-102 |
| 15. | Chidambaranar Mahatyam Kaifiyat | 103-106 |
| 16. | Ariyakkudi Palayapattu Kaifiyat | 107-118 |
| 17. | Palini Panipatra Odayar Kaifiyat | 119-121 |
| 18. | Nilakkottai Kaifiyat | 122-127 |

# చిదంబరము కైఫీయతు

## కయఫీతు చిదంబరం దేవస్థానం పూర్వోత్రము.

సంస్కృతం చిత్సభ. అరవం చిత్తంబలం. అనగా జ్ఞానరూపంగా వుండబడ్డటువంటి వారికి సభానాథులు ప్రత్యక్షంగా కనుపడేది.

సంస్కృతం కనకసభ. అరవం పొన్నంబలం. అనగా స్వర్ణరేఖలు పూర్ణంగా వుండెను గనుక పూర్వపుషులు నామం వుంచిరి. వృత్తస్తతాండవం చేసినందున సంస్కృతం నృత్తసభ. అరవం తిరువంబలం అను నామం కలిగెను. సంస్కృతం దేవసభ. అరవం పేరంబలం. సకలదేవతలు వానం చేశేది. సంస్కృతం రాజసభ. అరవం నల్లంబలం. రథోత్సవము కాగానే స్వామివారు వెయికాళ్ళ మంటపములో వేంచేసి, నటరాజ స్వామివారికి గంధ పరిమెళాదులు అభిషేకం చేశి, ఆ సమయమందు సకల జనులు దర్శనం చేస్తారు గనుక, రాజరూపంగా శ్రీసభానాయకులు వేంచేశి వుంటారు గనుక, రాజ సభ అని పేరు గలిగినది. శ్రీ **మూలస్థానం**, అరవం తిరుమూల స్థానం, మూలం ఆదిమూలంగా **వుండ పడ్డది**. శివకామ సుందరి దేవస్థానం, అమ్మవారి గుడి. శివగంగ **తీర్థం. విష్ణు** స్థానం.

చిత్సభ పూర్వోత్రం యేమంటే ; పూర్వం రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం, న్యాయశాస్త్రం, వైశేషిక శాస్త్రం, పూర్వ మీమాంసా శాస్త్రం, వుత్తర మీమాంసా శాస్త్రం, సాంఖ్యశాస్త్రం, గౌతమ శాస్త్రం; పృథివి, అప్పు, తేజో, వాయువు, ఆకాశం పంచభూతాలు. 96 తత్వాలు, కామికాగమం, యోగాగమం, అచింత్యాగమం, కానానాగమం, అచితాగమం, దీప్తాగమం, సూక్ష్మాగమం, సహస్రాగమం, అంశుమాగమం, సుప్రభేదాగమం, విజయాగమం, దైవాగమం, నిశ్వాసాగమం, స్వాయంభువాగమం, అనలాగమం, వీరాగమం, కౌరవాగమం, మకుటాగమం, విమాలగమం, చంద్ర జ్ఞానాగమం, బింబాగమం, ప్రోద్గీతాగమం, లలితాగమం, సిద్ధాగమం, సంతానాగమం, సార్వోత్తానాగమం, పారమేశ్వరాగమం, కిలనాగమం, వాతులాగమం 28 యిట్లా చెప్పబడిన నాల్గు వేదాలున్ను, ఆరు శాస్త్రాలున్ను



పంచభూతం, యిరవై యెనిమిది ఆగమాలున్ను, నలభైమూడు స్తంభాలుగా స్వామి దర్శనం చేస్తూ వున్నారు. తొంభైయారు తత్వాలున్ను, తొంభైయారు గవాక్షులుగా దర్శనం చేస్తూ వునాగ్నిరు. ఇన్నూట యిరువై నాలుగు భువనాలున్ను, యిన్నూట యిరువైనాలుగు పలకలుగానున్ను దర్శనం చేస్తూవున్నారు. అరువైనాలుగు విద్యలున్ను అరువైనాలుగు పైవాసాలుగా వానం చేస్తూవున్నవి. యిరువైఒక వేలు 600 ఉచ్ఛ్వాస నిశ్వాసాలు పై తగుళ్లుగా వానం చేస్తూ దర్శనం చేస్తూవున్నవి. మూడుకోట్ల యాభైలక్షల రోమాలున్ను మూడుకోట్ల యాభైవేల ఆండ్లుగా వున్నారు. నవశక్తులున్ను తొమ్మిది కలశాలుగా వున్నారు. పంచాక్షరాలు అయిదున్ను అయిదు మెట్లుగా వున్నవి. సుబాహు, విమలుడు వీరిద్దరు ద్వారపాలకులున్ను రెండు తలుపులుగా వున్నారు. యాచొప్పున చిత్సభ ఆవరణంగా వుండి. విరాట్పురుష స్వరూపంగా వుండబడ్డటువంటి భూమియొక్క హృదయ మధ్యమందు పైన వ్రాయబడిన వారివల్ల వొక ఆవరణంవల్ల సుషుమ్నానాడిగా వుండబడిన చిదంబరక్షేత్రమందు సకలదేవతలతో వుండపడిన ఆవరణమందు ఆకాశ స్వరూపంగా ఉద్భవించి వున్నారు. ఆకాశ స్వరూపం తద్రూపంగా వున్నారు. అందుకు నల్లతెర వేశివున్నది. యిందుకు ముందర శ్రీ సభానాయకులు నర్తనచేశే భావనగా నామభాగమందు అమ్మవారితోటట్టు స్వామివారు వున్నారు. యాప్రకారం వుద్భవించినారు గనుక ఆ సభే శివ స్వరూపంగా వుండడమని పురాణ ప్రసిద్ధిగా వున్నది. యిట్లా వుండేటందువల్ల చిత్సభ అనేపేరు కలిగినది. చిత్సభ చిత్తు జ్ఞానం. సభ సభాస్థానం. ప్రాణమున్ను శరీరమున్ను యెటువంటిదో అటువలెనే సభ అనేది స్థానమునకు పేరున్ను, చిత్తు అనగా జ్ఞానాముక పేరున్ను చిత్సభా అని పురాణ ప్రసిద్ధిగా వున్నది. యిట్లా వుండబడిన చిత్సభకు పంచాక్షరీ మెట్లకు వెండి తగుళ్లు వేశివున్నది. ఆది యిటువంటి చిత్సభా స్థానమందు ఆకాశ స్వరూపంగా వుండే సాంబమూర్తికి సభానాయకులను అర్ధయామ దర్శనం చేశేటందుకు సకలదేవతలు వచ్చేటందువల్ల అర్ధయామ దర్శనం చేస్తే ముఖ్యంగా వుండేది. యిట్లా వుండేది చిత్సభ పూర్వోత్తరము రహస్యమని చెప్పుకోవడమేగాని, ఆ రహస్య పూర్వోత్తరము పురాయములోనున్ను లేదు. పెద్దలుగా వుండేవారు చెప్పడమున్ను, పూర్వము పండితులు చెప్పిన శ్లోకాలు చూర్ణికల వల్లనున్ను తెలిసినది గాని, పురాణంతో యీ చిత్సభా మహాత్మ్యము లేదు. పైన వ్రాయబడిన ఆవరణాలు అన్నిన్ని వున్నవి.

శ్లో. నమః పురాం విజయతే మహూగ్రవిషాయినే,
తేజసే దర్శనాన్ముక్తి దాయనేఽనంత మాయినే॥

శ్లో సృష్టిస్థిత్యుప సంహృతి స్థిరతరో
స్థాను క్రియాసంగ్రహ
క్రీడాబాలిత చిత్సభాపతి రసో
శేతేస్మ దేవ్యాసహ,
యూాయం సావరణాః గణాశ్శరణకాః
బాహ్యేంగణ స్థాయికాః
సర్వే సాయుధ పాణయః సహృదయాః
తిష్ఠంతు నంద్యాదయః॥

చూర్ణిక :

ఇహాఖిలు సకల భువన సంరక్షణ విచక్షణస్య దక్షిణద్వార శ్రీచిత్సభావాయ కస్య చరణారవింద సపర్యాపర్యాప్త శౌర్యాదార్యాది సకల గుణగణ విరాజమానః నంది భృంగి మహాకాళ చండికేశ్వర ప్రముఖాః ప్రమథగణాధిపాః శ్రుణుతేదానీం. మహతి చిత్సభామందిరే విరాజమానః, ఋగ్యజుస్సామాధర్వణ న్యాయశాస్త్ర వైశేషిక శాస్త్ర పూర్వ మీమాంసోత్తర మీమాంసా సాంఖ్య గౌడ శాస్త్రాణి, పృథివ్యప్తేజో వాయ్వాణక్రాశాః పంచ స్తంభాః కామిక యోగజ చింత్యకారణత్సు చుత దీప్త సూక్ష్మ అంశుమాన్య ప్రభేద విజయశైవ నిఃశ్వాస స్వాయంభువ అనిల వీరకౌరవ మకుట విమల చంద్రజ్ఞాన ప్రోద్గేతలలిత సిద్ధసంతాన సర్వోక్త పారమేశ్వర కిరణవాతుళ అష్టావింశ త్యాగమాః, పంచాక్షర సోపానాని చతుర్వింశతి ద్విశత భువనాని షట్‌శత ఉత్తరైకవింశ త్సహస్ర ఉచ్ఛ్వాస నిఃశ్వాస. పట్టిక తామ్రశకటాని, త్రింశత్కోటి ట్యర్ధరోమ నిష్కాని, తదుపరి నవ శక్తిసహిత విరాజమానః శ్రీ సభాపతిః॥ చిదాకారంగా వుండే సభగనుక చిత్సభ అని పేరు కలిగినది.

కనకసభ పూర్వోత్రం యేమంటే; పైన వ్రాయబడిన చిత్సభకు చేరిన దక్షిణం పక్కవుండే టందువల్ల శ్రీసభానాయకులు ఆనంద నృత్యం చేసే స్థానం చిత్సభ అనిన్ని, యీ ఆవరణం అనిన్ని తెలియక వుండెను గనుక, సకలమైన ఋషీశ్వరులున్ను యీ సభ కనకసభగా వున్నదని వారి జ్ఞాన దృష్టిచాతను కనకసభ అని తెలుసు కొన్నవారైరి. కనకసభ



అనే ఆవరణం యెటువంటి దంటే; పద్దెనిమిది పురాణాలున్ను పద్దెనిమిది స్తంభాలుగానున్ను, పంచాక్షర శిలలు అయిదున్ను అయిదు రాళ్లుగా భూమిని వున్నది. ఈ ప్రకారం నిర్ణయించి, చిత్సభవలెనే పైన రాగి తగుళ్లువేసి, బంగారు కలశాలు తొమ్మిదిన్ని వున్నవి. ఈ కనక సభలో నందికేశ్వరులు వున్నారు. శ్రీ సభానాయకులకు దీపారాధన యీ సభలో వుండి చేసేది. బ్రాహ్మణులు మాత్రం యీ కనకసభలో నిలిచి స్వామి దర్శనం చేసేది. యిట్లా వుండేది గనుక కనసభ ''తేన స్వర్ణసభేత్యేనాం జానంతి పరమర్షయః''.

నృత్తసభ పూర్వోత్తరము యేమంటే; పూర్వం శ్రీసభానాయకులు నృత్యదర్శన సమయమందు పూర్వం కాళి అయిన భద్రకాళి అయినది సకలమైన రాక్షసులను సంహారం చేశినందువల్ల, మనకు సమానమెవ్వరూ లేదు అని వొక గర్వాన్ని పొంది వుండెను. ఆ గర్వం చాతను బ్రహ్మలోకమందు పోయి బ్రహ్మను ''నాకు సమానమెవ్వరు? నాతో నృత్యం చాయ''మని అడిగినందున, ''నాకు తెలియదు. నా పిల్లకాయలు భరతుల వద్దికి పో''మ్మనుమని చెప్పిరి. దేవ సంవత్సరాలు పదివేల సంవత్సరాలు భరతులు మొదలయినవారితో నర్తనం చేశి, వారిని జయించి కైలాసానికి పోయెను. అక్కడికి పోయి, సాంబమూర్తిని (చూచి) ''నాతో నర్తనం చేస్తావా? లోకంలో స్త్రీలు నర్తనం చేసేది, మీరు పురుషులు నృత్తం చేసేది. మీకు యెట్లా యోగ్యత అవును? కాగా, నాతో వచ్చి నర్తనం చేయవలె''ననిన్ని కాళి చెప్పినందువల్ల, యిక్కడ సరిపడదు. కాగా, భూలోకమందు చిదంబర క్షేత్రమందు పోయి, నర్తనం చేస్తానని చెప్పి, చిదంబరములో నృత్తసభ వున్నదని చెప్పిరి. గనుక, యీ పుండరీకపురమందు ఆనంద నర్తనం చేశివుండే స్థానమందు నిల్చి కాళి అడిగెను. గనుక, కాళితో నర్తనం చేశెను. కాళితో నర్తనం చేశేటప్పుడు, బ్రహ్మ తాళం వేసెను. విష్ణువు మద్దళం వాయించెను. పార్వతి వేణాగానం చేశెను. చంద్ర సూర్యాదులు పిల్లాంగోవి వూదిరి. నందికేశ్వరుడు మృదంగం వాయించెను. తుంబురు నారదులు గానం చేశిరి. యీ చొప్పున, శ్రీ సభానాయకులు నర్తనం చేసి, అనేక నటనలు చేశి, వూర్ధ్వతాండవం చేశి, ఆ భద్రకాళిని గర్వభంగం చేశినందుననున్ను, వూర్ధ్వ తాండవం చేశినది గనుక, యీ సభకు నృత్త సభ అని పేరు కలిగినది. పూర్వం తాండవ రూపంగా స్వామివారు అవతరించి వున్నారు. ఈ ప్రకారం

వుండి నృత్య సభ, రథ రూపంగా లోపల ముప్పైనాలుగు స్తంభాలు అతి విచిత్రంగా వున్నది. రథవిమానంగా గుర్రాలు రథసారథి, యిటువలెనే రథరూపంగా వున్నది. అదిన్ని, భైరవ విమానం వుండేది రాగి తగుళ్లు వేసి బంగారు కలిశాలు మూడు వున్నవి. యీ చొప్పున రథరూపంగా విమానంగా వున్నది గనుక నృత్యసభ అని పేరు కలిగినది.

పూర్వం తాండవం చేశిన పూర్వోత్తరము వ్యాఘ్రపుర మాహాత్మ్యం, కాశీఖండంలో వున్నది.

శ్లో. కావీకరోతిస్మ సభాంతరాళే
కేళ్యా మహేశశ్చ పయాసలజ్జా,
తదంచితం బ్రహ్మపురం తదేయం
నామాంకితం చాఘహరం జనానామ్.

శ్లో. తథకృవార బడేవితన్వన్ (?)
తత్పాద యుగ్మం నిగళేన యుక్తమ్,
చకార సమ్యగ్నియమేన శంభుః
చిహ్నం శివ ద్రోహిజనస్య చాస్మిన్.

## దేవ సభ పూర్వోత్తరము :

ముప్పైముక్కోటి దేవతలు, నలభైయెనిమిది వేల ఋషులు, అష్టవసువులు కిన్నరకిం పురుషులు, సిద్ధులు సాధ్యులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, నాగాలు, రాక్షసులు, సకల క్షేత్రములో వుండబడ్డ దేవతలున్ను, సకలక్షేత్ర తీర్థాలున్ను యీ స్థలం పుండరీకపురంలో అర్ధయామంలో అయిక్యం అయినది. గనుక యీదేవతలు సకలమైన వారున్ను అర్ధయామంలో రాత్రి వాసం చేశేది గనుక దేవ సభ అని పేరు కలిగినది. దేవతలు వాసం చేశేటందువల్ల ఆ సభకు దేవసభ అని వుండేది. పేరంబలం అని అరవంలో పేరు కలిగినది. సభ అయినది విస్తారం మంటపంగా పైన రాగి తగుళ్లు వేవి తొమ్మిది కలశాలు వున్నది. ముందు, మంటపమున్ను, అయిదు రాగి కలశాలున్ను వున్నది. యీ ప్రకారం ఆవరనున్న పెద్ద మంటపంగా వున్నది. యిరువై యెనిమిది స్తంభాలు వున్నది. పేరంబలం అని పేరు వున్నది.



## రాజ సభ పూర్వోత్తరము :

వేయికాళ్ల మంటపం. పూర్వం వుండబడ్డటువంటి త్రిసహస్ర మునీశ్వరులున్ను యాగాది క్రతువులు చేశినందు వల్లనున్ను, పూర్వపురాజులు నడిపించి నందువల్లనున్ను, శ్రీ చిత్సభానాయకులకు ఆనిమాసం. ఆనిమాసం, మార్గలి మాసం, మాశిమాసం, యీమూడు రథోత్సవమయిన వెనక యీ వెయ్యికాళ్ల మంటపంలో స్వామివారిని వేంచేపుచేశి, మహాభిషేకం మొదలయినదిన్ని అభిషేకాదులు చేశి, సకలమయిన రాజాధిరాజులు దర్శనం చేశేటందువల్లనున్ను స్వామివారికి నటరాజు అనేపేరు కలిగినది గనుక, అటువంటిపేరు కల్గిన స్వామివారు రాజస్థానాధిపతిగా వేంచేశి, సకలమయిన రాజాధిరాజులు, సకలమయిన రాజజనులు వుండి దర్శనం చేశేటందువల్ల, అప్పుడు ఆ స్థానం రాజసభగానే వుండును గనుక, రాజసభ అని పేరు కలిగినది. రాజసభ అయిన వెయ్యికాళ్ళ మంటపమందు స్వామివారు మూడు దినాలు పగలు వాసంగా వుండేది. ఆ వెయ్యికాళ్ల మంటపం, వెయ్యి కాళ్లు వుంచి అతిశృంగారంగా ముందు హిరణ్యవర్మ రాజు విశ్వకర్మ నిర్మాణం చేశినది.

అటువంటి వెయ్యికాళ్ల మంటపం కొంచం శిథిలంగా పోయివుండి, శాలీవాహన శకం 1679* సం. శ్రీముఖ సం. కరుప్పపిళ్ల అనేవాడు మరామత్తు చేయించినాడు. యిప్పుడు బహువిచిత్రంగా వున్నది. ఆ మంటపం బహువిచిత్రంగా పైన మిద్దెవలెనే బహు విలాసంగా వున్నది. ఆ మంటపం అష్టగజాల తోటట్టు వున్నది. బహువిలాసంగా వుండేది. ఇటువంటి మంటపమున చేరినట్టు గంధవసంత మంటపం అని వున్నది. అందులో గంధం తొట్టివున్నది. ఆ చందనం తొట్టిలో స్వామివారు నిల్చి తీర్థం యిచ్చేది గనుక గంధవసంత మంటపం అని పేరు కల్గినది. యీ మంటపానకు 1054 కాళ్లు వున్నవి. యీ మంటపం మీద పైన చూస్తే సకల దేవాలయాలు చిత్సభ మొదలయినవి తెలుస్తున్నది. శ్లోకం పెద్దలు (వజ్జులు) చెప్పినది.

శ్లో. దిక్పాలకైః సర్వసమన్వితాయ
స్తంబేరమైః స్తంభ సహస్రశైవైః,
వసుంధరా రాజసభేతి శంభోం
సుశిక్షితా స్నానవతీశ సూనునా॥

---

* 1675 అని బ్రౌను నవరణ

**శ్రీమూలస్థానం పూర్వోత్తరము :**

పూర్వం మూల విరాట్పురుషు లైనటువంటి హృదయకమలం గిరి, చిదంబరం పర్వతంలో వుత్తర శృంగమందు తానే స్వయంగా వుండ పడ్డటువంటి లింగమూర్తి సకలలింగ మూర్తులకు ఆధారంగా వుండబడటువంటి వారు భూమిని సకలమైన ముప్పైముక్కోటి దేవతల వాసంగా వుండి దర్శనం చేస్తారు. పూర్ణకళగా యిక్కడ వాసం చేసేది, వొక కళమాత్రం సకల క్షేత్రంలోనున్న వాసం చేసేది. శ్రీమూలంగా వుండేది గనుక శ్రీమూలలింగం, శ్రీమూలనాథేశ్వరులు. అమ్మవారి పేరు వుమయాంబ. వ్యాఘ్రపాదులు కొమారుడు. వుపమన్యు భగవాన్లకు క్షీరసాగరం తెప్పించినవారు.

శ్లో. సర్వాత్మకం వ్యోమ సభాంత రస్థం
శరణ్య మాత్మేంద్రియగణ్య మాహుః.
ఉమాసమేతం సకలాపికేశ
క్షీరాబ్దిదం భక్త శిశోర్థితాయ||

వ్యాఘ్రపాదులు అనే రుషి చెప్పినది.

**శ్రీ శివకామసుందరీ అమ్మవారి ఆలయం
పూర్వోత్తరము యేమంటే :**

పూర్వం శ్రీ పార్వతి శ్రీ సభానాయకులు ఆనందనర్తనానకు సాక్షిగానున్న, లోకానకు అంతా మాతగానున్న, అక్కడ అక్కడ సకలక్షేత్రాలలోనున్న వొక కళానున్న, యీ క్షేత్రమందు పూర్ణ కళగానున్న, మూడు లోకాలకు అధిపతిగానున్న, సకల మంగళకరంగా స్వామివారు ఆనందనర్తనం చేశిన దినం ఆరభ్య వాసంగా వుండి, శివకామ సుందరి అని పేరు కలిగిన అంబగా నున్నది.

''శివపూర్వ పదానామ్నా భవానీ కామసుందరీ.''

**శివగంగ మహిమ :**

శివగంగ తీర్థమహాత్మ్యం యేమంటే అరువైయారువేల కోట్ల తీర్థాలున్న శివగంగలోనుంచి కలిగి, అక్కడక్కడ తీర్థస్థానాలయందు వొక వొక అంశం పోయివున్నది. ఆ అంశం వొకటిన్ని మాశినెల మఖానక్షత్రమందు స్నానం చేశిన వారివారి పాపం విమోచనం చేసుకొని,



వారివారి స్థానాలాకు పోతారు. శివగంగను దర్శనం చేశినందువల్ల బ్రహ్మలోకం కల్గును. స్పర్శచేతను విష్ణులోకం కల్గును. ఆచమనీయం చేశినందువల్ల రుద్రలోకం కలుగును. స్నానం చేశినందున సాయుజ్యాన్ని పొందుదురు. యిటువంటి శివగంగ తీర్థం తిరుక్కోళం వలె కట్టి చుట్టూ తాళ్వారంవలె కట్టి బ్రాహ్మణులు వారువారు స్నానంచేశి, శివపూజలు చేశేటందుకు ముస్తీపుగా కట్టివున్నది. చుట్టూ ప్రాకారం వలె కట్టివున్నది. మూడు వాకిళ్లు వుంచివున్నది.

శ్లో. అమలం లఘుశీతలం భవత్యాః
శివగంగే! సలిలం కథం నుగాహే,
అమలం వివృణోతి కంఠమూలం
జటిలం మస్తక మూష్మణం లలాటమ్.

శ్లో. న పరం పురమస్తి పుండరీకాత్
శివగంగా సదృశీ న కాపి సింధుః,
అపి హేమ సభానిభానచ గోష్ఠీ
నటరాజాదదికో న కోఽపి దేవః||
దేవదేవః స్వయం సాక్షాత్
తీర్థరూపేణ వర్తతే||

**చిత్సభకు పూర్వభాగమందు పరమానంద
కూపతీర్థ ప్రభావం :**

పూర్వం స్వామివారు ఆనందనర్తనం చేశేటప్పుడు ఆదేవి తీర్థ రూపంగా వుండే ఆనందాన్ని పొందినారు గనుక, స్వామివారికిన్ని దేవియందు అతి సంతోషాన్ని పొందినందువల్ల, పరమానంద రూపం అని నామధేయంతో వున్నది. సార్వకాలము ఆ తీర్థము అభిషేకము కావడము. మూడు అడుగులు బావిగా వున్నది.

''దేవదేవీ స్వయం సాక్షాత్కూపరూపేణ వర్తతే.''

**నూరుకాళ్ల మంటపము :**

నూరుకాళ్ల మంటపంలో అమ్మవారు రథోత్సవ మంటపంలో వుండేది. నూరుకాళ్ల మంటపం వొకటి వున్నది.

1. చిత్సభ, కనక సభ, వినాయకులు మొదలయిన దేవతలు ఆలయం గర్భగృహ ప్రాకారం.

2. శ్రీ మూలస్థానం, దేవసభ, నృత్తసభం పరమనాంచారు. యిది దేవాలయం లోపల ప్రాకారం.

3. విఘ్నేశ్వరులు, మహాగణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నూరు కాళ్లమండపం, శివగంగ, శ్రీ శివకామ సుందరి ఆలయం, సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, నవగ్రహ లింగం ఆలయం, రాజసభ, వెయ్యికాళ్ల మంటపం. యిది లోపడ ప్రాకారం - 1, గోపురాలు - 4.

శ్లో ''గోపురాణి చ చారూణి మమ మూర్త్యం తరాణి చ.''

4. పూర్వం జీర్ణమయిపోయివుంటే వీరప్పనాయడు అనే ఆయన మరామత్తు చేయించెను గనుక, వీరప్పనాయడి ప్రాకారం అనే పేరుతో తొమ్మిది వాకిళ్లు వున్నది. అందులో అయిదు వాకిళ్లు అడిచి (మూతలుపడి) వున్నది. నాల్గువాకిళ్లు వున్నవి. ఆ ప్రాకారంపైన చిన్నలింగాలుగా నవగ్రహలింగాలతో వున్నది. ప్రాకారం పెద్ద ప్రాకారం. 1

తిల్లయమ్మ మహాకాళి. స్వామివారితో నర్తనం చేశేటందుకు ప్రయత్న బడ్డది :

పూర్వం శ్రీ సభానాయకులు ఆనందనర్తనం చేశిన సమయమందు, స్వామివారి ఆనందనర్తన దర్శనం చేవిన మహాకాళి అయినది. పూర్వం బ్రహ్మభరతులు మొదలయిన వారిని జయించిన గర్వంచాతను, స్వామివారిని వచ్చి, మేము స్త్రీలుగా వుండేవారం. మాకు నర్తనం చేశేటందుకు యోగ్యతగాని, పురుషులకు నర్తనం చేశేటందుకు యోగ్యత లేదు. కాగా, మీరు నర్తనం చేశినారే? నర్తనం చేశి నటరాజులు అని పేరు వుంచుకొన్నారే? కాగా, నాతో నటనం చేశి జయించితిరంటే, మీరు నటరాజులు అని చెప్పవచ్చును. నాతో నటనం చేశేటందుకు రమ్మనమని ఆ కాళియొక్క గర్వంచాతను చెప్పెను.

స్వామివారున్ను ఆ ప్రకారమే, అంగీకరించి, దయాళంచాత కాళితో నర్తనం చేశేటందుకు వుద్యుక్తులై, స్వామివారు చిత్సభ వదలి ఒక మూర్తి నృత్తరూపంగా నృత్తసభలో ప్రవేశించి, బ్రహ్మాది దేవతలు వొకవొక తపోబలంచాత స్వామివారు నర్తనం చేశేటప్పుడు బ్రహ్మతాళం వేశెను.



విష్ణు పటహవాద్యం వాయించెను. పార్వతి వీణాగానం చేశెను. చంద్ర సూర్యాదులు పిల్లాంగోవి వూదిరి. నందికేశ్వరులు మృదంగం వాయించెను. తుంబురునారదులు సంగీతగానం, యిట్లా సకల దేవతలున్ను త్రిసహస్రమునీశ్వరులు, సకలమైన ఋషీశ్వరులు, రాక్షసులు మొదలయినవారితో కూడా నృత్తసభకు వచ్చి నర్తనం చేశిరి. నర్తనం చేశేటప్పుడు భరతశాస్త్రం మొదలయిన నర్తనాలంతా వొకవొక నాట్యంగా స్వామివారున్ను, ఆ భద్రకాళిన్ని సమానంగానే నర్తనం చేస్తూ వచ్చిరి. స్వామివారితో కూడా యీకాళిన్ని సమానంగా వున్నదే? అని విచారించి, ఆకాళిని గర్వభంగం చాయవలెనని ఆలోచన చేశి, శ్రీసభానాయకులు వూర్ధ్వ తాండవం చేశిరి. వొక పాదం భూమిననున్ను, వొకపాదం పొడుగుగానున్న నర్తనం చేశిరి. ఆ నర్తనం స్వామివారు చెయ్యంగానే, యీ భద్రకాళి అయినది లజ్జచాత, ఆ వూర్ధ్వతాండవం చేశేటందుకు సంకోచమయి తలవంచుకొనెను. స్వామివారితో సమానంగా నర్తనం చేశేమని వచ్చి అపజయం పొందెను గనుక, శివ అపరాధంచాతను వస్త్రాలు ఆభరణాలు నల్లగా పాయను. ఆశివద్రోహంచాతను కూడా వచ్చినటువంటి త్రిసహస్రమునీశ్వరులను జూచి, యీ శివాపరాధం వచ్చెనే యేమి అని చెప్పెను. ఆ త్రిసహస్ర మునీశ్వరులు యీ కాళిని చూచి, నీ శివాపరాధం స్వామివారినుంచి పోవలెనేగాని మరి యెవరినుంచి కానేరదు. అని చెప్పిరిగనుక, భద్రకాళి స్వామివారిని స్తోత్రం చేశెను. స్తోత్రంవల్ల సంతోషాన్ని పొంది, నీవు నాదేవి అంశముగనుక, నేను క్షమ చేశినాను. మరియెవరైనా అయితే భస్మీపటలంజేతును, అని చెప్పిరి. యీ శివాపరాధం నాకు నివారణమయ్యే మార్గం చెప్పమని కాళి అడిగెను. అందుకు చిదంబరానకు దక్షిణం బ్రహ్మపురం అని క్షేత్రం వున్నది. ఆ క్షేత్రమందు నీవు పోయి లింగప్రతిష్ఠచేశి, తటాకం తొవ్వించితివంటే, నీ శివాపరాధనకు నివారణం చేస్తాను అని చెప్పి అనుగ్రహం చేశిరి. స్వామివారి యనుగ్రహం చొప్పున బ్రహ్మపురమందు ప్రవేశించి, లింగప్రతిష్ఠ చేశి తటాకం తొవ్వించి, ఆ క్షేత్రమందు బహుదినాలు వాసం చేశెను. తబుసు చేశెను. కాళియొక్క తబుసువల్ల సంతోషాన్ని పొంది, కాళియందు అనుగ్రహం వచ్చి ''నీకు యేమి కావలెను?'' అని అడిగెను. అప్పుడు కాళి చెప్పినది - నాకు శివద్రోహ నివారణం చేసి, యీ బ్రహ్మపురం క్షేత్రానకు నా పేరు కలగచేశి, నిత్యం చిదంబరవాసం చేశేటట్టు అనుగ్రహం చాయవలెనని వరం అడిగెను. స్వామివారు అనుగ్రహం వచ్చి, శివద్రోహం నివారణమైనది

అని చెప్పి, యీ క్షేత్రానకు నీపేరే కలిగివుంటున్నది అని చెప్పి, అనుగ్రహం చేశి, చిదంబర క్షేత్రమందు వాసం చాయమని అనుగ్రహం చేశిరి. కాళి తబుసు చేశినందువల్ల శ్రీకాళిపురం అని పేరు కలిగినది.

**చియ్యాళి :** కాళి పూజచేశెను గనుక, కాళికేశ్వరులు, చియ్యాళిలో వుండపడ్డ దేవస్థానం. కాళి తొవ్వించినది, కాళితీర్థం, గుంట.

యీ ప్రకారం వరాన్ని పొంది చిదంబరక్షేత్రమందు శ్రీసభానాయ కుల స్థానానికి వుత్తర భాగమందు శివప్రియ తీర్థానకు పూర్వభాగమందు, యీ క్షేత్రానకు దుష్టగ్రహాల యొక్క వుపద్రవం లేకుండా, పశ్చిమాభి ముఖంగా శ్రీసభానాయకులను హృదయ కమలమధ్యమందు ధ్యానం చేసుకొంటూ వాసంచేస్తూ వున్నది.

యీ క్షేత్రానకు *తిల్లవనంగా వుండపడ్డటువంటి తిల్లారణ్యక్షేత్రం, సకల సృష్టి పరిపాలనం, దుష్టనిగ్రహం చేశే కాళి గనుక తిల్లనాయకి అని పేరు కలిగినది. అరవంలో తిల్లయమ్మ. యిటువంటి పేరు కల్గిన దుర్గ ప్రసిద్ధిగా వున్నది.

యీ చిదంబర స్థళమే శివస్వరూపం గనుక యీ క్షేత్రములో శివద్రోహం చేశినవాండ్లు వాసానకు యోగ్యం లేదు గనుక, అన్యక్షేత్రమందు శివద్రోహ నివారణం చేసుకొని, స్వామివారి అనుగ్రహంచాత, యీ క్షేత్రవాసం చేస్తూ, తిల్లనాయకి అనేపేరుతో వున్నది. శ్లోకాలు పూర్వం పెద్దలు చెప్పినది :

శ్లో. **కాళీం కరోతిస్మ సభాంతరాళే**
**కేళిం సభేశః కృపయా సలజ్జామ్,**
**తదర్చితం బ్రహ్మపురం తదీయ**
**నామాంకితం చాఘహరం జనానామ్॥**

త్రిసహస్రమునీశ్వరులు, తిల్లమువ్వాయిరం. బ్రాహ్మలు వైదీకులు, పూర్వ శిఖగల వాండ్లు.

పూర్వం చిదంబరక్షేత్ర మందు, తిల్లారణ్యమందు త్రిసహస్రమునీశ్వ

---

*తిల్లై (తమిళము) అనగా అగరుచెట్టు Rottler అని బ్రౌను వ్యాఖ్య.



రులు వాసం చేస్తూ వుండిరి. పతంజలి, వ్యాఘ్రపాదులు యిద్దరున్ను, పార్వతి మాత్రం పరమేశ్వరుల నర్తనం చూచివున్నది గనుక, ఆ నృత్త దర్శనం బ్రహ్మ మొదలయిన దేవతలు దర్శనం చేశిరి. వ్యాఘ్రపాదులు, పతంజలి యీ యిద్దరి భక్తులనిమిత్యం, యీ క్షేత్రమందు నర్తనం చేశిరి గనుక, ఆ నర్తనం బ్రహ్మమొదలయిన దేవతలు, త్రిసహస్ర మునీశ్వరులు దర్శనం చేసిరి. బ్రహ్మ అంతర్వేదిలో యజ్ఞప్రయత్నం చేశి, ఆయజ్ఞనిమిత్యం రుత్విక్కులుగా త్రిసహస్ర మునీశ్వరులను పిలుచుకొని పోయి వారివల్ల కొంతకాలం యజ్ఞం నెరవేరి, బహు దినాలు వాసంచేస్తూ వుండిరి. యిట్లావుండగా హిరణ్యవర్మ చక్రవర్తి తన రాజ్యంలోవుండబడ్డటువంటి, తనకు రాజ స్వతంత్రమైన ద్రవ్యంలో అయిదులో వొక భాగం శ్రీ సభానాయకులకు దత్తం చేశి, అందుల జీర్ణోద్ధారణం చేయవలెనని స్వామివారిని ప్రార్థన చేశెను. అప్పుడు స్వామివారు హిరణ్యవర్మ చక్రవర్తిని జూచి, నీవుపోయి నాకు పూజ చేయతగ్గ త్రిసహస్ర మునీశ్వరులు అంతర్వేదికి బ్రహ్మయాగం నెరవేర్చేకొరకు పోయివున్నారు. వారిని నీవు పోయిపిలుచుకొని వచ్చి, వారివల్ల వుత్సవాది పూజ నైవేద్యములు నడిపించుమని స్వామి అనుగ్రహం చేశెను. హిరణ్యవర్మ చక్రవర్తి అంతర్వేదికి పోయి త్రిసహస్ర మునీశ్వరులకును మూడు వేల రథాలు నిర్ణయి,చి, ఆ రథాలలో త్రిసహస్ర మునీశ్వరులను వుంచుకొని, మునీశ్వరులతో కూడా యీ చిదంబర క్షేత్రానకు వచ్చి చేరినంతలో వ్యాఘ్రపాదులు పతంజలి భగవాన్లకు మూడువేల రథాలు వొప్పగించిన సమయములో మూడువేల రథాలలోనున్ను, వొకరథంలో వొక బుుషీశ్వరులు ల్యాకపా యను. అప్పుడు యీ రాజు అతి వ్యవసనాన్ని పొంది 'వొకముని కానమే!' అని విచారాన్ని పొంది, ప్రాణత్యాగం చేయవలెనని వుద్యుక్తుడా యను. ఆ సమయమందు స్వామి అశరీర వాక్కుగాను చెప్పినది. యీ త్రిసహస్ర మునీశ్వరులలో నేను వొకరిని గనుక, నేను సభతో ప్రవేశమయినాను. కాగా, నీవు విచారపడవద్దు, అని చెప్పెను. రెండువేల తొమ్మన్నూట తొంభైతొమ్మిది బుుషులకున్ను వారివారికి గృహాలు కట్టించి, దేవాలయం చుట్టూ నాలుగు వీధులలోనున్ను యీ రెండువేల తొమ్మన్నూట తొంభైతొమ్మిది బుుషులకున్ను యిండ్లు యేర్పరచి, గృహప్రవేశం చేయించి, వారివారికి సర్వమాన్య అగ్రహారాదులు కృషి కలుగచేశెను. శ్రీ సభానాయకులకు షోడశోపచారంగా పూజ చేసుకొని, యీ కృషివల్ల యాగాదిక్రతువులు చేసుకొని, యీ చిదంబర క్షేత్రమందు నిత్యవాసం చేసుకొని వుండిరి.

శ్లో. సిద్ధాన్వయానామేతేషాం
పావకోజ్జ్వల రోచిషామ్,
అహమేక శ్త్రీసాహస్ర
సంఖ్యా సంఖ్యాతి పూరకః॥

మధుర హాలాస్య మాహాత్మ్యంలోనున్ను, తిరువాలూరు మాహాత్మ్యం లోనున్ను యీ కథలు వస్తున్నది.

వాలివాహన శకం 1607 (1685 A.D.) వరకు రాజ్యతంత్రం చేశిన ప్రభువుల అనుగ్రహంవల్ల, యీ త్రిసహస్ర మునీశ్వరులయిన తిల్లమువ్వాయిరం బ్రాహ్మలకు అన్నవస్త్రానికి కష్టం లేకుండా నడిపించిరి. రాజప్రభువులు నడిపించిన జీవనాలలో పుష్కలంగా యజ్ఞాది క్రతువులున్ను, వారి వారి నిత్యకర్మములున్ను చేసుకొని, శ్రీసభానాయకులకున్ను యీ పంచాక్షరీ ప్రాకారాలలో వుండపడ్డటువంటి దేవతలకున్ను పూజచేసుకొని సుఖాన వుండిరి.

ఆ తరువాత శ్రీసభానాయకులకు వుత్సవ రథోత్సవాలకు నడపపడ్డటువంటి జాగీరులు, క్షేత్రాలు, మిరాశీలు, మఖములు, రాజ్యతంత్రం చేశే ప్రనువులు దయచేయక నిలిపివేశిరి గనక, స్వామివారిని పూజచేశే వారికిన్ని జీవనం ల్యాకపోయెను.

శ్రీసభానాయకులు, యీ తిల్లైమువ్వాయిరం బ్రాహ్మలకు పూర్ణ అనుగ్రహం నాతను తిల్లమువ్వాయిరం బ్రాహ్మలవల్లనే యాచకవృత్తిగా రామేశ్వరం మొదలు కాళహస్తివరకు, గృహ్యాతీర్థం తిల్లవడంగం మొదలు, మళయాళం పరియంత్రం, యీ మధ్యలో వుండ బడ్డటువంటి గ్రామప్రతి గ్రామాదులలోనున్ను సంచరించి, శివభక్తులుగా వుండేవారిని అనుసరించి, వారికి శ్రీసభానాయకుల విభూతి యాచకవృత్తిగా వారివారి యథాశక్తి వల్ల యిచ్చిన ద్రవ్యాన్ని తీసుకోవచ్చి స్వామివారికి అర్చనలు నైవేద్యములు కాలకాలమందు నడిపించుకొని, ఆ స్వామి ప్రసాదంవల్ల జీవనం కల్గచేసుకొని, స్వామివారికి అర్చనలకు నైవేద్యములకు యిచ్చిన వార్లను స్వామివారి సన్నిధానమందు నిత్యప్రతి నిత్యమున్ను స్మరణచేస్తూ వుండిరి. స్వామివారికి పూజచేశే తిల్లమువ్వాయిరం బ్రాహ్మలు యిన్నూటయిరువై పాళ్లవారు, యిన్నూటయిరువై అయిదుమంది వున్నారు. స్వామివారికి శ్రీసభానాయకులు మొదలయిన దేవస్తానాలకు నిత్యముగా వొక పాలువారుగా పూజచేశేది.



యీ ప్రకారం యేడునెలలు పదిహేను దినములకు వొకరు పూజచేశేది. ఆ ప్రకారం వారివారి భాగదినమందు పూజచేవి, లోతక్కువ దినములలో దేశములలో సంచారం చేసుకొని వుండేది. వారు ఆ ప్రకారం పూజచేసుకొని ముఖ్యమైనటువంటి కాంచీపురం, జంబుకేశ్వరం మధిరె, తిరువాలూారు, తిరుణామల, యిటువంటి స్తళాలలో పూజచేశే మర్యాదలుగా లేదు. యీ చిదంబర క్షేత్రమందు శ్రీసభానాయకులకున్ను, శ్రీమూలనాథస్వామి వారు మొదలయిన వారికిన్ని వైదీక పూజగా చేస్తూవున్నారు. వేదోక్తంగా నడిపించేటందువల్ల వైదీక పూజ. యిట్లా వైదీక పూజ చేశేటందువల్లనున్ను, పూర్వం మూల విరాట్పురుషులు సంపూర్ణకళగా వాసం చేశేటందువల్ల శివస్వరూపంగా వుండబట్టటువంటి వేదం గనుక, సంపూర్ణకళగా వుండే చిదంబర స్వామి, చిత్తుజ్ఞానం, అంబరం ఆకాశం, అటువంటి మాయగా వున్నటువంటి స్వామివారికి వైదీక పూజ నడుస్తూ వున్నందువల్ల యీ స్తళానకు పూజ చేశేటందువల్ల వేళ్లు 225 పాళ్లవాండ్లున్ను పైన వ్రాశిన జీవనం వల్ల కాలక్షేపం చేసుకొంటూ వైదీకులు యోగ్యతగా యజ్ఞాది క్రతువులు చేసుకొంటూ వుండేటందువల్ల దీక్షితులు అనే నామధేయం కలిగిన వారై 225 పాళ్లవారు వున్నారు. వీళ్లు సంబంధ బాంధవ్యాలు: యీ తిల్లమువ్వాయిరం వాండ్లలో వొకరికి వొకరు సంబంధాదులే గాని, వేరేయితర స్తళాదులలోగాని, యితర దేశాదులలోనున్ను, చతుస్సముద్ర పర్యంత్రం తిల్లమువ్వాయిరం బ్రాహ్మలు అనేవారు లేరు. యీ చిదంబర క్షేత్రమందు యిన్నూటయిరువై అయిదు పాళ్లవాండ్లున్ను వెయ్యింటికి జనం వున్నారు, దీక్షితులు అనే నామదేయం గలవాండ్లు. యిటువంటి దీక్షితులవాండ్లు వొక చోట వర్తక వ్యాపారం యిటువ,టి జోలులు లేదు. ఆ స్వామివారిని పూజచేశి, స్వామివారి పేరు చెప్పుకొని, వారి వారివద్ద యాచకం చేసుకొని, స్వామి సన్నిధానమందున సదావాసం చేస్తూ ప్యాదలుగా వున్నారు. ప్రసిద్ధులుగా దీక్షితులవాండ్లుగా వున్నారు. త్రిసహస్రమునుల వంశస్తులు ద్రావిళ్లు.

శ్లో. సమధీత చతుర్వేదాః
షడం గాధ్యయనోత్సుకాః,
అభ్యస్త సర్వ మీమాంసాః
న్యాయ విస్తారకోవిదాః॥

శ్లో. పురాణజ్ఞాన భూతార్థాః

సర్వశాస్త్ర ప్రవర్తకాః,
పాకయజ్ఞ హవిర్యజ్ఞాః
సోమసంస్థాధురంధరాః॥

శ్లో. వాజపేయార్జిత శ్వేత
చ్ఛత్ర స్థగిత దిక్తటాః,
త్రిసహస్ర ద్వాదశాః
పౌండరీక పరాయణాః॥ (విధాయినః)

శ్లో. యైరధ్వరే సమాహూతే
పురుహూతే చిరం శచి,
శ్వాసై రూష్మమయీం చక్రే
మరుదుద్యాన మారుతాన్॥

శ్లో. తే సత్రిణః సదాశంభో
రర్చనా కర్మ కర్మఠాః,
వేదోక్త మంత్రవిధినా
మమ పూజావిధాయినః॥

శ్లో. త్రిసహస్ర ద్విజన్మానః
ఇతి ఖ్యాతిం పరాం గతాః,
కర్తారః సర్వయజ్ఞానాం
భస్మరుద్రాక్ష పూజితాః॥

యీ క్షేత్రం ముఖ్యంగా వుండబడ్డటువంటి శివక్షేత్రాలకున్ను, ముఖ్యంగా ఆకాశ స్వరూపంగా చిదంబరం అనే నామధేయంతో ప్రఖ్యాతిగా వుండే క్షేత్రము. చిదంబరములో వుండపడ్డటువంటి అన్యదేవస్థానంలు తీర్థాలు వుండేది:

పతంజలి భగవాన్లు, శ్రీసభానాయకుల ఆనందనర్తన. దర్శనం చాయవలెనని యీ క్షేత్రమందు వచ్చేటప్పుడు పాతాళ లోకమునసుంచి వచ్చేటప్పుడు ఆయన బయలు వెళ్లినది నాగతీర్థం. యీయన ఆత్మార్థం పూజచేశినది అనంతేశ్వరులు, లింగం. స్వామికి అభిషేకం చేశేటందుకు తానుగాను కల్గచేశినది గనుక అనంతతీర్థం. ఆదిశేషుడు కట్టిన ఆలయమున్ను ఆయన కలుగచేశిన తీర్థం గనుక అనంతతీర్థం. అనిన్ని,



అనంతేశ్వరులు అనిన్ని పేరు కలిగినది. యవ్వనతీర్థం. ఈ తీర్థప్రభావం హేమసభానాథ మాహాత్మ్యంలో వున్నది. హరీశ్వరులగుడి, కమలేశ్వరుల గుడి, వరణేశ్వరులగుడి, నరముఖ వినాయకగుడి, దక్షిణద్వార వీథిలో వుపమన్యు పూజచేశినది, వుపమన్యు లింగం గుడి. తిరుప్పాక్కడలె, బ్రహ్మలింగంగుడి, బ్రహ్మతీర్థం.

యీ ప్రకారం సకలమయిన దేవతలున్ను శ్రీసభానాయకుల దర్శనం చేసుకొని, వారివారి ఆత్మార్థానకుగాను పూజ చేశినది అనేకంగా వుండబడుతున్నది. తీర్థములు:

1. శివగంగ దేవాలయంలో మూడో ప్రాకారంలో వుండబడ్డది. పరమానంద రూపం బావి, మొదటి ప్రాకారంలో వుండబడ్డది. పూర్వం వరుణదేవుడి వల్ల ప్రకాశమయినది.

2. గుహ్యతీర్థం. సముద్రం తూర్పున కిళ్లత్తొర.

3. వ్యాఘ్రతీర్థం. ఆలయానకు బయట వుండేది.

4. యవ్వనతీర్థం, 5. నాగతీర్థం, 6. అనంతతీర్థం, 7. బ్రహ్మతీర్థం, 8. శివప్రియతీర్థం, 9. క్షీరాబ్దితీర్థం.

యీ తీర్థాలు ముందు దేవతలవల్ల ముక్తికొరకై నిర్మాణించబడ్డది. గనుక, యీ* దశతీర్థ ప్రభావం అంతా చిదంబర మాహాత్మ్యం, పుండరీక పురమాహాత్మ్యం, హేమ సభానాథ మాహాత్మ్యం, వ్యాఘ్రపుర మాహాత్మ్యం, యీ నాలుగు పురా పురాణములలో నున్ను చెప్పబడుతున్నది. యీ చొప్పున యీ చిదంబర క్షేత్రానకు పూజచేసే తిల్లమువ్వాయిరం దీక్షితులువాండ్లు వ్రాయించినది. చిదంబర దేవస్థానం పూర్వోత్రం.

**విష్ణుమహిమ:**

పూర్వం కైలాసానికి పోయి యీశ్వరుణ్ణి జూచి, స్వామి! మీరు పూర్ణకళగా వాసం చేశేస్థానం యెక్కడ? నాకు తెలియచాయవలెనని (విష్ణువు) అడిగెను. అందుకు యీశ్వరులు చెప్పినది; భూమియొక్క హృదయ కమలమధ్య చిదంబర పుండరీకపుర క్షేత్రమందున పూర్ణకళగా నున్ను, సకలక్షేత్రమందు వొకకళగా నున్ను యీప్రకారం వాసంగా

---

* 1వ సంఖ్యలోని పరమానంద రూపం బావిని చేర్చుకొన్నచో దశతీర్థములగును.

వున్నాను. సకల క్షేత్రాలలో వాసంచేశే వొకకళానున్ను రాత్రి అర్ధయామమందు ఆ చిదంబర క్షేత్రంలో చిత్సభలో ఐక్యం చేసుకొంటున్నాను అని చెప్పెను. విష్ణువు చెప్పినది:

స్వామీ! అటువంటి క్షేత్రమందు మీరువాసం చేసుకొని వుంటే, ఆ నందనర్తనం చేసుకొని వున్నారే! మీ ఆనందనర్తనం నేను దర్శనం చేసుకొని వుండేటట్టు అనుగ్రహం చాయవలెనని అడిగెను. యీశ్వరులు చెప్పినది: నీవు పోయి చిత్సభకు పడమర పశ్చిమ శృంగమందు అనేకదేవతలు ఆనంద నర్తనం దర్శనం చేసుకొంటున్నారు. నీవు పుండరీకపుర క్షేత్రానకు పోయి ఆ దేవతలతో కూడా వుండి దర్శనం చేస్తూవుండు. నేను ఆనంద నర్తన సంతోషంచాత లోక వ్యాపారాలు తెలియకుండా వుందును. నీవు ఆ పుండరీక పురమందు వుండబడ్డటువంటి శివభక్తులకు ఆధి వ్యాధి చోరవ్యాఘ్ర దుష్ట రాజ పాప దుర్భిక్షం యిటువంటి వుపద్రవాలు లేకుండా సురక్షణ చేసుకొంటూ వుండమని చెప్పెను.

విష్ణువు అయినవారు అదిక సంతోషం తోటట్టు యీశ్వరుణ్ణి ప్రదక్షిణ నమస్కారం చేశి, స్వామీ! నేను మీ ఆనందనర్తన దర్శనానకు మాత్రం మనవి చేసుకొన్నందుకు పుర సంరక్షణకు కూడా వుత్వర్వు యిస్తిరి గనుక, నేను ధన్యుడనైతిని, అని చెప్పి పుండరీకపురమందు వచ్చి, పశ్చిమ శృంగమందు సకలదేవతలతో కూడా వాసం చేస్తూ వున్నారు. తిల్లగోవింద రాజులు అనే నామధేయం కల్గినవారై యున్నారు. పూర్వపురుషులు ధ్యానం చేయబడ్డ శ్లోకాల వల్ల గోవింద నామాంకితం కల్గినది.

కాళితో యీశ్వరులు నర్తనం చేశేటప్పుడు విష్ణు మృదంగం వాయించెను గనుక, అప్పుడు నిలిచెను. విష్ణుస్తళం వున్నది.

యీ కయిఫీతు చిదంబరక్షేత్రానకు అర్చకులయిన తిల్లమువ్వాయిరం బ్రాహ్మలవల్ల యీ స్తళపురాణాలు చిదంబర మాహాత్మ్యం, పుండరీక పురమాహాత్మ్యం, వ్యాఘ్రపుర మాహాత్మ్యం, హేమసభానాథ మాహాత్మ్యం, నాలుగు మాహాత్మ్యాలలో రాబడ్డటువంటి పూర్వోత్రములు తెలిసికొని వ్రాశినది గుమాస్తా విట్టలనాయన.

యీ చిదంబర క్షేత్రమే శివ స్వరూపం గనుక, క్షేత్రానకున్ను తీర్థానకున్ను స్వామివారి వల్ల మహిమ కలిగినది అనిన్ని, యీశ్వరులే



యీ స్వరూపంగా యీక్షేత్రమందు వుద్భవించినట్టు పురాణ ప్రసిద్ధి వున్నది.

యీ చిదంబర క్షేత్రానకు నాలుగు పురాణాలు గనుక, అందులో కథలు అన్నిటిలో వుండేది వొకటే గనుక, చిదంబర పురాణం మాత్రం వ్రాశి, లోతక్కువ పురాణార్థ ప్రకారం ఆ కయిపీతు తెలుసుకొని వ్రాయనయినది.

యీ చిదంబర క్షేత్రానకు, శ్రీసభానాయకులకున్ను, సకల దేవతలకున్ను షట్కాల పూజ నైవేద్య తాంబూల నిత్యోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సములు పక్షోత్సవములు అన్నిన్ని యాచకవృత్తిచాత నడుస్తున్నది. వొఖటన్ని దాఖలులేదు. సకల క్షేత్రాలలో నడిచే విభవములకంటే బహు చక్కగా నడుస్తున్నది. యీ స్తళానకు భూమండలమందు వుండబడిన జనులు అందురున్ను స్వామివారికి, అర్చనలకున్ను, దీప ధూపములకున్ను అభిషేకములు మొదలయిన వుత్సవాలకు వారివారి యథాశక్తిచాత నడిపిస్తే ముక్తి కల్గును అనిన్ని, కామ్యార్థం కొరకున్ను నడిపించేటందువల్ల యింత అభిషేక ద్రవ్యాదులు మొదలయినదిన్ని లెఖదాఖలు వుండేది లేదు.

యీ స్తళమందు పూర్వం మొదలు ధర్మం చేశినవారు మోక్షం పొందిన వయినమున్ను, కామ్యం పొందిన వయినమున్ను చిదంబర పురాణములలోనున్ను యితర పురాణంలో నున్ను వున్నవి.

యిటీవల శాలీవాహన శకం 1685 (క్రీ.శ. 1758) బహుధాన్యసం, ప్రాంసువాండ్లలో శెంబడదోర్* అనే దొర నేత్రోపద్రవంచాత వుండెను. యిట్లా వుండగా, అతని దుబాశీ ముత్తుపిళ్ల అనేవాడితో యీనేత్ర వుపద్రవానికి అవుషధాలవల్ల నివారణం కాలేదే! అని విచారపడిన సమయమందు, దుబాశి యీస్తళ వృత్తాంతం తెలిసినవాడు గనుక, శివగంగా స్నానం భక్తిచాత చేస్తిరంటే నివారణమువునని చెప్పెను. అప్పుడు శివగంగ తీర్థం తెప్పించుకొని, స్నానంచేవి 45 దినములు స్నానం చేశినందున నేత్రోపద్రవం నివారణమాయను. ఆ పిమ్మట దైవానుగ్రహం చాత స్వస్తమయినది గనుక, మనసొత్తులో శాశ్వతమయిన ధర్మం చాయవలెనని బుద్ధితోచి రాజసభ అయిన వెయికాళ్ల మంటపములో కొంత శిథిలముగా నున్ను వర్షానకు కురుస్తూవుండెను. ఆ వెయికాళ్ల మంటపం మరామత్తు చేయించెను. అతని పేరు ప్రశిద్ధి గాదు.

---

* Chambre D' or? అని బ్రౌను సూచన.

# చెంజి సంస్థానము కైఫీయతు

**మన్నారుగుడి :**

**కయిఫీతు చెంజి సంస్థానం యొక్క
పాళెగారు కర్నాటకం వగైరా, వన్నియ
కులం వారియొక్క పల్లెవారు,
వొడయారు పాళెం.**

శాలీవాహన శకం[1] ..... ఆనందనామ సంవత్సరం యువరంగ క్కాళాక్కిత్తొళవొడయారు అనే ఆయనకు, యితని తండ్రి రంగప్ప క్కాళాక్కిత్తొళవొడయారు అనే ఆయన బాల్యమందే కొమారునికి యువరాజ్యంగా వుంచి, రాజ్యం చేస్తూ, అతనియొక్క పాళెగారు తనానకు నిర్నయించెను గనుక, తండ్రి యిరువై అయిదు యేండ్ల పిమ్మట చనిపొయను గనుక, యువరంగ క్కాళాక్కత్తొళవొడయారు అనే నామధేయం గలిగినవాడై, పైన వ్రాశిన సం. రాజ్యపాళెగారు తనానకు పట్టాభిషిక్తుడాయను. వీరి పెద్దల వంశ పారంపర్యంగా నడవపడ్డటువంటి జాగీరు గ్రామాలు మున్నూరింటికి, మహాణాలు యిరువై యేడింటికి కసుబా వొడయారు పాళెయం శీమ జాగీరుగా నడుస్తున్ను, యిదిగాక పాళెంకోట, వృద్ధాచలం, మన్నారుగుడి, తిట్టగుడి యీ తాలూకాలలో కొన్ని గ్రామాల పాళెగారు తనంలో నడవబడ్డటువంటి మీరాశీలున్ను అనుభవించుకొని, పైన వ్రాయబడిన జాకీరు గ్రామాలకు పేటుకస్సు రూకపైకం ఆరికాటి సుబాదారులైన అనవర్దీఖాను సాహేబువారికి[2] పైకం యిస్తున్ను సుఖాన యీ పాళెగారు మిరాశిన్ని జాగీరు గ్రామాల శీమనున్ను అనుభవించుకొని వొడయారు పాళెం వీటిగెరు షీటిగా బహుదినాలుగా వున్నటువంటి నగళ్లులోనే సుఖాన వుండిరి. కొంత సిబ్బందీ, నాలుగువేల జనం, కర్నాటకం తుపాకీలున్ను వుంచుకొని అడవిరాజ్యం గనుక పాళెగారు తనమున్ను నడుపుకొని వుండెను. యీ యువరంగ క్కాళక్కత్తొళవొడయా

1. శా.శ. 1656 అని బ్రౌను సూచన (1734 A.D.)

2. Anvar and Durkhan who was killed in A.D. 1748 అని బ్రౌను సూచన.



రున్ను అతిధర్మశాలి, గుణశాలి, తనయొక్క జాగీరు గ్రామాదులలోనున్ను, పాళెగారు గ్రామాదులలోనున్ను, వొడయారు పాళెం, జయంకొండ చోళపురం, కుళుకావల్ పొరగుడి, గంగ కొండపురం, వానకరయంపట్నం, కరుప్పూరు, తాతెంపేట, పళూరు, వేళాంగుడి, శుద్ధమల్లి, శొందొరై, వెన్నాండారుగుడి, శెన్నవనం, కుళుమూరు, పంబరప్పి, రాజేంద్రపట్నం, ఆండిమఠం, వెళందె, తిరుకళప్పూరు, ముత్తు శెవ్వామఠం, పల్లికొండ పెరుమాళ్లగుడి యిట్లా కొన్ని గ్రామాలలో దేవాలయాలు కొన్ని ఛిద్రంగా పోయినదాన్ని మరామత్తు చేయించి, కొన్ని స్థళాలలో విష్ణు శివస్థళాలు నూతనంగా ప్రతిష్ఠ చేయించి, పైన వ్రాశిన స్థళాలలో అన్ని స్థళాలకున్ను వుత్సవ రథోత్సవాలు చేయిస్తూ అతిధర్మశాలిగా వుండెను. స్థళాలలో అన్నిటికిని నిత్యపడితరం మొదలయినవిన్ని కాలాకాలమందు పూజ నైవేద్యములు నడిపిస్తూ సుఖాన వుండెను. యిదిగాక యింకా కొన్ని అగ్రహారాలు తనయొక్క సీమలో వానరయం పట్నం, వొడయారు పాళెం, కరుప్పూరు, అండియావరం, ఆయిదిపాళెం, వుక్కోట, పుళియంతోప్పు, మోవూరుముట్టం, పళువూరు, కాడెంపేట, కిళియప్పట్టు యిట్లా యింకాకొన్ని గ్రామాదులలో బ్రాహ్మలకు యిల్లు కట్టించి, అగ్రహారాదులు చేయించి, సర్వమాన్యాలు యిచ్చి, వారివద్ద ఆశీర్వాదం పొందుతూ సుఖాన వుండెను. యిటువంటి ధర్మగుణాలతో గ్రామాంతరాలకు సవారీ బయలు వెళ్లితే తనయొక్క రాణువ తోటట్టుపాలకీ అందలం సవార్‌గా అతి స్తవ్యాన్ని పొందినవాడుగా, అతి మృదుత్వగుణం గలవాడుగా బయలు వెళ్లి తనయొక్క నిత్యకృత్యంతోటట్టు తన హద్దులో వుండ తగ్గువాడుగాని, అతి శూరుడు కాడు. యీ చొప్పున అతిధర్మంతోటట్టు చొక్కనాథ పిళ్ల అనే పేరుగలవాణ్ణి మంత్రిగా వుంచుకొని, సుఖాన యీ మిరాశీలు, జాగీరుగ్రామాలు అనుభవించుకొని ముప్పై అయిదు సంవత్సరములు సుఖాన వుండుకొని, సంవత్సర ప్రతి సంవత్సరములున్ను సర్కారు పేష్కసుపైకం కట్టుకొని వుండెను యిట్లా వుండగా విరోధి సం. శాలీవాహన శకం.....[3] సం. రోగం సంభవించి నెల రెండు నెలలు వుపద్రవపడి చనిపోయను. యితనికి పుత్రసంతానం లేదు.

శాలీవాహన శకం[4] ...... వికృతి సం. యువరంగ

3. 1769 A.D. 4. 1770 అని బ్రౌను సూచన

క్కాళాక్కత్తొడయారు అనే ఆయన తమ్ముడు, నల్లప్పకాక్కాళాక్కత్తొళవొడయారు అనే ఆయన పట్టాభిషిక్తుడై పట్టం కట్టుకొని, పెద్దలు అనుభవిస్తూ వున్న, అన్న నడిపించిన ధర్మాలు, దేవాలయాలు, అగ్రహారాదులు సర్వమాన్యాలు నడిపిస్తూ అతిమృదుత్వశాలిగా, సుబ్బరాయపిళ్లె అనే వెలంవాడు మంత్రిగానున్ను వుంచుకొని, సుఖాన శీమలో పాళెగారు తనం చేస్తూవుండి, తన అన్న వుంచిన నాల్గువేల దళాన్నిన్ని వుంచుకొని పోషించుకొని, పాళెగారు తనంలో నిండా తొందరలు గాకుండా అతి గుణశాలిగా ప్రఖ్యాతిగానున్న నవాబు సాహేబులవారికి నిండా మర్యాదగా నడుచుకొంటూ వుండెను. యిట్లా వుండగా, యీ చొప్పున పది సంవత్సరములు అనుభవించుకొంటూ వుండగా, శాలీవాహన శకం[5] ..... వికారి సం నవాబు సాహేబులవారు సుముదల్లె సాహేబులవారు యీ జాగీరు గ్రామాలు జప్తిచేశి, సర్కారు దాఖలు చేసుకొని పాళెగారు తనం మాత్రం దయచేశి వుంచి నడిపించిరి. జాగిరి పాయను గనుక పాళెగారు తనం మాత్రం చూచుకొంటూ, జీవనమార్గం తప్పి కష్టపడుతూ వుండిరి. శిబ్బందిన్ని తోశివేశి వూరికె వొక పాళెగాడుగా, పెద్ద కాపుగా వుండెను. మరిన్ని మూడు సంవత్సరములకు పిమ్మట నవాబు మముదల్లీఖాను సాహేబులవారు యితనికి నడిచిన జాగీరు గ్రామాదులలో జప్తిచేశిరి గనుక, యీ గ్రామాదులలో వున్న కాపులు మొదలయినవారు నబాబు వారికి రుజువు లేక పోయిరి గనుకనున్ను, అడవి రాజ్యంగా వుండెను గనుకనున్ను, తిరుగా యీ నల్లప్పక్కాళా క్కత్తొళవొడ యారిని పిలువనంపించి, సకల మర్యాదల నడిపించి, వొడయారుపాళెం శీమ అంతానున్ను యీయన వశంచేశి యిజారాగా నిర్నయించి, సంవత్సర ప్రతి సంవత్సరమున్ను వీరు యిజారాపైకం..... కట్టేటట్టు నిర్నయించి శీమ తిరుగా వీరివశం చేశిరి గనుక, యిజారాపైకం సంవత్సర ప్రతి సంవత్సరములున్ను నబాబు సాహేబుల వారికి యిచ్చుకొని, తామే లాభలోభాట అనుభవించుకోని ఆశీమలో కొన్ని గ్రామాదులలో కాపుతనం చేసుకొంటూ, కాపుతనంలో గొప్పగా యీపాళేరు తనంగా వుండిరి. యీచొప్పున శాలీవాహన శకం[6] ..... క్రోధి సంవత్సరం వరకు నడుస్తూ సుఖాన వుండెను. క్రోధి సంవత్సరం చనిపాయను.

యితని కొమారుడు రంగప్పక్కాళాక్కత్తొళవొడయారి అనే ఆయన

5. A.D. 1779 అని బ్రౌను సూచన

6. శా.శ. 1706 A.D. 1784 అని బ్రౌను సూచన.



బాలుడుగా పదియేండ్లవాడుగా వుండెను. యితను తండ్రియొక్క న్యాయప్రకారం యిజారాశీమకు రూకలు పైకం నబాబు సాహేబుకు యిచ్చుకొని పాళెగారు తనమున్ను చేసుకొంటూ ప్రమాదీచ సం. శాలీవాహన శకం[7] ..... వరకు కాపుతనంగానే వుండెను. యిద్లావుండగా ఆనంద సం.[8] చనిపాయను.

యితని కొమారుడు యవరంగ క్కాళాక్కత్తొళవొడయారు అనే ఆయన బాలుడు యెనమిది యేండ్లవాడై వుండెను గనుక, జీవనానికి చక్కగా జరగకుండా వుండి కొన్నిదినముల కిందట వున్న వుద్యోగస్తుల వల్ల యీ పైన వ్రాశిన గ్రామాదులలో కాపుతనం చేసు కొంటూ వుండెను గనుక, నబాబున్ను వీరికి యిచ్చిన యిజారాశీమను జప్తిచేశెను గనుక నిండా ప్యాదలుగానే వుండిరి. ఆ పిమ్మట నన్ను మహారాజు శ్రీ మేస్తరు వాలీసు దొరగారున్ను ఈ శీమ సరకారులో దాఖలు చేసుకొని పాళెగారు తనానకు వీరిపెద్దల దినాలలో యెంత మట్టుకు వారికి నడుస్తూ వుండెనో, అది దయచేశి నడిపించినారు గనుక, ఆ పాళెగారు మీరాశీలలో చేరినది. గ్రామ ప్రతి గ్రామాదులలోనున్ను రొక్కాదాయం, ధాన్యాదాయం నడవపడ్డటువంటి మిరాశీలు దయచేశినారు గనుక, అందుల మిరాశీలు అనుభవించుకొని సుఖాన వున్నారు. యీచొప్పున వొడయారు పాళెంలో యీ వన్నియ కులవంశ మందు చంజి సంస్తానాధిపతుల యొక్క వంశములో యువరంగ క్కాళాక్కిత్తొళవొడయారు అనే ఆయన వొడయారు పాళెయం కాపురస్తులుగా వుండి ఆరు తొట్టికట్ల యిల్లు కట్టుకొని, కొన్ని కర్నాటక తరహా గానే మహళ్లు కట్టించి, యీ శీమలో పెద్దకాపుగానున్ను, పాళెగారుగానున్ను, అతి బుద్ధిశాలిగా 15 యేండ్ల చిన్నవాడు వున్నాడు. పాళెగారు తనానికి తక్కిన కార్యస్తుల వల్ల సరకారు పనులలో కళవు కన్నాలు[9] వుత్తరవాదం చేసుకొని వున్నారు. యీ చిన్నవాడు అతి బుద్ధిశాలిగానున్ను, బ్రాహ్మణ విశ్వాసంగలవాడు, బహు ధర్మిష్ఠుడు, నిగర్వశిరోమణి, యీ చొప్పున విద్వత్ప్రసంగములు చేస్తూ సుఖాన వున్నాడు.

7. శాశ. 1715 A.D. 1793 అని బ్రౌను సూచన.

8. A.D. 1794.

9. కళవు కన్నాలు = Stealing and burglary అని బ్రౌను.

యీ చొప్పున వన్నియ కులంవారి యొక్క చంజి సంస్థానం వొడయారు పాళెంవారి యొక్క కయిఫీతు వ్రాయించినది. యువరంగ క్కాళాక్కత్తొళవొడయారు పాళెగారు వక్కీలు మన్నారుగుడి తాలూకా వక్కీలు వోబళయ వ్రాయించిన ప్రకారం వ్రాశినది గుమాస్తా విట్టలనాయన.



# చెన్నమల దేవస్థానం కైఫీయతు

## కైఫీయతు చెన్నమల దేవస్థానం సుబ్రహ్మణ్య స్వామి స్థానికులు వ్రాయించినది.

పూర్వం నారదులవల్లను వాయువు భగవానులకున్ను ఆదిశేషునకున్ను సంవాదం తగిలి, మహామేరు శిఖరములోను వుత్తర భాగమందుండ వడ్డ సంజీవి శిఖరమున వాయుభగవానులు తమొయక్క బలపరాక్రమము వల్ల మేరువుయొక్క శిఖరాలను అనేకం ఫరారి చేశిన సమయములోను శ్రీ కనిర్గుం డివనంలోను సంజీవి శిఖరం వచ్చిపడెను. ఆ సమయంలోను సకలమైనటువంటి దేవతలతోనున్ను విష్ణువు వచ్చివాసం చేశెను. ఆ తరువాత స్కందమూర్తి సూరసంహారం చేశేకొరకై దేవతలయొక్క సేనాపతిగాను ప్రయాణమై వచ్చిన సమయములోను భూమండలంలోను గిరి అనబడ్డటువంటి పర్వతాలకు ఆదిక్యం కలవాడు గనుక యీ నిర్గుండి వనములో వున్నటువంటి సంజీవి శిఖరము వద్దికి వచ్చి అనేక మైనటువంటి సేనలతోను వాసం చేశెను. ఆ సమయములోను స్కందమూర్తిని పాణిగ్రహణం చేసుకొనే కొరకై విష్ణు అంశమైన వల్లి, దేవి యిద్దరున్ను తపను చేస్తూ వుండిరి. ఆవల స్కందమూర్తి అయిన సుబ్రహ్మణ్యస్వామి సూరుణ్ణి సంసారం చేశి తిరుగా యీ సంజీవి శిఖరమైన శిరోగిరి వాసస్థులయిరి.

యీ శిరోగిరితో పురాణాలలో వుండే సంజీవి పేళ్లు. సంధాన కరణి అనబడ్డ దివ్య[1] మూలికవల్ల జీవరాసులు మొదలయి న యెటువంటి వారలున్ను రెండు తునకలు అయినవారిని యీ దివ్య అవుషధం వేశిన మాత్రాన కూడి వఖటి అయ్యేది. శల్యకరణి అనబడ్డ దివ్య అవుషధం వల్లను గుణం యేమంటే వుణాలు మొదలైనవి ఆరి పొయ్యేది. సమాన కరణి అనే దివ్యవస్తువల్ల యుద్ధములోను ఆయుదాలు మొదలైనది శరీరములోను తగులుకున్నది. యీ అవుషధంవల్ల గుణమయ్యేది.

---

1. వమూలవల్ల అని మూలం; వస్తువల్ల - అని పాఠాంతరము.

మృతజీవని అనే దివ్యవస్తువు వల్ల చనిపోయిన వాండ్లు బ్రతికేది. యిదిగాక వెంజార్రై[1] అనబడ్డ సారెపాము తెల్లవర్ణముతోను వాసముగా వుండేది. పూర్వమందు ఋషులు మొదలయినవారు ఆ పామును పట్టి అమృతం భక్షించేది. రెండు తుండ్లుగా అయినప్పటికిన్ని వఖనిగా కూడి పొయ్యేది. యీచొప్పున అమృతంగల వెన్‌చార్రై యీ గిరిలో వున్నది.

యిదిగాక సకలమైన దేవతలను సృష్టింప బడ్డది మహామహిమగల తీర్థం. ఆ తీర్థమునకు మామహ తీర్తమని పేరు కల్గుతున్నది. యిప్పుడు ప్రకాశము లేదు. పది సంవత్సరాలుకు వఖసారి తీర్థం కలిగి రెండు నెలలు వుండి వర్షాకాలములో తీశిపోతున్నది.

కొండమీద సుబ్రహ్మణ్య స్వామి. ఈ సుబ్రహ్మణ్య స్వామి మహా మూర్తికరం కలవాడు. జనులు కొంగుముడులతోను[2] యావత్తున్ను వారివారి అభీష్టాన్ని ప్రార్థనలు చేసుకొని, అది సిద్ధించిన తరువాత వారు చేశిన ప్రార్థనలు చేసుకొని, అది శిద్ధించిన తరువాత వారు చేశిన ప్రార్థనలు చెల్లించేది.

ప్రతి సంవత్సరం తైపూశ[3] నక్షత్రములో రథోత్సవం.

1. కొండమీదను సుబ్రహ్మణ్య స్వామిగుడి,
2. మార్కండేశ్వర స్వామిగుడి,
3. వల్లి యమ్మవారిగుడి,
4. మామాహ తీర్థం.

యిదిగాక కొండమీదను పురాణ సిద్ధ ప్రకారం వుండబడ్డటువంటి దివ్య అవుషధములు మొదలైనదిన్ని, కైయాద యెట్టి, కాణాబిమానై[4] కరినొచ్చి, వెంజార్రై యిట్టి పేళ్లు గలది వున్నదని చెప్పుకోవడము గాని ప్రకాశము లేదు. అగుబడేది లేదు.

యిదిగాక యీ చెన్నమల అనేది తూర్పు పడమరగా నిడుపుగా వుండేది. యీ కొండకొలత సుమారు నిడుపు 165 చారల ప్రమాణము చదురానకు 4 లెఖను బిళ్లలు. 4416 వెడల్పు తెలియదు. అంతు

1. నగా పెంజరయని బ్రౌను వివరణము, 2. కొంగు ముండ్లతోను అని మూలము.
3. పుష్యమాసము పుబ్బ నక్షత్రము. 4. కాణాఖోనై



పొడుగు భూమి మట్టానకు స్వామి గుడివరకున్ను అడుగులు 3లెక్కను 173కి.మైలు 62 అమ్మవారి గుడిపైన అడగులు 143. నడికొండ అడుగులు 443 కి.మైలు. 4-4. కొండకింద యీ చెన్నమనలకు వుత్తరం వఖగడియ దూరంలోను అశవాన పేరు కలిగిన తిరుముఖ మలెందనాదులు, తిరుందారు కోళలి అమ్మన్ అనబడ్డ యీశ్వరస్థళమునకు, శ్రీముఖ వికసిత నాదులు, సుగంధకుంతలానాయకి స్థళము. పూర్వమందు వఖ కారణార్థము వల్లను స్వయం వ్యక్తమైన స్థళము. ఆ తరువాత సుబ్రహ్మణ్య స్థళం కలిగినది. యీ స్థళమునకు పురాణము లేదు. లోకరూఢి వల్లనున్నూ, దృష్టాంతానకు కనుపడ్డటువంటి ఆకృతి వల్లనున్నూ స్వయం వ్యక్తమని తోచనవుతున్నది. చెన్నమలకు యీశాన్య భాగమందు అడివారములోను చోళప్రతిష్ఠ అయినటువంటి కైలాస నాథస్వామి అనే పేరుగల శివస్థళములోను పైన వ్రాయబడ్డ సుబ్రహ్మణ్య వుత్సవమూర్తి వుండేది. వుత్సవ రథోత్సవాలలు మొదలైనదిన్ని సర్కారు తస్తీక్ ప్రకారానకు అడివారములోను నడస్తూవు న్నది.

ఈ స్థళానకు పూర్వమందు రాజ్యప్రభుత్వం చేశినవారు యీ చెన్నమల అనే గ్రామాన నాలుగు దిక్కుల రాళ్లువేయించి, ఆ గ్రామాలు దేవునికి అనుభవసిద్ధి అయ్యేటట్టుగాను శిలాశాసనములు వ్రాయించినారు గనుక, ఆ శాసనాలు హాజరులో వుండెగనుక వూరికి నాలుగు దిక్కులకున్ను నేను పోయిచూశి శాసనాలకు నకళ్లు వ్రాస్తిని. హాజరులో వుండపడ్డటువంటి మూడు శాసనాలు యీ స్థళములోను, పూర్వాధీకులుగాను పరంపరగా పూజ చేశేవారు. యీ స్థళపురాణం స్కాందంలోను కుమార సంహితలోను, శిరోగిరి మహాత్మ్యం అని 1 అధ్యాయం కద్దు. అరవములోను 206 పాటలు హాజరులో వున్నది. అడివారములోను కైలాసనాథ స్వామి గుళ్లో వుండే విగ్రహాలు.

| | | |
|---|---|---|
| 6 | విఘ్నేశ్వరుడు మొదలైనది | 7 |
| 3 | సుబ్రహ్మణ్య స్వామి నాచ్చార్లకూడా | 3 |
| 1 | సభాపతి | 2 |
| 1 | వుమామహేశ్వరులు | 2 |
| 1 | చంద్రశేఖరులు అమ్మవారు | 2 |

| | | |
|---|---|---|
| | అరువత్తు మువ్వరు | 63 |
| 1 | శ్రీబలినాయకులు | 2 |
| 1 | కంగాశిమూర్తి భిక్షాటణ | 1 |
| | | — |
| | | 82 |
| | | — |

యీ స్థళం పూజచేశేవాండ్లు చెన్నగిరి పండితులు మొదలైన జనం 11, పాళ్లు 4.

1 குறுகள் சென்னிகிறி பண்பிதன் ஒப்பிதம்

2 மொதபர்குஸ்தானீக ஞகய்யன் ஒப்பிதம்

3 றெண்டாம்பர்கு வள்ளிஅயன் ஒப்பிதம்

4 மூணாம்பர்கு முத்துசாமி அய்யன் ஒப்பிதம்

5 ஞலாம்பர்கு மாமய்யன் ஒப்பிதம்



# జంబుకేశ్వర దేవస్థానం కైఫీయతు

**కైఫీయతు దేవస్తానం జంబుకేశ్వరం వగైరా.**

పూర్వమందు జంబువనంగా వున్నయడల బ్రహ్మ మొదలయిన దేవతలు తమ తమ అభీష్టములు శిద్ధించే కొరకై తబును చేశిరి. పరమేశ్వర ప్రసాదం కొరకు తబును చేశినయెడల పరమేశ్వరులు ప్రత్యక్షమై, బ్రహ్మ యింద్రుడు జంబురుషి శ్రీరాములు పార్వతి అగ్ని అగస్త్యులు సూర్యుడు చంద్రుడు యీ తొమ్మిదిమందికిన్ని వారివారి అభీష్టాన్ని యిచ్చి వరస క్రమాలు జ్ఞావుపదేశం చేశినందువల్ల, యీ క్షేత్రానకు జ్ఞానక్షేత్రం అని పేరు కలిగినది. స్వామివారు వారికొరకై ఆవిర్భవించినందుక శంకరేశ్వరులు అనేపేరు కల్గినవారై యుండిరి. యిటువంటి జ్ఞానక్షేత్రమందు కైలాసాన్నుంచి ప్రమథగణాలు యిద్దరు వొఖరికి వొఖరు వారివారి మనోహంకారముల చాత నీవు పెద్ద, నేను పెద్ద అనే వాగ్వాదములు గలవారై, వొఖవారితో వొఖరు మదంచాత చెప్పినందున, మదమేనుగ అయిపోదువనిన్ని, స్వల్పంగా చెప్పినందున స్వల్ప చాత జెంతువగా పోదువనిన్ని శాపగ్రస్తులై, ఆ ప్రమథ గణాలు యిద్దరున్ను వొఖ యేనుగగానున్ను, వొఖ లూత జంతువగానన్ను బయలు వెళ్లి వున్నందున కైలాసమందు వసించి వున్నందుచాత ఆమనోనిశ్చయంవల్ల పరమేశ్వరుణ్ణి స్వామీ! మా అహంకారంవల్ల మేము యీ గతి అయితిమి. మాకు బుద్ధి యేమని అడిగిరి. అప్పుడు పరమేశ్వరుడు భూలోకమందు జ్ఞానక్షేత్రం అని వున్నది. అక్కడ పార్వతి మొదలయినవారి తబుసు కొరకు మేము వస్తున్నాము. ఆ జ్ఞానక్షేత్రానకు పంచభూత స్తళమార్గముగా పోయివుండండి, అని చెప్పిరి. పరమేశ్వర ప్రసాదంవల్ల ఆ యేనుగనున్ను భూలోకమందు వచ్చి యీ జ్ఞానక్షేత్రానకు పంచక్రోశంలో వుండి, (వన) క్షేత్రమందు విహరించి, జ్ఞానక్షేత్రమందు నిత్యమ్మును ధ్యానం వుంచి తబును చేస్తూ వచ్చెను. లూత చెలది పురుగు జంబు వృక్షమందు వాసించి తబుసు చేస్తూ వుండెను. వీర్లు యిద్దరున్ను తబుసు చేస్తూ వుండిరి.

ముందు కైలాసమందు పార్వతీ పరమేశ్వరులు యిష్టాలాభముగా వుండు యెడల పరమేశ్వరుని రూపాన్ని జూచి మందహాసం చేశినందువల్ల

స్వామికి మనస్సున కోపం తోచినందువల్ల అంతర్ధానమయిరి. అప్పుడు పార్వతీదేవి పరమేశ్వర ప్రత్యక్షం కొరకు ధ్యానా రూఢురాలుగా వుండుయడల అశరీరవాక్కున జ్ఞానక్షేత్రములో పోయి తబుసు చేస్తూ వుండుమని వుత్తరవు చేశిరి గనుక, పార్వతీదేవి యీ జ్ఞానక్షేత్రములో వచ్చి తబుసు చేస్తూ వుండెను. పరమేశ్వరులు కైలాసమందు దక్షిణామూర్తి రూపున వుండిరి.

పార్వతీదేవి అనేక దినాలు యీ జ్ఞానక్షేత్రమందు తబుసు చేస్తూ వుండినందువల్ల, పార్వతి అభీష్టాన్ని సిద్ధించే కొరకై ఆ తబుసు వోర్వజాలక పరబ్రహ్మ స్వరూపంగా వున్న స్వామివారు, యీ పార్వతీదేవి యీ జ్ఞాన క్షేత్రమందు ఆర్ద్రవ స్త్రముతోనున్ను, యేకవేణిగానున్ను, జటాదారిగా నున్ను, వాతాంబు పర్ణభక్షురాలుగా మహా క్రూరముగా తబుసుచేస్తూ, జల లింగపూజ చేసుకొని వుండు సమయమందు, యిటువంటి తబుసు వోర్వజాలక, స్వామివారికి దయవచ్చి, భూలోకమందు యీ జ్ఞానక్షేత్రమ ందు ఆ జలలిగమందు తమయొక్క స్వస్వరూపముగా ఆవిర్భవించిరి. పార్వతికి ప్రత్యక్షమై, నీ తబుసుకు మెచ్చితిమి. నీవు అఖిలాండానకున్ను నాయకురాలై వుందువు అని చెప్పి వరప్రసాదం చేశినందువల్ల అఖిలాండేశ్వరి అని నామధేయం కలిగినవారై యీ జ్ఞానక్షేత్రంలో వాసం చేయబడ్డటువంటి సకలమైన దేవతలున్ను అఖిలాండేశ్వరి అని నామధేయం చేశిరి.

అప్పుడు పార్వతీదేవి అఖిలాండేశ్వరి అనేపేరు కలిగినవారై అప్పును లింగాకారముగా పూజ చేశినందువల్ల అమృతేశ్వరులు అని నామధేయం కలిగెను. తదనంతరం జంబునాథ ఋషి పూజ చేశినందువల్ల, వారి అభీష్టం కొరకై తన చాయలోనే నివసించవలెనని కోరెను గనుక, అజంబు ఋషి వృక్షరూపముగా వుండినందన ఆ వృక్షం కిందను వారు ఆవిర్భవించినందున జంబుకేశ్వరులు అని పేరు కలిగెను. క్షేత్రానకున్ను జంబువనం అని పేరు కలిగెను. గజమున్ను లూతమున్ను యిద్దరున్ను జంబువృక్షం కింద ఆవిర్భవించినందున జంబునాథ స్వామికి లూతం. చెలది పురుగు నిత్యమున్ను తంతునూలు చేత పందిలి వేశి పూజచేస్తూ వుండెను. గజం ఆ పందిలి తుంబికెచేత తీశివేశి నిత్యమున్ను పూజ చేస్తూ వచ్చెను.

యిట్లావుండు యడల వొఖనాటి దినం లూతజంతువ తన నిత్యకృత్యం చొప్పున పందిలి వేశి పూజచేస్తూ వున్న ప్రకారం పూజచేశి



అచ్చటనే వున్నయడల, యేనుగ ఆ పందిలి తీశివేశి పూజ చేశెను. యీ లూతఅయినది క్షాత్రత్వం వుంచుకొని, యీ యేనుగను సంహారం చాయవలెనని యోచించి, ఆ యేనుగ ధ్యానారూఢంగా వున్న సమయంలో తుంబికెలోగా జొరబడి వుపద్రవం చేశినందున, ఆ గజానకు వుపద్రవమై కిందపడెను. యీ లూతం తనప్రాణం తప్పించుకోవలెనని కింద దిగిరాగా, యేనుగ తొండాన్ని తన వుపద్రవంవల్ల కింద గొట్టెను. లూతం స్వల్పదేహం గనక, యీ లూతమన్ను యేనుగా నున్ను యిద్దరి దేహాలకు లయం ఆయను.

జంబునాథ స్వామి యిద్దరికి ప్రత్యక్షమై మీరు యిద్దరూ నన్ను పూజచేశినారు, అని చెప్పిగజం అభీష్టం చొప్పున కైలాసమందు ప్రమథగణాలుగా వుండుమనిన్ని, యీ క్షేత్రానకు గజారణ్య క్షేత్రమనిన్ని పేరు గలుగజేశిరి. లూతానికి ''మరణాంతాని వైరాణి'' అని, రాజులకు క్షాత్రం వుండవలశినది. నీవు క్షాత్రం చేస్తివి గనుక నీవు రాజావుగా పుట్టి, నాకు అనేక ఆలయాలా మొదలయిన కైంకర్యములు చేతువు అని వరంయిచ్చిరి. స్వామివారికి గజారణ్యులు అనిన్ని, (క్షేత్రానికి) గజారణ్యక్షేత్రం అనిన్ని పేరు కలిగెను. జంబునాథ స్వామివారి వరప్రసాదం వల్ల లూతం చిదంబర క్షేత్రమందు శుభచోళుడు అనే చోళరాజు పుత్రార్థముగాను తబుసు చేసుకొంటూ వుండెను. ఆ శుభచోళుడికి యీలూతం పుత్రుడుగా పోయి జనించెను. అతనికి శోణాక్షచోళుడు అని నామధేయం వుంచిరి. యీ శోణాక్షచోళుడు అతి విద్యాపారంగతుడు ఆయెను. అపుడు రాజ్యతంత్రానికి యోగ్యుడు అయి, పట్టాభిషిక్తుడు అయి, యీ చతుస్సాగర మధ్యవర్తి భూమండలాధిపతిగా వుండుయడల, రాథంతర కల్పం ఆదిలో కృతయుగంలో బ్రహ్మదేవుడు పూజ చేశెను. అందువల్ల బ్రహ్మపురీశ్వరులు అనిపేరు కలిగెను. త్రేతాయుగంలో గౌతములు పూజచేశినందున శంకరేశ్వరులు (?) అని పేరు కలిగినది.

యీ శోణాక్షచోళుడు చతురంగ బలంతోటట్టు కూడా బయలు వెళ్లి, వేటమార్గముగా బయలువెళ్లి వస్తూవున్నయెడల యీ జంబువనాంత్రా నికి ప్రవేశించెను. యీ జంబుక్షేత్రం మెట్టగానే పూర్వజ్ఞానం వచ్చి, స్వామి దర్శనం చేశినందువల్ల, పూర్వమందలి లూతంగా వుండి పూజచేశిన సందర్భములో పూర్వజ్ఞానం కావలెనని కోరి అడిగినందువల్ల, స్వామి వరప్రసాదం వల్ల యీక్షేత్రం మెట్టగానే పూర్వజ్ఞానం కలిగినవాడై యుండెను.

యిట్లావుండగా, స్వామి వారికి దర్శనంచేశి యీ క్షేత్రంలో జంబునాథ స్వామివారికి ఆలయాలు నిర్మించవలెనని యోచించి, నవరత్నఖచితంగా విమానం కల్పించవలెనని యోచించెను. అప్పుడు స్వామివారు అశరీరవాక్కుగా చెప్పినది యేమంటే నవరత్నఖచితంగా వుండే విమానానకు రెట్టింపు ఫలం గనుక గండకీశిలతో విమానం కలుగజేయవలెనని చెప్పిరి.

శోణాక్షచోళుడున్ను గండకీశిల యెక్కడ వున్నది ఆవైనము యేమి అని అడిగినందుకు కాశ్మీరదేశంలో గండికినదిలో, గండికీశిలతో యీ భూతభవిష్యోత్తరం తెలిశి, విశ్వకర్మ గండకీశిల విమానం చేశివుంచి వున్నది. నీవు పోయి ఆ విమానం కొంచుకొనివచ్చి వుంచుమని వుత్తర్వు చేశిరి.

జంబునాథ స్వామివారి ఆజ్ఞ ప్రకారం శోణాక్షచోళుడు గండకీనదీ తీరానికి పోయి రుద్రకోటీశ్వరులను దర్శనం చేశి, పూజచేశి, ప్రార్థన చేశెను గనుక, వారు ప్రత్యక్షమై నీ కోరికె యేమి అని అడిగిరి. అప్పుడు జంబునాథ స్వామివారి ఆజ్ఞప్రకారం గండకీశిల విమానం కావలెనని చెప్పెను.

మంచిది. ఆ చొప్పుననే వచ్చెదను అని అనుగ్రహం చేశిరి గనుక, శోణాక్షచోళుడు జంబుక్షేత్రం ప్రవేశించెను. మూడు నెలలకు కావేరీ మధ్యే ఆ గండకీ విమానం తేలుచూ వుండెను. యీ శోణాక్షచోళుడు చూచినవాడై జంబునాథ స్వామికి విమాన ప్రతిష్ట చేశి, పూర్వవైరం చింత గలవాడై పశ్చిమ భాగమందు గవాక్షలు ఉంచి, దక్షిణ భాగమందు పూజచేశే వారున్ను, దర్శనం చేయ తగ్గవారుగా పొయ్యేటట్టుగా ద్వారం నవుంచి గజం నవ గవాక్షుణ్ణి చూచినందున సింహముఖంగా తోచి భీతి పొంది పూర్వజ్ఞాపకంచాత యింత బందోబస్తుగా విమాన ప్రతిష్ఠ చేశెను.

యీ శోణాక్షచోళుడు జంబునాథ స్వామివారి ప్రసాదం వల్ల విమానం ప్రతిష్ఠ చేశినవాడై శివభక్తి పరుడుగా వుండెను. యీ శోణాక్షచోళుడు జంబునాథ స్వామి అనుగ్రహంవల్ల విమాన ప్రతిష్ఠ చేశిన సమాచారం పాండ్యుడు, చేరుడు, కాంచీ విక్రమచోళుడు వేర్లు అందరున్ను యీ స్థలంలో జంబునాథస్వామి వారి దర్శనం చేసి వారి ప్రసాదం గలిగిన శోణాక్షచోళడి దర్శనం చాయవలెనని వచ్చిరి.



యీ స్థళానికి వచ్చి స్వామి దర్శనంచేశి, యీ శోణాక్షచోళుణ్ణి దర్శనం చేవి మీరు మహాధన్యులు. స్వామివారు ప్రత్యక్షముగా వార్తలాడే అనుగ్రహం గలవారై యున్నారు గనుక, మీరు ధన్యులు. మావద్ద అనేక దనంవున్నది. స్వామివారికి మాధనం వల్లనున్ను కొంత ఆలయాలు కల్గచాయవలెనని కోరి అడిగిరి. అప్పుడు శోణాక్షచోళుడు, సుందర పాండ్యుడు, చేరుడు, కాంచీ విక్రమచోళుడు యీ నలుగురున్ను కూడి స్వామివారికి పంచప్రాకారాలు కట్టించవలెనని నిశ్చయించిరి. అప్పుడు స్వామివారు అశరీరవాక్కుగా, లోగడ నాలుగు ప్రకారాలున్ను అందులగల ఆలయాలు మీరు కట్టించండి. బైటి ప్రకారాం మేమే కట్టిస్తున్నామని చెప్పిరి.

అఖిలాండేశ్వరి విమానం మొదటి ప్రాకారం. అర్ధమంటపం, మహామంటపం మొదలయినవి శోణాక్షచోళుడు కట్టించెను. రెండోప్రాకారం చేరభూపతి అయిన రాజు అందుల మంటపాలు మొదలయినవిన్ని కట్టించెను. మూడో ప్రాకారం కాంచీ విక్రమచోళుడు అందులగల మంటపాలు మొదలయినవిన్ని కట్టించెను. నాల్గో ప్రాకారం సుందరపాండ్యుడు అందుగల మంటపాలు మొదలయినవిన్ని కట్టించెను. వీళ్లు నలుగురున్ను అనేకంగా ద్రవ్యములవల్ల మంటపాదులు కట్టించిరి. అయిదో ప్రాకారం స్వామివారు పండారూపంగా వొఖ జంగంవలె వేషంయెత్తి మనుష్యుల విడిచి పని ఆరంభించి ప్రాకారం అస్తివారం తొవ్వించి నడిపిస్తూ వచ్చివున్న సమయములో దినప్రతినిత్యమున్ను కూలివాండ్లకు విభూతిని పొట్లముగా గట్టి యిస్తూవున్న సమయములో, వారివారి శరీరప్రయాసకు తగ్గట్టుగా రొఖంగా రూకలు కలుగుతూవుండెను. యీ ప్రకారం కూలి మనుష్యులకు స్వామివారు యిచ్చే విభూతివల్ల వాండ్లకు రొఖముగా వారివారి ప్రయాసకు తగ్గట్టుగా ధనమయి కట్టిన ప్రాకారం గనుక, స్వామివారి మహిమంవల్ల కట్టిన ప్రాకారంగనుక విభూతి ప్రాకారం అని పేరుగలిగినది. యీ ప్రాకారం ప్రదక్షిణం మహాఫలం చెప్పివున్నది. పనులు చేస్తూ వుండేటప్పుడు, రాత్రిపూట స్వామివారు ఆప్రాకారంమీద నడువడములో తిరుగా భూమికి సరిగాపోయి, యిట్లా అనేక దినాలు పనులుచేశి కట్టించిన ప్రాకారం గనుక, యీ ప్రకారం మహిమె ఆశ్చర్యంగా పురాణ ప్రశిద్ధిగా వున్నది.

యీ ప్రకారముగా యీగజారణ్య క్షేత్రమందు శోణాక్షచోళుడు అనేక కైంకర్యములు చేశినందున స్వామివారు అనుగ్రహించి చిదంబరంలో వాసం చాయమని వుత్తర్వు చేశిరి. తదనంతరం, పిమ్మట సకల జనులున్ను ఆరాజును మహావిభవుడని స్తుత్యం చేశిరి గనుక, ఆ నామధేయం తనకు వుండవలెనని వారు అనుకొన్నందున, మహావిభవేశ్వరుడు అని పేరు గలిగెను. తదనంతరం శ్రీరామ పట్టాభిషేక కాలమందు సకలమైన వారికి బహుమానము చేయు సమయమందు విభీషణులకు రంగవిమానం యిప్పించిరి గనుక, అది పుచ్చుకొని కావేశి మధ్యలో వుంచి, కావేరీ స్నానం చేశి, జంబునాథస్వామి వారి దర్శనంచేశి, తిరుగా రథారూఢువై, ఆ రంగ విమానాన్ని యెత్తి లంకాద్వీపానకు పోవలెనని వుద్యుక్తుడు అయినందుల రంగనాథ విమానం కదిలించేటందుకు శక్తిలేని వాడైనందున రంగనాథ స్వామివారు యీగజారణ్య క్షేత్రవాసులై జంబునాథ స్వామి యిక్కడ వాసం చేస్తున్నారు గనుక, మేమున్ను యిక్కడ వాసంచేశే వారమనిన్ని, యీజంబునాథ స్వామి మహిమెలు యావత్తున్ను దెలియజెప్పి సం. ప్రతిసం. జంబునాథస్వామి వారినిన్ని, నన్నున్ను వొఖదినం వచ్చి దర్శనం చేస్తూ రమ్మనమని వుత్తర్వుచేశి, విభీషయులను లంకాద్వీపానకు పొమ్మనమని వుత్తర్వు చేశిరి. కుబేరుడు యీ జంబునాథ స్వామివారిని కోరి తబుసు చేశినందువల్ల, పుష్పక విమానంకొరకై ప్రార్థించెను గనుక, ఆకు చేరుడు అభీష్టాన్ని సిద్ధించి, ఆ పుష్పక విమానం యిప్పించినందున కుబేరుడు శివ ప్రతిష్ఠచేశెను. కుబేర లింగం అని పేరుగలిగెను.

శ్రీరాములు రావణవధ చేసిన పిమ్మట రావణహత్య రామేశ్వరములో నివారణమయి, కుంభకర్ణ హత్య యీ జ్ఞానక్షేత్రమందు నివారణమయినం దున నీల హరీశ్వరులు అని శివ ప్రతిష్ఠచేశి, రామతీర్థం అని తటాకం కల్గజేసెను. యీ తదనంతరం వశిష్ఠుల మనుమలు పరాశరులు, తండ్రిగారికి పుణ్యముకోరి, నవతీర్థ మధ్యే జంబుతీర్థములో స్నానము చేశినందున, ఆయన తండ్రి శక్తి మహాకైలాస గతుడాయెను.

విశ్వామిత్రుడికిన్ని, హరిశ్చంద్ర మహారాజుకున్ను వాదం వచ్చినకొరకై, హరిశ్చంద్ర మహారాజు సత్యసంధత్వం అగుపరచి, దేవేంద్ర సభలో విశ్వామిత్రుల ప్రతిజ్ఞకొరకై మనివి చేసుకొన్నందున, హరిశ్చంద్రుడి సత్యసంధత్వమునకు సంతోషించి, విశ్వామిత్రులకు బ్రహ్మత్వం నిల్వరి గనుక, ఆ సంమందం కొరకై నిరురుతిచేత వాహనాన్ని నిలిపి, తొందర



చేశినందున, పరాశర్లయొక్క మంత్రం ఆ భూతాన్ని యీడ్చినందున, ఆ నిశురుతి వాహనం యీజంబు క్షేత్ర సన్నిధానమునకు వచ్చి ప్రార్థించినందున స్వామివారు దయారసం చేత పరాశర్లయొక్క సన్నిధానమునకు పోయి యోచించెను. అప్పుడు జంబునాథులు యాచకం కొరకై పరాశర్ల ఆ యాగాన్నిన్ని నిలిపి నిరురుతి వాహనం విడిచిపెట్టెను. అపుడు పశ్చాత్తాపేశ్వరులు అని పేరు కలిగెను. యీ ప్రకారముగా వారివారి అభీష్టములు సిద్ధించినందున జంబుకారణ్య వనముగా వుండబడ్డ క్షేత్రానకు, సకల దేవతలకు జ్ఞానం కలిగినందువల్ల జ్ఞానక్షేత్రమనిన్ని, గజారణ్య క్షేత్రమనిన్ని పేరు కలిగెను.

స్వామివారికి అమృతేశ్వరులు, జంబునాథేశ్వరులు, మహావిభవేశ్వరులు, పశ్చాత్తాపేశ్వరులు యిన్ని నామధేయములు గలవారై అప్పుస్థళం గనుక, స్వామివారివల్ల రాబడ్డటువంటి అఖిలాండేశ్వరి అమ్మవారున్ను జంబునాథ స్వామివారికి..... తదనంతరం, శోణాక్షచోళుడు స్వాములవారికి ఆలయాదులు మొదలయినవి నిల్పించి, అనేక గ్రామాలలోనుంచి, శివబ్రాహ్మలను పిలువనంపించి, అరువైయిండ్ల వాండ్లనుంచి, అధిగతాగమోక్తులుగా పూజలు విధాయించి, పూజలు చేస్తూవున్న యెడల స్వామివారిని పుష్కలముగా బహుధనము, వచ్చేది విడిచివున్న గ్రామాలు భూములు మొదలయినవి యీ పూజకుల ముఖాంత్రముగా విడిచి పెట్టినందువల్ల, వేర్లు ఆ సొత్తులు అపహరించి, శివకైంకర్యం చక్కగా జరుప నందువల్ల, యీ ద్రవ్యంవల్ల..... ధనమంతా పూడ్చి వుంచబడినందువల్ల, స్వామివారికి నిండా శివద్రోహులు అని తోచబడి, వుత్తరపు కావేరికి ఆ గట్టున, భిక్షాటనేశ్వరుల యన్నాభిషేకం అని ప్రేరేపణ చేవి, యీ అర్చకులను సహించల్యాక, వోడ చేశి, అందుల వీర్లను అరువైయింటి వాండ్లనున్ను వోడ యెక్కించి, వుత్తరపు కావేరీమధ్యే స్వామి తానే వోడలో వుండుకొని వారిని అందరిని ప్రవాహములో తోశివేశెను. అప్పుడు వాండ్లను స్వామివారు చంపివేశినందున, ఆ వుత్తరపుకావేరి అనే నామధేయానికి కొన్నడం అనేపేరు గలిగినది. లోకములో చెప్పుకోవడం కొల్లడం అని పేరు కలిగివున్నది.

తదనంతరం పూజకు యేమి (యెవరు) అని స్వామి వారిని ప్రార్థించినందున స్వామివారి అనుగ్రహ ప్రకారం శోణాక్షచోళుడు సుబ్రహ్మణ్యులకు శూర పద్మాసురుడి యుద్ధములో, సూర పద్మాసురుడు, తారకాసురుడు, సింహవక్త్రుడు వేర్లు ముగ్గురునిన్ని సంహారం చేశినందువల్ల

యీ హత్యకొరకై, యీ హత్యవిమోచనం అయ్యే విధము యేమో అని అడిగినందున గజారణ్య క్షేత్రానకు యోజనదూరం బ్రహ్మక్షేత్రం అని వున్నది. ఆ క్షేత్రానకు బ్రహ్మపురీశ్వరుల దర్శనం చేస్తే, ఆ హత్య విమోచనం అవుతున్నది అని చెప్పినందున, ఆ నిమిత్యార్థముగా 3071గురు వచ్చి బ్రహ్మపురి క్షేత్రములో వచ్చి స్వామిదర్శనం చేశినందువల్ల, సుబ్రహ్మణ్య స్వామివారికి హత్యవిమోచనం ఆయెను.

ఆ మూడువేల యేళ్నూట (యేడునూట) వొఖరులోనున్ను వొఖవాణ్ణి వాండ్లు ఆ బ్రహ్మపురిక్షేత్రములో వుండి వార్లలో కౌశికం, కాశ్యపం, కాత్యాయనం, ధనంజయం, భారద్వాజం, కౌండిన్యం యీ గోత్రాలవారు మహాయోగ్యులు గనుక, వాండ్లను పిలిపించి పూజ చేయించమని వుత్తర్వు చేశిరి. అప్పుడు స్వామివారి ఆజ్ఞావర్తి చొప్పున బ్రహ్మపురి క్షేత్రములో వుండే ఆరుగోత్రము వాండ్లను ప్రార్థించి, యీజంబుకేశ్వరులకు పూజచేశేటందుకు దిట్టం చేశిరి గనుక, వాండ్లు ఆగమోచిత క్రమము స్వామికిన్ని అమ్మవారికిన్ని పూజచేస్తూ వచ్చిరి. విద్యాసామర్థ్యాల వల్ల పండితులు అని పేరు కలిగెను.

ముందు పూజచేశిన శివద్విజుల సంతతిలో వొఖ గర్భిణీ స్త్రీ వుండెను. ఆమెగర్భమందు వొఖ పుత్రుడు వుండెను గనుక వాణ్ణి నిర్మాల్య విసర్జనమునకు యోగ్యుడవుదువు అని స్వామి అనుగ్రహం చేశిరి.

యీ కయిఫీతు పద్మపురాణములో క్షేత్రఖండములో వుపరిభాగములో 131వ అధ్యాయం మొదలు 155వ అధ్యాయం వరకు 25 అధ్యాయాలలో రాబడ్డటువంటి అర్థాన్ని యీస్థళ పురాణికులయిన సాంబశాస్త్రులు, వాంఛినాథ దీక్షితులవల్ల తెలుసుకొని వ్రాశినది. యీవల సకల శాస్త్రసంపన్నులుగా వుండబడ్డషువంటి వాండ్లు గనుక పండితులు అని పేరు కలిగినది. యిటువంటి పూజకులు అయిన పండితులు పూజ చేస్తూవుండిరి.

యిట్లావుండగా యీస్థలానకు రాజ్యప్రభువులుగా వుండేవారికి యీ అఖిలాండేశ్వరి కటాక్షం కలిగినవారై యీ స్తళానకు సకల విభవములూ నడిపిస్తూవచ్చిరి. ప్రబలంవల్లనున్ను తెలుస్తున్నది.

సాక్షాత్తు శంకరాచార్లవారు సకలక్షేత్రములు సంచారం చేయు వ్యాళలో



యీ క్షేత్రానకు వచ్చినయడల యిక్కడ శ్రీ అఖిలాండేశ్వరి ముందు తబును శ్రమతో అత్యుగ్రముగా ప్రకాశమై వున్నందున ప్రాకృతులుగా వుండబడ్డషువంటి వాండ్లు సన్నిధానమునకు దర్శనం చేయడం లేనందున లోకములో సర్వజనులకు శాంతాకృతిగా ప్రసన్నార్థముగా అఖిలాండేశ్వరికి సంతోషమయ్యేటట్టుగా యెదుట ప్రసన్న విఘ్నేశ్వర ప్రతిష్ఠచేశి, వెనకపక్క సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ఠచేశి, యంత్ర స్థాపితం చేశి, శ్రీ చక్రతాటంక ములు అమ్మవారికి సమర్పించి, లోకములకు సకలజనులున్ను సాధారణంగా దర్శనం చేశేటట్టుగా అమ్మవారికి సంతోషం చేయించెను. ఆదినాలు మొదలు సాధారణంగా స్వామిదర్శనం అమ్మవారి దర్శనం ప్రసన్నము కావడం.

యీ ప్రకారముగా వుండి స్తళం వుభయం ఆయను. యిట్లా వుండడములో స్తళానకు మొదలయినందులకున్ను స్థళం వాండ్లుగా వున్నారో వాండ్లు యిది అంతా వ్రాయించినారు.

# తిరువళ్లర కైఫీయతు

## కయిఫీతు దేవస్థానం తిరువళ్లర, తా. లాలుగుడి, సుబా తిరుచ్చినాప్పల్లి వగైరా పూర్వోత్రము.

పూర్వం దండకారణ్యావనంతో చేరిన నీలివనంగా వుండి 64 చతుర్యుగాలకిందట, యీ వనంలో సకలమైన ఋషులు తబుసు చేస్తూవుండిరి. అప్పుడు ఆ ఋషుల తబుసు విఘ్నం చేయవలెనని తలచి, రాక్షసులు నిండా వుపద్రవం చేస్తూ వచ్చిరిగ్గనుక, అయోధ్యాపట్నమందలి శివశక్తిరాజు రాజ్యభారం చేస్తూవుండెను గనుక, ఆయనతో ఋషీశ్వరులు యెరుకచేశిరి. అప్పుడు యీ రాక్షసులను సంహారం చాయవలెనని తలిచి శివశక్తిరాజు చతురంగ సేనలతో కూడా బయలువెళ్లి, వనాంతరమందు సంచారం చేస్తూ వచ్చేయడల, దక్షిణం వస్తూ రాగా, వనంలో శ్వేతవరాహంగా శ్రీమహావిష్ణు అవతరించి అతనికి దర్శనం యిచ్చి, తిరుగా దూరంగా పోతూ వచ్చెను గనుక, రాగారాగా పది బార్ల దూరాన పోతూవుండెను. రాజున్నూ అత్యాశ్చర్య చిత్తుడై కూడా వెంటిగా వెంబడించెను. యీ నీలి వనంలోకి రాగానే రాజుకు నిండా బడిలికె అయి మహాశ్రమంతో వుండెను. అప్పుడు స్వామిన్ని అతనిశ్రమం తెలిశి అవరాహావతారంతో అక్కడ తీర్థం కలగ చేశెను గనుక, ఆ తీర్థపానం చేశినందున శ్రమ పరిహారమాయను. తరువాత ఆ వరాహం పొయ్యేదోవతో పోతూ వుండగా, ఆ వనమందు కొండమీద వంశవనమందు మరిగిపోయెను. ఈరాజు అత్యాశ్చర్య పరుడైవుండగా వొఖ ఆశ్రమమందు[1] మార్కండేయ ఋషి తబుసు చేస్తూ వుండెను. ఆ ఋషీశ్వరుణ్ణి చూచి స్వామీ మీరు భూత భవిష్యోత్తర వర్తమానం తెలిశినవారు గనుక, యీవరాహం వర్తమానం తెలియ చాయవలెనని అడిగెను. మార్కండేయ ఋషి చెప్పే వయినము.

1 మార్కొండి



వోయి శివశక్తిరాజా! నీవు ఆ వరాహం యేమో రాక్షసులో మరియేమో అని యెంచినాను. సాక్షాత్తు శ్రీ మహావిష్ణు శ్వేతవరాహ అవతారం యెత్తవలశి వున్నది గనుక, ఆ అవుతారం యెత్తినారు అని చెప్పెను. స్వామి అవుతారం యెత్తవలశినది యేమి, అయినా నాకు దర్శనం కావలశినది యేమి అనిన్ని, ఆ యొక్క పూర్వోత్రమున్ను నాకు యిఖను స్వామి దర్శనం చాయవలెనని వున్నది. అందులకు నాకు నడవ గలందులకు బుద్ధులు చెప్పవలెనని అడిగినందున మార్కండేయ మహాఋషి చెప్పిన వయినము.

వోయి రాజా! స్వామి వారికిన్ని, అమ్మవారికిన్ని వొఖ ప్రతిజ్ఞ వచ్చెను. అదే యేమన్నట్టయితే, క్షీరాబ్ధిలో కేళీవిలాసమందు వుండేటప్పుడు అమ్మవారియందు చాలా వుత్సాహం వచ్చి, నీకు యేమి వరం కావలెనని యడిగెను. అప్పుడు మీ యొక్క అదికారం నాకు యిప్పించవలెను, అని అడిగెను. అప్పు యిక్కడ సరిపడదు. భూలోకములో నీలివనంలో శ్వేతగిరి పర్వతం అని వున్నది. అక్కడికి నీవు పోయి తబుసు చేస్తూవుండు, నేను వొఖ కారణార్థంవల్ల అక్కడికి వస్తున్నాను. అప్పుడు నీకు వరం యిస్తున్నాను అని చెప్పివున్నారు గనుక, అందునిమిత్యం స్వామి యీ అవతారం అవతరించి వచ్చినారు. అమ్మవారున్ను పూల బావివద్ద తబుసు చేస్తూ వున్నది. కాగా, నీవు పర్వతంమీద పోయి, వంశవనాన్ని పోగొట్టి, పుట్టనున్ను క్షీరంతో కరిచివేస్తే స్వామిదర్శనం అవును అని చెప్పెను. అప్పుడు అంజలీ బద్ధుడుగా, మార్కండేయ మహాఋషి చెప్పిన సమాచారములు విని, ఆ ప్రకారమే కామధేనువును పిలిపించి, క్షీరంతో పుట్టను పోగొట్టి, ఆ వంశవనాన్ని ఛేదించినందున స్వామివారు ఆదిశేషుడు, గరుడుడు, చంద్ర సూర్యాదులు వుభయ చామరాలు వేస్తూ, మార్కండేయులు వీర్లతోకూడా స్వామి దర్శనం యిచ్చెను. అప్పుడు శివశక్తిరాజు చూశి ధన్యుడనైతిని అని చెప్పి, స్వామీ నేను రాక్షసులను సంహారము చేశి వస్తున్నానని ప్రతిజ్ఞచేశి వున్నానే. నాకు ప్రతిజ్ఞాభంగం రాకూడదే యని మనవి అడుక్కొనెను. అప్పుడు స్వామివారు చెప్పింది. నీవు దేవాలయం, బ్రహ్మలయం ప్రతిష్ఠ చేస్తే ప్రతిజ్ఞాభాగం నీకు రాదు అనిచెప్పినందున, శివశక్తి రాజు వనభేదం చేయించి, పంచప్రాకారాదులు గోపురములు కట్టించి, అంతర్వేదిలోనుంచి 3700 బ్రహ్మలను పిలుపించి

వుంచి తిరువళ్లర అని నామథేయం వుంచెను. యీ కథ బ్రహ్మాండపురాణంలో పది అధ్యాయాలు వస్తున్నవి. ఆ పుస్తకంలో యీ అర్థం వున్నది.

యీ స్థళములో వరాహతీర్థం జానగావున్నది. మణికర్ణిక తీర్థం జానగా వున్నది. కుజహస్త....తిరుక్కోళంగా వున్నది. పద్మతీర్థం చిన్నగుంట. గంధ తీర్థం గుడిలోగా జానగా వున్నది. యీస్తళం మహాప్రబలమైన స్తళం. ఆదిలో మహాచక్కగా జరిగినది.

స్వామిపేరు.....పుండరీకాక్షులు
అమ్మవారిపేరు.....పంకజవల్లి

సకల అధికారం అమ్మవారిది. ముందు అమ్మవారు బయలువెళ్లేది. స్వామి వెనుక వేంచేశేది. యిప్పుడున్న మార్కండేయ ఆశ్రమని వొఖ గుహ కొండలో వున్నది. 18మెట్లు మీద 24 మెట్లు. ఆ కొండమీద స్వామి వుండేది.

యీ పూర్వోత్రం యీ స్తళం వారైన పంకజవల్లి జియ్యరు అమ్మాళయ్యంగారు వ్రాయించినది.



# తొండమాన్ పాళేగారు కైఫీయతు

## కయిఫీతు తొండమాన్ పాళెగరు
## సియ్యం సంస్థానం మధుర తిరుచ్చినాపల్లి
## కర్నాటకం వగైరా

హవ్వలు, దుయ్యం, సియ్యంగా వుండి మళయాళం మొదలయిన 72 పాళెయప్పట్లలో చేరిన తొండమాన్ పాళెగరు వారి వంశావళులు మొదలయిన పూర్వోత్రము.

తిరుమత్తొండమాన్, నవనం తొండమాన్, పచ్చయత్తొండమాన్, తండకత్తొండమాన్, నవనంతొండమాన్, తిరుమత్తొండమాన్, నవనం తొండమాన్, పచ్చనత్తొండమాన్, కింగిణత్తొండమాన్, తండకత్తొండ మాన్, తిరుమత్తొండమాన్, పచ్చయత్తొండమాన్.

యీ పదకొండు మందిన్ని అంబుల్ కారన్ కాపుతనంగా వున్నవాండ్లు. రాయత్తొండమాన్, యితని కొడుకులు.

1. రఘునాథత్తొండమాన్, తిరుమలత్తొండమాన్, విజయ రఘునాథత్తొండ మాన్, రాయరఘునాథ త్తొండమాన్, విజయరఘునాథ త్తొండమాన్;

2. నవనం తొండమాన్, రామస్వామి తొండమాన్, నవనం తొండమాన్.

వీండ్లు ప్రతీవాతగా (?) వుండిన వాండ్లలో రెండు పట్టాలుగా వుండి పిమ్మట వొఖ పట్టము అయినది. తిరుమత్తొండమాన్, ఇతని కొమారుడు నవనం తొండమాన్ యితని కొమారుడు పచ్చయత్తొండమాన్, యితని కొమారుడు నవనం తొండమాన్, యితని కొమారుడు తిరుమత్తొండమాన్, యితని కొమారుడు నవనం తొండమాన్, యితని కొమారుడు పచ్చయత్తొండమాన్, యితని కొమారుడు కింగిణత్తొండ మాన్, యితని కొమారుడు తిరుమత్తొండమాన్, యితని కొమారుడు పచ్చయత్తొండమాన్.

యీ 12 వరసలవారున్ను పైన వ్రాయబడిన కరంబక్కుడి అనే గ్రామములో కాపురస్తులుగా అబ్దుల్ కాదిరు పెద్దదాపుగా వుంటూ వచ్చిరి. యిట్లావుండగా 12 పచ్చత్తొండమానుడికి వొఖ కుమారుడు గలిగెను. ఆ చిన్నవాడు అతి బుద్ధిచాతను ఆరింబిల్ నాటు నంతా......క శక్తిపరుడుగా వుండేయడల ఆ నాటుకు అంతాయితనే యజమానుడుగా వుండెను.

యిట్లావుండగా శ్రీరంగనాయలవారు శ్రీరంగ యాత్రకు వచ్చిన సమయమందు వారియేనుగ మదహత్తి చాతను విడిబడి సాజ్జారం విడిచి దక్షిణంగా శీమలో విడుపడినందున శీమలో మనుష్యులకు ఛేదం చేస్తూ వచ్చేవ్యాళలో అంబుల్ నాట్లో అడివిలో మదగజం సంచారం చేస్తూవుండగా నాటు అంబలగాండ్లకంతా యజమానుడైన పచ్చయత్తొండమానుడి కొమారుడు తన జనంతోటట్టు కూడా తాను ఆ అడివికి పోయివుండి, ఆమద గజాన్ని అదలించి, నిరోధించు యడల శ్రీరంగ రాయలవారి మనుష్యులు వనప్రాంత్యాలయందు వెతుకుతూ వచ్చువ్యాళలో, యీనాట్లో యేనుగనున్ను తొండమాన్నున్ను చూచి, మనోభావం చల్లనై తొండమానుణ్ణి పిలిచి, యీ మదగజాన్ని ఠాణులోచేర్చి, మాయజమానున్ను కనిపించుకో రావచ్చును అని పల్కరించగా, ఆ గజసహితంగా శ్రీరంగక్షేత్రమందు వుండిన శ్రీరంగరాయల వారివద్దకు వచ్చి భేటీ చేసుకొనెను.

అప్పుడు శ్రీరంగనాయలవారికి తొండమానుడియందు చాలా సంతోషం వచ్చి, నా మదగజాన్ని సజ్జారాన కొంచువచ్చి నిల్పినందుకు మాకు చాలా సంతోషమయినది, అని చాలా తారీఫు చేశి, నీవుయెక్కడ వుండేది? అని అడగగా, తొండమానుడన్ను తన వంశపరంపరగా వుండే అంబిల్ నాటు సంగతి చెప్పెను. అందుల చాలా సంతోషమై రాజా శ్రీరంగరాయలవారు నీకు యేమి కావలెనని అడుగగా, తొండమానుడు చెప్పినది.

మీ కృపాకటాక్షంవల్ల నా పేరిటికి కితాబు దయచేయవలెనని చెప్పి అడిగెను. అప్పుడు శ్రీరంగరాయలవారు ''రాయ తొండమాన్' అనే కితాబున్ను, వెండందలం, గండ పెండెరం మొదలయిన బిరుదులున్ను యిచ్చెను గనుక రాయత్తొండమాన్ అనే పేరును రాయబిరుదులతోటట్టు కూడా అంబుల్ నాట్లో ప్రవేశించి సుఖానవుండెను.



యిట్లావుండగా పుత్రసంతానం కొరకై నాటుకు సమీపమైన ఆ వడయారు గుళ్లో ఆత్మనాథ స్వామివారి సన్నిధానమందు దంపతి సమేతముగా ప్రాణాచారం వున్నయెడల, వొఖనాటి రాత్రి స్వప్నమందు రెండు ముత్యములు యిచ్చినట్టుగా స్వప్నం ఆయెను. అంతమేలుకని ఫలప్రాప్తి అయిన హర్షముతోటట్టు కూడా తన నాట్లో వచ్చి ప్రవేశించి సుఖజీవిగా వున్నయడల కొన్నిదినాల పిమ్మట యిద్దరు కొమాళ్లు గలిగిరి. వాండ్లకు యిద్దరికిన్ని పెద్ద కొమారునిపేరు ఆత్మనాథ తొండమాన్, రెండో కొమారుడిపేరు నవనం తొండమానుడు. యీ యిద్దరున్ను దినదిన ప్రవర్ధమానులై యుండు యడల బాల్యదశలో తంజావూరు విజయరాఘవ నాయదుపైన వ్రాయబడిన రాయత్తొండమానుడి శౌర్యోదార్య గాంభీర్యములున్ను, శ్రీరంగరాయలవారు కితాబులున్ను యిచ్చిన వయినములు వినబడి, తంజవూరివారు పిలుపించి చాలా ప్రీతిచేశి కొడుకులు యిద్దరు బాల్యంచాత అతి ప్రౌఢులుగా వుండిరి గనుక, యీ యిద్దరు చిన్నవాండ్లను కౌగిటచేర్చి ముద్దుపెట్టుకొని సరిభేటిగా చేశి కూర్చున్నంతల్లో, కొంతసేపు సరస సల్లాపములుగా మాట్లాడుకొన్న పిమ్మట, అచ్చటనె వాండ్లను ఆదరించినందున కొన్ని దినాలు అచ్చట తంజనగరంలో స్థాయి చేశినవారైరి. కొన్ని దినాల పిమ్మట వ్యాటలయందు పంది పులి కోర మొదలయిన మృగాలను తమచాతనే పట్టిరి.

యుద్ధములు కార్య భాగములయందు వీర్ల అసహాయ శూరత్వం జూచి, విజయ రాఘవనాయదు ఆత్మనాథత్తొండమాన్ అనే పెద్ద కొడుకుకు శ్రీరామమాడను చేర్చిన పతకమున్ను, పెదరామ బాణమనే కత్తినిన్ని, బహు దివ్యాంబరములు, దివ్య భూషణములు, జవన తురంగములు, గజఘటలు యిచ్చినందున, ఆ బసుమతులదీవి సంతుష్టాంతరంగులై కొన్ని దినిములు అచ్చట గుడపుచున్నంతలో, వియరాఘవ నాయడికి వైష్ణవం ముదిరి వీర్లనున్ను వైష్ణవమతములో ప్రవర్తింప శాయవలెనని ఆలోచన శాయగా, అది తెలిశి, ఆ కొలువు దూరు చేసుకొని తమఠాణా చేరిరి.

ఆవల కొన్ని దినాలపిమ్మట పెద్ద శేతుపతి అయినవారు యీ వర్తమానములు అంతా విని, కొన్ని వస్తువాహనములు వీర్లకు ముందుగా పంపించి, స్నేహం కోరినందున, ఆలాగే మంచిది అని మమ్మున్నించి కాగల కార్యం యేమని అడగనంపించిరి.

అప్పుడు శేతుపతి గారికిన్ని, చుట్టుపక్కలవుండే తేవమార్లుగా వుండే పాళమందు పాళయప్పట్టు వాండ్లకున్ను వొౝటికి వొౝటికి చాలకవున్నది గనుక, నీవు శౌర్యమంతుడు గనుక, కొద్ది జనంతో వున్నప్పటికి, మీరు వచ్చి యీ తేవమార్లను దిట్టపరచి నాకు సాధించి యివ్వవలెను, అని నిండా తారీఫు చేవి చెప్పి పంపించెను. ఆత్మనాథ త్తొండమాన్, నవనంతొండమాన్ యిద్దరు అన్నదమ్ములు బయలుదేరి శూరులుగా ఉండే జనంతో కూడా బయలు వెళ్లి, కొద్ది జనంతో కూడా శేతుసంస్థానం ప్రవేశించిరి.

ప్రవేశించినంతల్లో శేతుపతి గారిని ఛేటి చేసుకొని తాంబూలం పుచ్చుకొని బయిలువెళ్లి రామానాథపురం వూరిబయట ఠాణు చేశి, మంత్రాంగం చాతనున్ను వంచకం జేశి, తేవమార్లను అందరిని మంచితనంతోనే తన వద్దికి పిలువనంపించి, ఆ పాళెగార్లను అందరిని సంకిళ్లువేశి, ఆ సంకిళ్లతో పాళెగరులు అయిన తేవమార్లను విజయరఘునాథ శేతుపతి వద్దికి పిలుచుకొని పాయను.

ఆ తర్వాతనున్ను లోతక్కువ పాళెగార్లున్ను వీండ్లు వచ్చినారు అనిన్ని, శూరులు అనిన్ని తోచి వారివారి హద్దులో వారువారు వుండిరి. శేతుపతికి శత్రువుల వుపద్రవముల్యాక నిశ్చాత్రవముగా జేశి, నెమ్మది బుట్టించి రామనాథపురములో రాణువాతో నుండిరి.

యిట్లా వుండగా వొౝనాటి దినం వేడుకగా కోట బయిట వ్యాటమార్గంగా వచ్చి వొౝ చావడిలో కూర్చుండి అన్నదమ్ములు యిద్దరున్ను కూర్చుండి వుండు వ్యాళయందు కోటలో సజ్జారంలో వుండే భద్రగజం మదోన్మత్తత్వంచాతను విడువడి మనుష్యులను ఛేదించి బయలువెడలి, రస్తాలో మదహత్తి వచ్చువ్యాళ యందు యీ తొండమానులు యిద్దరు అన్నదమ్ములున్ను ఆమనహత్తిని చూచి, అన్న అయిన ఆత్మనాథ త్తొండమానుడు తమ్ముణ్ణి జూచి కనుసంజ్ఞ చేశినంతల్లో, అతను బుద్ధి అని వేచి జముదాడిని పరిజంగ, గజేంద్రానికి యెదురెక్కి అదలించినయంతలో యేనుగ గరిదాకి పైవ్యాప్తిస్తూ రాగా, పైవ్యాపకానకు పాయ్యేటందుకు తావుల్యాక పాయను. యిట్లావుండగా, మడికి నీళ్లు పారేకాలువలో కింద పడుక్కొనెను. యేనుగ తొండంతో యితణ్ని సంహారం చేతామని యోజన చాతను తొండెంచుట్టి పాడుగుగా యెత్తినయంతలో, జముదాడితో సాధనం



చేసుకొని వున్న సమయములో యేనుగ యితణ్ని తొండంతో చుట్టుకొనెను. తమ్ముడు అయిన నవనం తొండమానుడు ఆ యేనుగ తొండంకొన తన చంకసందున అదుముకొని కుడి చేతవున్న జముదాడి అలుగుతో పొడిచి వేయవలెనని యత్నం చాయగా, ఆ యేనుగకు వుశ్వాసని నిశ్వాసానికి యిమ్ముల్యాక యితణ్ణి తగవులో పడవేశి రెండు కొమ్ములతో నున్ను అదుముకొని పోరాడేటందుకు యత్నం చాయగా కుడిచాత వున్న జముదాడి అందున కొమ్మసందు యిగురులో పొడిచెను. ఆ పోటు కుంభస్తళ పర్యంతం దాకి యేనుగు ఘీ అని కూశి కుంభస్తళ పర్యంత్రం పొడిచిన మాత్రానకు యేనుగ అదిలి ఘీ పట్టుకొని సజ్జారు పోయిచేరెను.

తమ్ముడున్ను అన్నకు మ్రొక్కెను. అన్న ఆత్మనాథ త్తొండమానుడున్ను ఆనంద భరితుడై వుండెను. తర్వాత యీ వేడుకలను విజయ రఘునాథ శేతుపతిగారు జనలు (బురుజు) మీదనుండి చూచినవాడై యేనుగనకు గాయం తగిలింది అని కోపాక్రాంతుడై తనచేతవున్న బెత్తాన్ని యిచ్చి ఆ పోటు యెంత దూరం పోయివున్నదో ఆ కొంత పట్టుకోరమ్మని కొలత చూచి, వీర్ల యిద్దరి అన్నదమ్ములనున్ను తన వద్దికి పిలువనంపించి నడిచిన సంగతుల అంతా సవిస్తారముగా అడిగి, నీవు నా యేనుగను పొడిచిన ఆయుధం యెక్కడా అని అడగగా జముదాడి యొక్క ఫరుజును తాను చాతన దాయించి, అలుగు మాత్రం దాచిన మాత్రాన, విజయ రఘునాథ శేతుపతి మనస్సులో వెగుటు దోచి, సంతోషపడి అలుగుచూచి తన బెత్తముతో నున్ను సరిగా వుండెను గనుక శుద్ధవీరులు వీర్లు అని తోచి చాలా సంతోషమయి, యీ యేనుగకు గొలుసు వేయవలెనని, బంగారు గొలుసులు నవనత్తొండమానుడికి వేశెను. నాలుగు నగలు బహుమానము చేశి, అతని అన్న అయిన ఆత్మనాథ తొండమాన్ అనేవాడికి తనపేరు విజయ రఘునాథ శేతుపతిగాన, రఘునాథ తొండమాన్ అని పేరు యిచ్చెను. రాయశబ్దం గలిగి యుండెను. గనుక, విజయ రఘునాథ తొండమాన్ అనేపేరు యిచ్చెను. అచ్చట శేతుపతి అనుగ్రహం వల్ల మహాప్రాభవము పొందెను. యిట్లావుండగా, ఆవల మరికొన్ని దినాల పిమ్మట పాండ్య సింహాసనాధీశ్వరుడైన రంగకృష్ణ ముద్దువీర నరపతి దక్షిణపు శీమలో వుండేటటువంటి నాగలాపురం పాళేగారు మీద దండుయెత్తి, ఆ కోటమీద దిగి తియ్యవలెనని ఆలోచించి, దళాదీశుల

నంపించి, యుక్తిచేవి, డామాలు నడిపి బెడాలుమని తూరిలగ్గలు పెట్టే సమయాన, నాగలాపురం వాండ్లు మందు శిద్దెలు భూమికింద పూడ్చి, దళాన్ని మాడజేసి విరుగుడు జేశివేశిరి. అంతట రంగకృష్ణ ముద్దువీరప్ప నాయని వారి జనం వకావకనై పారిపోయిరి.*

---

* R.P. Brown's note:
Hence the account breaks off.



# రత్నగిరీశ్వరుల కైఫీయతు

కయిఫీతు దేవస్థానం రత్నగిరీశ్వరులు
ఆదాలికేశి అమ్మవారు విట్టుకట్టె తా||

తిరుచ్చినా పల్లిసుబా.

పూర్వం కైలాసమందు వాయువు భగవాన్లకున్ను శేష భగావన్లకున్ను సంవాదం తగిలి, సకలమైన దేవతలున్ను శేషభగవాన్లకు మనవిచెప్పినందున వొఖ ఫణం తీశెను. ఆ సందుకట్టులో వాయువు భగవాండ్లు తన బలపరాక్రమం వల్ల కైలాస శిఖరాలను అయిదు, భూలోకమున ప్రవేశించ వేశెను. అప్పుడు యీ పర్వతం రత్నమయంగా వుండెను. గనుక రత్నాచలేశ్వరులు అనిన్ని, రత్నాచల పర్వతం అనిన్ని పేరు కల్గెను. అటువంటి రత్నాచలేశ్వరుణ్ని పూజించే కొరకై పూర్వం బ్రహ్మ సకలమైన దేవతలకున్ను వారి కర్మక్రియలకు యోగ్యమైన భూమిని యేర్పర్చమని వరం అడిగిరి గనుక, బ్రహ్మదేవుడు కుశదర్భచాత చక్రం చేశి, ఆ చక్రం యే భూమిని నిలుస్తున్నదో అచ్చట మీరు యజ్ఞాదిక్రతువులు చేయమని వుత్వర్వుచేశి, ఆ చక్రం మంత్రించి విడిచిరి. ఆ చక్రం కావేరికి దక్షిణభాగమందు అర్ధయోజన దూరమందు నిలిచెను గనుక, యీ వనానికి నైమిశారణ్యావనం అని పేరు కలిగి, ఆ వనంలో సకలమైన దేవతలున్ను యీ నైమిశారణ్యంలో యజ్ఞం చేశిరి.

యజ్ఞం చేవినావరు యెవరంటే కపిల మహర్షి, వసిష్ఠ మహర్షి, భృగుమహారుషి, మార్కండేయ రుషి, గౌతమరుషి, తుంగమాధవ, కాశ్యపరుషి, కౌశికరుషి, శుకరుషి, వాల్మీకిరుషి, అగస్త్యులు, పరాశరరుషి, దూర్వాస మహాముని, వామదేవ మహారుషి, పులస్త్య మహారుషి యీ ఋషులు మొదలయిన వారున్ను బ్రహ్మయొక్క అనుగ్రహంచాత నైమిశారణ్యావనం అయిని క్షేత్రంలో యజ్ఞాదులు చేశి నక్షత్రానకు పేరు కలుగచేశి పోయిరి. నేమి అనే చక్రం నిల్చెను గనుక నైమిశారణ్యాం అని పేరు పెట్టిరి.

యిటువంటి నైమి శారణ్యావనంలో రత్నాచల పర్వతం వుద్భవించెను. యిట్లావుండగా కైలాసమందు యీశ్వర సన్నిధానమందు సుబ్రహ్మణ్య స్వామి, యీశ్వరులు పార్వతీ సహితులుగా వుండే సమయములో, స్వామీ, మీరు సదావాసం చేశే తావున్ను భూలోకమందు వాసంచేశే తావులో నిశ్చయంగా వాసంచేశే తావు చెప్పవలెను అని అడిగినందున, స్వామి సంతోషంతో సుబ్రహ్మణ్యస్వామిని చూచి, భూలోకమందు సహ్య పర్వతములో ఉత్పత్తిగావుండే కావేరీతీరమందు కావేరికి దక్షిణం కడంబవనం వున్నది. ఆ కడంబవనానకు యీ దక్షిణం నైమిశారణ్య క్షేత్రములో రత్నగిరిలో వాసంచేశేది అని చెప్పిరి. ఆ సంగతి నందికేశ్వరులు మొదలయిన వారికి చెప్పిరి. వారు వాయువు భగవాన్లకు చెప్పిరి. వాయువు భగవాన్లు యీ రత్నగిరికి వచ్చి బహుదినాలు తపసు చేశి, శేషభగవాన్లు యిద్దరున్ను ముందు సంవాదదోషం పరిహారం అవును అని చెప్పిన దేవతల అనుగ్రహ ప్రకారం యీ రత్నగిరీశ్వరుణ్ణి పూజచేశిరి.

పర్వత ప్రభావం యేమంటే 16 యోజన వున్నంతం మూడు యోజనాల విస్తారం యీ ప్రకారముగా కైలాసంనుంచి బయిలువెళ్లి, ఆ వేగములో భూమిని దిగి శిఖరం మట్టుకు లింగ స్వరూపముగా వున్నది, అని దేవతలకు అగస్త్యులు చెప్పిరి. ఆ పర్వతముమీద అష్టతీర్థములున్ను, మరిన్ని ఆగ్నేయ భాగములో పంచాక్షరీతీర్థం, దేవితీర్థం, పంచాక్షరీ గుహనున్ను వున్నది. శుద్ధ రత్న పర్వతముగా వున్నది.

రత్నగిరీశ్వరులు, హారాళకేళి[1] అమ్మవారు. యిటువంటి స్వామిని శేషభగవాన్లు, వాయువు, దేవేంద్రుడు, పిడంగు (పిడుశు) అగస్త్యులు, రోమశమహాఋషి వీర్లు అందరున్ను వఖవఖ కారణార్థముగాను పూజచేశిరి.

సప్తకన్యకలు మహిషాసుర మర్దనం చేశి, ఆ బ్రహ్మహత్య నివారణం కొరకై వచ్చి, స్వామివారి దర్శనం చేశి, బ్రహ్మహత్య నివారణమైనందున యిచటనే వాసం చేయవలెను అని చెప్పిరి గనుక, కొండలో స్వామి చక్రాయుధంతో వొఖ పక్క బద్దలుచేశి బాగా యిచ్చినందున సప్తకన్యకలు వాసం చేస్తారు. యీ స్థళమహత్వం శైవ పురాణంలో 10 అధ్యాయాలు కథలో యీపైన వ్రాశిన కథ సవిస్తారంగా వున్నది. అనేక చతుర్యుగా. అని చెప్పుతున్నది.

---

1. ఆరాళకేశి యని యుండదగును.



కలియుగములో వైరుప్పెరుమాళ్ అనే దేవ అంశంగల వారు కాంచీపురంలో వాసస్తులై వుండి, తమకు పుత్రసంతానం కల్గినట్టయితే యీ సన్నిధానమున శిరస్సు నదురుబెట్టు తానని ప్రార్థన చేశినందున, పుత్రసంతానం కలిగి యీ జ్ఞాపకం మరిచి, కొన్ని దినాలపిమ్మట స్వప్నమై యీ సన్నిధానములో ప్రాణత్యాగము చేశిరి. అప్పుడు ఆ భైరవ ప్పెరుమాళ్లకు సన్నిధానంలో సకల అధికారం కల్గచేశిరి.

ఆవెనక ఆర్యరాజా అయినవారు భూలోకమందుగల స్థళాలకు అన్నిన్ని పూజచేశి దర్శనంచేశి యీ స్థళానకు వచ్చి, సన్నిధికి వచ్చినంతలో వొఖరత్నం దివ్యతేజస్సుతో కండ్లపడెను. ఆ రత్నాన్ని అపేక్షించి, స్వామిదర్శనంచేశి, ఆ రత్నం చేత యెత్తకొని బయటవచ్చెను. చేతవున్న రత్నంనల్లగా బొగ్గు అయిపోయెను. ఆవల సన్నిధానములో కొంచుపోయి వుంచెను. రత్నమయి స్వామి ప్రత్యక్షమాయెను. అప్పుడు స్వామి వారిని ఆ రత్నం అడిగినందున ఆ చొప్పునవె 1000 బిందెలు కావేటి తీర్థం కొంచుకొని వచ్చి, అభిషేకం చేయమని వుత్తవర్వు చేశిరి. ఆ రత్న అపేక్షచాత ఆర్యరాజా తన జనులవల్ల 1000 బిందెలు కావేటితీర్థం తెచ్చి అభిషేకం చేశిరి. అప్పుడు కాలుపడి నీళ్లు తగ్గినది. అని వ్యాజ్యం ఆడినందున రాజుకు కోపంవచ్చి, చేతవున్న ఆయుధంతో దెబ్బ తీశెను. ఆ మాత్రములో మహాలింగములో వొఖ పక్క చీలి నెత్తురు వచ్చెను. ఆ సమయములో ఆర్యరాజా ప్రాణత్యాగం చాయవలెనని తలిచెను గనుక, తిరుగా స్వామి ప్రత్యక్షమై ఆ రత్నం యిచ్చి, నీ వంశపరంపరగా కావేటి తీర్థం అభిషేకం చేయమని వుత్తర్వు చేశిరి గనుక, యీ స్థళములో ఆర్యవంశములోగల క్షత్రియులు కావేరీవుదకం తేవడము.

వొఖ గొల్లవాడు నిత్యమున్ను పాలుకొంచు కొనిపోయి అభిషేకం చేస్తూ వచ్చినందున, వొఖ నాడు పాలుకొంచు కొనివచ్చి, కొండమీద వుంచి, ఆవలపోగా, కాకి వచ్చి ఆపాలు కింద కుమ్మరించి వేశెను గనుక, అతి వ్యసనంతో కొండమీద నుంచి కింద పడవలెనని వుద్దేశ మాయెను. అప్పుడు ఆ గొల్లవాడికి స్వామి ప్రత్యక్షమై, ఈ పర్వతమే నా స్వరూపం గనుక, పర్వతానకు అభిషేకం అయినది. చింతలేదు అని చెప్పెను. అప్పుడు ఆ గొల్లవాడు వరం అడిగినది యికను కాకి యీ కొండమీదికి వస్తే భస్మమై పోవలెనని వరం అడిగెన. ఆ కాకి భస్మమైపోయెను. అది మొదలు కాకి ఆ కొండలో పొయ్యేది లేదు.

యీ ప్రకృతానకు కండ్లకు తెలియడం కొండకు 1999 మెట్లు. ఆపైన స్వామిగుడి. అమ్మవారి గుడి. కొండమీద తూర్పుదిక్కున వాయువు తీర్థం అవి వొఖజొన. ఆగ్నేయ దిక్కువ శేషతీర్థం అని వొఖ జొన. పడమర నైరుతిమూల మార్య తీర్థం వొఖ జొన. పడమ పంచతీర్థం అని వొఖ జొన. వాయువుమూల రోమశ మహారుషి తీర్థం. యీ వుత్తరం దుర్గతీర్థం వొఖ జొన. యీ ఆరుజొనలు కండ్లకు తెలిసి, జనులు ప్రయాసపడి దర్శనం చేశి, స్నానం చేశిరి. మరిన్ని పంచాక్షరీజొన, కల్వపూల జొన యీరెండు జొనలు జనుల కండ్లకు తెలియడం లేదు. ఆ జొనలు కొండలో వుత్తరపు దిక్కున వున్నదని తెలుస్తున్నది. ఆ జొనలు చూడడం మహా ఆయాసం. పంచాక్షరం గుహానున్ను తెలియడం లేదు.

యీ కొండమీద పులులు, యెలుగ్గొడ్లు మొదలయినవిన్ని అప్పటికప్పుడు వచ్చి వాసంగా వుండేది. ఆ దుష్టజంతువులవల్ల, జనులకు వుపద్రవము లేదు. యిటువంటి మహాస్తళానకు పూర్వమందుగల రాజ్యంచేశిన ప్రభువులు యీ రత్నగిరీశ్వరులకు అనేక గ్రామాలు భూములు విడిచినట్టుగా కొండమీద ప్రాకారం చుట్టూ శిలాశాసనాలు వ్రాసివుండినవి దానిలో తెలుస్తున్నది. జీర్ణమైనందున చక్కగా తెలయలేద. అపారంగా శిలాశాసనాలు వ్రాశివున్నవి. శిలాశాసనాలు వ్రాశివుండేది గ్రంథం, అరవం, యెలక్కణం, తెలుగు, బాళబందు యీ లిపిలలో అపారంగా వ్రాశివున్నది. అక్షరాలు ఎత్తపోయినవి గనుక తెలియలేదు.

యిటువంటి మహాస్తళానకు కర్ణాటకం సంస్థానంవారు అనేకం గ్రామాలు, భూములు కైంకర్యములు చేశినట్టుగా శిలాశాసనాలు కొండమీద గుడి ప్రాకారం చుట్టూ వ్రాశివున్నది. ఆ శాసనాలలో అక్షరాలు జీర్ణమయి అగుపడడం లేదు. యీ కొండమీదను ఆర్య వంశరాజు స్వామి దర్శనానకు పోయినందున స్వామి మహిమచాతను రత్నం అగుపడడములో ఆ రత్న అపేక్ష బొందినవాడై, ఆ రత్నం ఆర్యరాజు, చేత యెత్తుకొనిబయటికి వచ్చెను. తక్షణమే శుద్ధ నలుపై పాయను గనుక తిరుగా స్వామివారి సన్నిధానములోనే కొంచుక పోయివుంచెను గనుక, యథాప్రకారముగా తేజస్సు కలిగి రత్నమాయెను. ఆ రత్నమున అపేక్ష గలవాడైనందున, స్వామివారికి ప్రత్యక్షమై కావేరీ తీర్థం 1000 బిందెలు కొంచు కొనివచ్చి, అభిషేకం చేయించు. పైగా నీ స్వజనముగా నీ కొమాళ్లు మొదలయినవారి



వల్లను తెప్పించమని చెప్పిరి. అప్పుడు ఆ ఆర్యరాజు అయిన..........తన కొడుకులు అల్లుండ్లు మొదలయిన వారివల్ల కావేరీ తీర్థం వుత్తరం యోజన దూరాన్నుంచి తెప్పించి, అభిషేకం చేయగా సంఖ్యగా కొలిచి తీసుకొంటూ రాగా వేయిబిందెలు సంఖ్య అయి కాలు, అర, పడి మొదలు కొలుచు కొంటూరాగా, స్వామివారే వొఖ బ్రహ్మచారి వలెనే అవుతారం యెత్తి కొలుచుకొన్నంతల్లో ఆ ఆర్యరాజు నిండా వ్యసనాక్రాంతుడై, తన స్వజనులవల్ల కావేరీవుదకం తెప్పించేటందులలో యింత ఖండితముగా లెఖ చూచెను. అన్న ఆక్రోశం తగిలి, ఆ బ్రాహ్మణ్ణి కత్తితో వొఖ దెబ్బ దీశెను ఆ తక్షణమే మాయమై, మహా లింగమూర్తిలో వుత్తరపక్క భిన్నమై రక్తం కనిపించెను గనుక, రాజు అతి చింతాక్రాంతుడై యుండగా, స్వామి ప్రత్యక్షమై నీవు వ్యసనం పడవలశినది యేమి? యీ అపరాధనకు నీవు పుత్రపౌత్ర పారంపర్యముగా కావేరీ తీర్థ 1000 బిందెలు నిత్యం*......

---

* అసమగ్రము

# తలకంటేశ్వర దేవాలయ వృత్తాంతము

అభినవ జంబూద్వీపమందు దక్షిణవారాశి సామీప్యమందు మధ్యరాష్ట్ర మున శేషాచలమునకు ప్రత్యభిదానం అయిన నల్లమల అనే పేరు కలిగిన పర్వతమున వున్నటువంటి శ్రీ అహోబల వీరనారసింహ దేవని మహాస్థలానకు దక్షిణ భాగమున యోజనద్వయ పరిమిత స్థలమున యర్రమల అనేపేరు కలిగిన పర్వతానకు వుత్తరభాగమందు, పినాకినీ మహానదీ తీరమందు నదికి వుత్తరభాగమున సామీప్యముననె, వైవ స్వతమనువు యొక్క యిరువై యెనిమిదో మహాయుగమందు, కృతయుగమున మహారణ్య ప్రదేశము అయివుండగాను వాతాపి యిల్వలుడు అనే వాండ్లు వుభయులు పూర్వదివిజులు పట్నము నిర్మాణం చేసుకొని, అందు నివాసులయి యుండిరి. వారుమనుష్య పిశితం భక్షణ చేశేది కలదు. గనుక, అరణ్య ప్రదేశమందు పర్ణఫలాశనులయి అధిక తపోనిరతులయిన మహాపురుషులు వుందురు. వాతాపి యిల్వలుడు అనే రాక్షసులు వుభయులలో వొఖరు కపటవేషధారి అయి, మునివృత్తిచేత వున్నటువంటివారి యొక్క నివాస స్థళానకు సామీప్యముగా మునివృత్తి చాతవుండే కపట వేషధారి కూర్చుండి, రెండో వానియందు శిష్యభావం అగుపరుస్తూ, మహాపురుష లయినుటవంటి కొందరు ఋషులను ప్రత్యభిదానాభి వందనములచాత సంభావించి, మాయొక్క నివాస స్థళానకు వచ్చి, మమ్ముల కృతార్థుల చేశి, మాయింట భోజనం చేశి పోవలశినది అని ప్రార్థించినందున, వారు ప్రసన్నులయి వచ్చినంతట, వారికి భోజన పదార్థంబులతో కూడా పరిచారకుడుగా వుండే రాక్షసుణ్ణి చూర్ణము చేశి, మిశ్రమం చేశి, ఆ మహాత్ములు భుజించిన తరువాత, వానిపేరట పిలిచి, వేచిరమ్మని అన్నంతట, ఆ రాక్షసుడు సజీవుడు అయి, ఆ మహాపురుషుని యొక్క వుదరం ఛేదించి లేచివచ్చినంతట ఆ మహాఋషులు విగతజీవులు అయితే, వారియొక్క కళేబరం యీ రాక్షసులు వుభయులు భక్షణచేశేవారు. యీ ప్రకారంగా అనేకమంది ఋషులను వధ చేస్తూవుండిరి.

కొంతకాలము జరిగిని తరువాత వఖ నాటికాలమందు యిల్వలుడు అనే రాక్షసుడు మునివేషం దాల్చుకొని, అగస్త్య మహామునిని భోజనానికి



రమ్మని ప్రార్థించినంతట, ఆయన వచ్చినాడు. ఆయనకు వడ్డనచేవే పదార్థములతో కూడా వాతాపి అనేవాణ్ణి చూర్ణం చేశి మిశ్రమం చేశి వడ్డించెను. ఆ మహాఋషి భోజనం చేశేవ్యాళను ఆ రాక్షసులయొక్క కృత్రిమం తనయొక్క దివ్యజ్ఞానం వల్ల తెలిశినవాడు అయి, భోజనం కాగానే ''వాతాపి జీర్ణం'' అని ఆ రాక్షసాధమునికి, తాము భుజియించిన పదార్థములతో కూడా జీర్ణానకు చేసుకొనిరి. తరువాత బయట మునివృత్తిచాత వేషధారి అయివున్న యిల్వలుడు అనేవాడు ఆ మహాత్మనియొక్క మహత్వ ప్రభావం తెలియలేక వాతాపీ! లేచిరమ్మని పిల్వగా, అగస్త్యులు విని, యింకా యెక్కడ వున్నాడు వాతాపి? అపుడే జీర్ణం అయినాడు అని చెప్పగా, యిల్వలునికి కోపం వచ్చి, మునివేషం విడిచి, రాక్షసరూపం చాతను అగస్త్యుల పయిన పోంగా, ఆయన తనయొక్క తపోమహిమ చాత హుంకరించి, యిల్వలుణ్ణి సంహరించెను. అందువల్ల సమస్తమయిన ఋషులకు నిరుపద్రవం ఆయెను.

యీ వృత్తాంతం యెక్కడ చెప్పబడుతూ వున్నదంటేను, త్రేతాయుగమందు సూర్యవంశపు రాజు అయిన దశరథ మహారాజు కొమారుడయిన శ్రీరాములను విశ్వామిత్రుడు తనయాగ సంరక్షణార్థమయి వెంట తీసుకు పోతూవుండి మార్గమధ్యమందు ఆయాస్థళ విశేషములు, అందందు జరిగిన వృత్తాంతములు శ్రీరాములకు తేటపరుస్తూ, వాతాపి యిల్వలుడు అనే వుభయులు పూర్వమున నివాసస్తాన మయిన తావుకు చారవచ్చి, యీ వృత్తాంతం సానుకూలముగా విశ్వామిత్రుడు శ్రీరాములకు శ్రుతం చేశినట్టుగా, శ్రీమద్రామాయణమందు చెప్పివున్నది.

యీ ప్రకారముగా వాతాపి, యిల్వలుడు వుభయులు హతం అయిపోయిన తరువాతను, ఆ పట్నవాసులయిన తక్కిన రాక్షసులు దినవరుస క్రమేణ అపజయము పొంది నశించినందునను, త్రేతాయుగమునా టికి వాతాపి యిల్వలులకు నివాసస్థలం అయినటువంటి గ్రామంయొక్క నెత్తం అరణ్యము పెరిగివుండెను. ద్వాపర యుగం మట్టుకు యీ ప్రకారమె యుండెను. యీవల కలియుగమందు జైనులువచ్చి గ్రామం నెత్తంకని, ఆ స్థలమందు హుగ్గిపోశి గ్రామం నిర్మాణం చాయవలెను అని శంఖు స్థాపనకు మంచి ముహూర్తం నిష్కరుష చేశి సుముహూర్త సామీప్యమయిన ప్పుడు శంఖుస్థాపన వ్యాళ హుగ్గిపోశే కాలమందు గ్రామనెత్తమందు వఖ శక్తిని స్థాపనచేశి, ఆ శక్తికి ప్రీతిగా యీటలు నరకవలశనది గనుగ,

దయితం అనే శక్తిని గ్రామనెత్తమందు స్థాపన చేశిన సమయానకు, యాట దొరకక వున్నంతట, ఆ సామీప్యమయిన అరణ్యములో గొల్లవాడు మేకలు తోలుకు వచ్చి మేపుకొంటూ వుండగా, వానివద్దికి పోయి వక యాట పోతును యిమ్మని అడుగగా, వాడు ఖండితంగా యివ్వవలశినది లేదు అని చెప్పెను. సుముహూర్తకాలం సామీప్యమయి వుండగా, కాలహరణం అయిపోతూ వున్నదని, అడిగినంత క్రయం యిస్తూవున్నాము యాటను యిమ్మని అడిగితే, ఆ గొల్లవాడు చెప్పినమాట, మీకు అంత అగత్యమువుంటే యాటను యిస్తాను. యేమి చేసుకుంటారు అని అడిగితే, ఆ జైనులు చెప్పినమాట:

యీ సామీప్యమందు అరణ్యమధ్యమందు పూర్వపుది వొఖ గ్రామనెత్తం కంటిమి. ఆ గ్రామనెత్తమందు తిరుగా గ్రామం నిర్మాణం చేస్తావున్నాము అని చెప్పిరి. అందుకు ఆ గొల్లవాడు చెప్పినమాట: మీకు కావలశినట్టు అయితే నామందలో మీరు యేర్పరచి పట్టిన యాటను యిస్తాను. అందుకు నేను కరీది తీసికోవలశినది లేదు. మీరు నిర్మాణం చేశే గ్రామనకు తాను యిచ్చిన యాటపేరు సార్థకము అయ్యేలాగా వ్యవహారనామం చాయమని అడిగినంతట, సుముహూర్తకాలం మించిపోతూ వున్నది గనుక, ఆ గొల్లవాడు అడిగిన మాటకు అనుకూలించి, జైనులు వడంబడికె యిచ్చి, వానిమందలో తమ మనస్సు వచ్చిన యాటను పట్టి తెచ్చి హుగ్గిపోశేటప్పుడు, దయితమ్మ అనే దేవతకు యెదుట కుంభం పోశి యాటను నరకగాను, అమ్మవారు ప్రత్యక్షంగా వచ్చి, ఆ రక్తంపానం చేశిపోయెను. గనుక, తరువాత ఆ స్థళమందు శంఖుస్థాపన చేశి నిర్మాణం చేశిన గ్రామానకు కర్నాటక భాషచాత 'కురిమని' అని వ్యవహారనామం చేశిరి. తదారభ్యం కురిమని అని వాడకుంటూ వుండిరి. గ్రామం విస్తరించి జయినీ (జైన) బస్తి అయి వుండెను అప్పుడు జయినీలు (జైనులు) గ్రామంలోజన్నె (జైన) దేవరగుళ్లు కట్టించి, జన్నె (జైన) దేవర ప్రతిష్ఠ చేశిరి. యీ ప్రకారం గ్రామం రూపైవుండగా, గ్రామనకు దక్షిణభాగమందు యఱ్ఱమల అనే పర్వతం ఒరుసుక ప్రవహిస్తూ వున్నటువంటి పూర్వవాహిని అయిన పినాకినీ మహానదియొక్క గర్భం విస్తరించి, కురిమరి గ్రామసామీప్యానకు ప్రవాహం చేరవచ్చినందున, గ్రామంయొక్క నెత్తం యేటి ఒరసుక పోతూ వచ్చినందున, గ్రామానకు పశ్చిమ భాగమందు ఆదిచేశి, గ్రామనత్తం అడుగు మిగలా తూర్పు



వయిపునకు పూర్వ పశ్చిమంగా యేటివారబడి, నల్లరాళ్లు మలిపించి, అయిదు మట్ల పొడవున కణుజా కట్టి దొరువు మదులకు కవిలెలు అయిదు కట్టించినారు.

యిటు తరువాత కృష్ణకర్నడ దేవ మహారాజు రాజ్యభారం చేశేటప్పుడు, కురిమరి గ్రామంలో కొందరు జయినీలు (జైనులు) వుండిరి. తరువాత త్రైలోక్య మల్లదేవరాయలు రాజ్యం యేలేటప్పుడు వారి యేలుబడి క్రింద యీ గ్రామం వారికి చెల్లుతూవుండెను. అప్పుడు కురిమరి గ్రామ పూర్వమందలి పొలానకు యేటిమొగాళం పెట్టి కాల్వ తొవ్విస్తూ వుండినప్పుడు, అప్పుడు ఆ మొగను వఖ స్త్రీ రూపకమయిన శిలావిగ్రహం కనుపడగాను, ఆ మహారాజుతోను పొయిచెప్పినందున, రాజువచ్చి చూచి, ఆ విగ్రహం బైటికి తీశి, కురిమిర గ్రామస్థులను పిలుపించి అడుగగా, తెల్లకంటి యీశ్వరి అనేదేవి కురిమరి గ్రామం పొలంలో కనుపడ్డది గనుక యీ గ్రామం భూమిలోనే ప్రతిష్ఠ చాయవలశినది అని చెప్పినంతట, విశ్వసించి కురిమరి గ్రామానకు పూర్వభాగమందు పూర్వాభిముఖంగా స్వల్ప శిలామంటపం కట్టించి, ఆ దేవిని ఆ మంటపములోనే ప్రతిష్ఠ చేయించి, తపోధనులకు[1] వృత్తులు యిచ్చి, అమ్మవారికి పూజ నిష్కరుష చేశి, భక్తితాత్పర్యంచాత సమస్తవుత్సవాలు సాగిస్తూ వుండిరి. అమ్మవారిని ప్రతిష్ఠ చేయించి, భక్తిచాత పూజపునస్కారాలు చాయసాగిన వెనక, త్రైలోక్య మల్లదేవరాయలకు భీమసేనుడు అనే కొమారుడు పుట్టెను. యీ ప్రకారం మల్లదేవరాయలు రాజ్యం యేలేటప్పుడు ఆయనవద్ద నిజభృత్యుడయిన కటకచంద్ర దండనాయకుడు అనే ఆయన వుండెను. అప్పుడు కురిమరి గ్రామానకున్ను, దేనికి వుత్తరం మూడు పరువులు దూరం వుండే పెద్ద పసపుల పొలిమేర శీమకున్నూ వుభయ గ్రామాదులువారికి వివాదా పడివుండగా, పూర్వం నడుస్తూ వుండే ప్రకారానకు వుభయ గ్రామాలకున్ను పొలిమేర శీమ నిష్కరుష చేశి, గుర్తు రాళ్లు పాతించి రమ్మని త్రైలోక్య మల్లరాయలు తన భృత్యుడయిన చంద్రదండ నాయకుణ్ణి అంపించగా, ఆయన తన బావమరిది వఖణ్ణి, తగు మాత్రం తనతో మందికొందరిని వెంట తీసుక వచ్చి, కురిమరి, పసపుల వుభయ గ్రామాదులకు పూర్వోత్తరం విచారించి, మధ్యవర్తిగా పొలిమేర నిష్కరుష చేశేదానికి

1 తపోదరులకు (మూలం)

పసపులవారు తిరుగబాటు చేశినందున, యీ వర్తమానము త్రైలోక్య మల్లదేవరాయలుగారికి చంద్రదండ నాయకుడు అంపించగా, యితడు నిష్కరుష చేశినదానికి యెవ్వరు సమాధానం పడక తిరుగుపాటు చేస్తూవున్నారో, వారిని రాయసన్నిధానానకు అంపించమని ఆజ్ఞ వచ్చెను. అందుమీద చంద్రదండ నాయకుడు పసపుల వారిని రాయసన్నిధానానకు పొమ్మని అంటే, అందుకు తిరగపడి, ''ఖడ్గవాదం చేత పొలమేరశీమ తీసుకునేము గాని, రాయ సముఖానకు పోవలశిన వరాంకాము'' అని పసపుల వారు తిరగపడిరి. యీ వర్తమానము త్రైలోక్య మల్లరాయలకు యెరుక చేస్తే, వుభయ గ్రామాదులలోను యే గ్రామంవారు తిరుగపాటు చేస్తే, వారిని నిగ్రహించి పొలిమేరశీమ నిష్కరుష చాయమని ఆజ్ఞ వచ్చినందున, తదనుసారంగా చంద్రదండ నాయకుడు వుభయ గ్రామాదులలో పొలిమేర నిష్కరుష చేశి, గుర్తు రాళ్లు నిలిపి యేర్పాటు చేయపోతే, పసపులవారు గ్రురం మందితో వచ్చి, కురిమరి శీరమలోది యింకా కొంత భూమి పసపుల కిందికి తీసుకునే అభిప్రాయం చేత పాతిన గుర్తురాళ్లు తీశివేయగా, చంద్ర దండనాయకునికి పసపులవారికి ఖడ్గవాదం జరిగెను. వఘునాడు రాత్రి అంతా పొలిమేర శీమలో యుద్ధము అయి తెల్లవారే వ్యాళకు చంద్ర దండనాయకుడు తనమీద యెదిరి వచ్చిన మందిని చాలా హతం చేశి స్వర్గస్థుడాయెను. అతని బావమరిది అతడున్నూ తెల్లవారే వ్యాళకు నలుభయి గుర్రాలను చంపి అతడు స్వర్గస్థుడాయెను. ఆ సమయమంలో కురిమరి గ్రామస్థులను కొందరిని హతం చేశిరి. యిందుకు రుజావు తలకంటేశ్వరీ దేవాలయంలో రంగమంటపం యెదుట రెండు అలెకరణం (హళెగన్నడం) శాసనాలు వున్నవి. ఆ శాసనముల క్రింద చంద్ర దండనాయకుడు, యితని బావమరిది వుభయులయొక్క ప్రతిమలు శత్రువులతో యుద్ధము చేస్తూ వున్నట్టుగా వ్రాశివున్నది. ఆ శాసనములో :

స్వస్తి శ్రీమతు శుక్ల సంవత్సరద జ్యేష్ఠమాసద అమావాస్యదందు స్వస్తి సమస్త ప్రశస్తి సహితం శ్రీ మన్మహామండలేశ్వరం త్రైలోక్య మల్లభుజ బలవీరం అసహాయవరం దాయాద్య దల్లశం శ్రీ తలకంటి దేవి వరప్రసాదోద్భవ భీమశేనా అని వ్రాశి ఆ కిందను :

''కటక చంద్ర దండనాయకుడు కురిమరి పసపుల పొలిమేర శీమలో యుద్ధమున రాహుతనం గైకొని స్వర్గస్తుడాయను'' అని వ్రాశివున్నది.



దానిశకం వ్రాశివుండలేదు. రెండోశాసనం పైనిన్ని యిదే ప్రకారం - ''శుక్ల సంవత్సర జ్యేష్ఠ మాసద అమావాస్య'' అని వ్రాశి, ''కటక చంద్ర దండనాయక మైదునం మదవరగె నలువత్తు కుదిరెయా గెడదు రాహుతనం కొండు స్వర్గస్థనాద'' అని వ్రాశివున్నది. అప్పుడు తలకంటి దేవి అర్చకులు అయిన పోలుజయ్యలు మొదలయిన ఆరుపాళ్లవారికి నల్లతలజయ్య అనే వాడు కురిమరి శీమలోని తన వృత్తికి తగిలిన పైడి నడపలేక తనవృత్తి విడిచి దేవి అర్చకత్వములో తన వరసమాత్రం పూజించి, తర్వాత వృత్తిని గురించి ఆ వూరి శీమజోలి(కి) రాగల వాణ్ణి కానని సాక్షులు రెలజియ్యలు, భోగజియ్యలు, మల్లెల పల్లలపాటి నాగజియ్యలు, రాయంబి మావిరి అనుమతిన కరణం నిత్యానందుల చాత పంచారూఢి పత్రం వ్రాయించిన శాసనము దేవలాయ మంటపములో నైరుతి వయిపున స్తంభానకు తూర్పుతట్టు వ్రాశివున్నది. శక వరుషంబులు 1202 (A.D. 1280) విక్రమ సంవత్సర అధిక శ్రావణ శు.15 సోమవారం దివసమందు వ్రాశినది. తరువాతను యేక శిలానగర రాజధాని సింహాసనాధీశ్వరులయిన ప్రతాప రుద్రదేవ మహారాజులు రాజ్యం స్వాధీనం చేసుకొనిన పిమ్మట యీ ములికినాడు దేశం అంబదేవ మహారాజులు యేలుతూ వుండగాను వారి యేలుబడిలోను కురిమరి గ్రామం ఘండికోటకు చెల్లుతూ వుండెను. అప్పుడు కురిమరి శీమలోను తెల్లకంటి దేవి పూజారి నల్లతలజియ్యలు, నూకజియ్యలు మొదలయిన తనపాలిలో సఘం వృత్తిని వరుసదినములు అమాంనూ నలభై అయిదు రూకలకు అమ్ముకొనెను. నల్లజియ్యలతోటి పాళ్లవారు పొలతల జియ్యలను 'శిద్ధజియ్యల.... తలజియ్యలాను.... యీనలుగురు ఆ వృత్తిక్రయం యినుమర్తిం తొంభై రూకలకు క్రయములు 12 పండ్రెండు రూకలున్నూ అ,తు 102 నూటరెండు రూకలు యిచ్చి విడిపించుకొని, శాలివాహన శకం 1220 అగునేటి విలంబి సంవత్సర కార్తిక బ. 1 సోమవారం దివసమందు శిలాశాసనం వ్రాయించినారు. తలకంటి దేవాలయం ముఖమండపమునకు నైరుతి వయిపు స్తంభానకు వుత్తరపు తట్టు వున్నది.

శ్రీ తలకంటి దేవస్థానం వారిలోను పైరజియ్యల నాగజియ్యల మనమడు బయ్యడు తోటిపాల్లవారి సమ్మతి లేకనె తన వృత్తి వరుస దినాలు సహాగాను మూడోపాలు జితలమల జియ్యలకు మాళ్లు 24కి అమ్ముకోగా, తోటిపాల్లవారు వుండలె పొట్టుతలెపొలెటి యిరుగురున్నూ

ఆ వృత్తి క్రయం 48 నలుభై యెనిమిది రూకలున్నూ వ్రయం తగిలిన యిరువై నాలుగు రూకలున్ను, వుభయం 72 యిచ్చి, ఆ వృత్తి విడిపించుకొని శాలివాహన శక వరుషంబు 1220 అగు నేటి విళంబి సంవత్సర కార్తిక బ.7లు దివసమునందు శిలాశాసనం వ్రాయించినాడు. తలకంటి దేవాలయం ముఖమండపం నైరుతి భాగమందు వుండే స్తంభానికి దక్షిణభాగమందు శాసనము వున్నది.

తరువాత ప్రతాప రుద్రదేవ మహారాజులుగారు (A.D. 1309) యేకశిలా నగరపట్టణమందు శింహాసనారూఢుండై రాజ్యము యేలేటప్పుడు సకల సేనాధిపతి మహారాయపట్ట సాహిణి[2] సోమయనాయకునింగారు ఘండికోట యేలుతూ వుండగాను, నాగరాజు మల్లయతమ్ముడు, హరియప రాజుకొడుకు బయన్న చిన్నయ్య అనేవారలు మార్గసుంకం అరయుచూ వుండిరి. వీరు అపుడు వుభయ మార్గసుంకం మీదను తల్లకంటి దేవికి అఖండ దీపారాధనకు నెల 1కి రెండు రూకలున్నూ ధారాపూర్వకముగా యిచ్చినారు. యిందుకు రుజువు శాలివాహన శక వరుషంబులు 1231 అగునేటి సౌమ్య సంవత్సర పాల్గుణ శు.7 గురువారం దివసమందు వ్రాయించిన శిలాశాసనం తల్లకంటి దేవస్థానమునందు గర్భగుడికి వుత్తరభాగమునందు శిలాశాసనము వున్నది. అదివరకు కురిమరి గ్రామంలోని జైనీలు (జైనులు) జయం తప్పి దినవరస క్రమంగా హరించి పోతూ వున్నందున గ్రామం వుజాడు అయివుండగాను ఆంధ్రులు ప్రబలమయి కురిమరి గ్రామం పూర్వమున రాక్షసులకు నివాసస్థళము అయివున్నందువల్లను, ఆ గ్రామం ఆంధ్ర భాషచాతను ''దానవులపాడు'' అని జనులు వాడుకునేవారు. యీ గ్రామములో పూర్వము వున్నపుడు వారు చేయించిన జయినీ (జైన) దేవరలు శిలావిగ్రహములు యిప్పుడు కొన్ని యిసుక దిన్నెలలో కప్పు పడిపోయినవి పోగాను హొళీగ్రామానకు తూర్పువైపున పినాకినీ యేటిదరిన యేకశిలపైన నాలుగు వయిపులను నాలుగు ప్రతిమలు తీర్చివున్న పినాకినీ నది వడ్డుకు పూర్వము జయనీలు (జైనులు) కట్టించిన ఆవెరు కట్ట యిప్పుడు కొంత శిథిలమయి వున్నది.

ప్రతాప రుద్రదేవ మహారాజులవారి యేలుబడి అయిన తరువాత తను శ్రీ విద్యారణ్య శంకర భారతీస్వాములవారు విద్యానగర పట్టణము

2. సాహిన అని మూలం



నిర్మాణము చేశి వీర శ్రీబుక్కరాయ మహారాయలవారికి పట్టాభిషేకము చేశినపిమ్మట, యీ బుక్కరాయలు రాజ్యము యేలుతూ వుండగాను దానవుల పాటి గ్రామం గండికోటకు చెల్లుతూ వుండెను. అప్పుడు తల్లకంటిదేవికి గ్రామంవారు యథావిధిగా పూజా పునస్కారములు జరిగిస్తూ వుండిరి. యిదిగాక తెల్లకంటి దేవిగుడి పూజారి ప్రోలజియ్యల అనేవాడు తన వరసదినములలో వక దినము దేవిపూజ చేవే వరస యెరువదేవ జియ్యల కొడుకులు తలజియ్యలకు ఆకామ జియ్యలకున్ను నలభై తొమ్మిది టంకాలకు క్రయముగాను కంచమురెడ్డి మల్లునల్ల తల్లదియ్యలను మోర జియ్యలమల్లు శిరువళ్ల నల్లసాని వీరావీరి ముఖాంతరముగాను తెగనమ్ముకొని శాలివాహన శక వర్షంబులు 1273 అగునేటి పింగళ సం. ఆషాఢ బ.11 గురువారము దివసమందు శిలాశాసనము వ్రాయించినాడు. తల్లకంటిదేవి గుడి ముందర రంగమంటపములో వాయవ్య భాగమందలి స్తంభానకు వుత్తరపు తట్టున శాసనము వ్రాశివున్నది. బుక్కరాయల వారి తరువాతను శ్రీమన్మహామండలేశ్వర హరిహర దేవ మహారాయలు రాజ్యము యేలేటప్పుడు యీగ్రామం గండికోట శీమకు చెల్లుతూ వుండెను. యీయన తరువాతను యీ హరిహర దేవమహారాయలవారి కొమారుడయిన స్వస్తి శ్రీ మన్మండలేశ్వర శ్రీ వీర ప్రతాపదేవరాయలవారు విజయనగరమందు పట్టాభిషిక్తులయి రాజ్యం యేలుతూ వుండగాను దానవులపాటి గ్రామమందలి తల్లకంటి దేవస్తానమువారు రాయవారి సన్నిధికి పోయి అమ్మవారికి నైవేద్య దీపారాధనలు పూర్వం గ్రామంమీద నడిపిస్తూ వుండేవారు. యిటు తర్వాతను గ్రామం వుజాడు అయివున్నందున, గ్రామమునుంచి అమ్మవారికి యథావిధిగా పూజా పునస్కారములు నడ్వడము లేదుగనుక, ధూపదీప నైవేద్యములు చక్కగా నడిచేలాగున చాయవలెనని మనివి చేశినందునను వారు పూర్వోత్తరము విచారించి, దానవులపాటి గ్రామములోను సగంభూమి కేటాచేసి నాలుగు తట్టుల శిలాశాసనములు వేయించి, ఆ భూమి శ్రీ తల్లకంటి దేవికి ధూపదీప నయివేద్యములకు గాను నడిపించేలాగున నిష్కరషచేశి రమ్మని రాయలవారు తమ సాన్నిధ్యమందువున్న శింగప్ప ధన్నాయకులు[3] అనే ఆయనకు ఆజ్ఞాపించి అంపించినంతటు, వారు దానవులపాటికి వచ్చి సగం భూమి కేటాచేశి నాల్గుతట్లా శిలాశాసనములు వేయి,చి ఆ భూమి అమ్మవారికి

3. దండనాయకుడు అని యుండవలయును.

తల్లకంటిదేవికి ధూపదీప నయివేద్యములకు నిష్కరుషచేశి శిలాశాసనముల వ్రాయించినారు. జయ సంవత్సర మార్గ శిరశుద్ధ 15 గురువారము దినమునందు వ్రాయించినారు. శాలివాహన శకం వ్రాయలేదుగాని, ప్రతాప దేవరాయలవారి యేలుబడిలో యే సం|| రానకు శకము 1328 అవుతూ వున్నది. యీ శాసనము తల్లకంటిదేవి గుడిముందుర పూర్వ భాగమందు నిలువ పాతివున్నది.

యిదిగాక యీ భూమి దానవుల పాడు గ్రామములోనుంచి సగము భూమి అమ్మవారి నిమిత్తమయి యేర్పాటుచేశి దేవ గుడి స్థానము వారి స్వాధీనముచేశి, ఆ భూమినుంచి యేటా యిత్తిన పయిరి (విత్తనంపైరు) వల్లను దేవికి ధూపదీప నయివేద్యములు జరిగించమని చెప్పివుండె గనుక, దేవగుడి స్థానము వారు ఆ భూమి సాగుబడి చేయగలందులకు రయితులను కొందరిని రప్పించి, దేవ గుడి సామీప్యమందు వున్నవాండ్లకు యిండ్లు కట్టుమని నిలిపి వుండిరి.

యిదిగాక దేవాలయమునకు దక్షిణ భాగమందు వక శిలాశాసనము వున్నది. ఆ శాసములో కొందరు రాజుల వంశావళి చెప్పివున్నది. ఆ వంశావళిని క్రింద వ్రాశినాను. ఆ శాసనములలో ఆరాజుల వంశావళి మాత్రమె చెప్పివున్నది కాని, వారు అమ్మవారికి యేమిన్ని కైంకర్యము చేశినట్టు వ్రాయలేదు. శాసనము :- ఈ శాసనము మధ్యమధ్యా కొంత పగిలి తునకయి పోయినది.

**సూర్యుడు గరుడుడు శ్రీవైష్ణవ నామము చంద్రుడు**
**అవిఘ్నమస్తు శ్రీ తలకంటి దేవ్యైనమః||**

శ్లో. యస్యాః దేవ్యాః ప్రసాదేన ప్రజాః సంపత్ప్రదాః ముదా,
తలకంటీశ్వరీం వందే తాం చంద్రార్క.....శాధరామ్|| 1

లోకాను పాలనవిధౌ పురుషః పురాణః
శక్రాదిభిః మునివరైరుప సేవ్యమానః,
ఆసీ త్ప్రధాన పురుషః కిల వృద్ధసేవ్యః
సాక్షాత్ స్వయం జగతి బుక్కవ సుంధరేశః|| 2

తస్యాహిత క్షాత్రయ పంకజాసంత
సందోహ సత్రాస సుధాకరస్య,



పుత్రోఽభవద్దాన గుణానిశాలీ
శ్రీ హర్యపః సంశ్రిత కల్పభూజః|| 3

తస్యాత్మజో హర్యప భూమిపుత్రే
శ్రీమాన భూద్బు... బుక్కనామధేయః,
యస్మిన్ సుజాతే సురభూసురేంద్ర
తుష్టాబభూవు స్తుహినాద్రి ధైర్యే|| 4

**యస్మిన్ శాసతి మధ్యలోక మధికం**
**శ్రీ హర్యపక్ష్మా పతిః**
**పుణ్యా సంచయఫలే**
**శ్రీ బుక్క భూపాలకే,**
**కీర్తిస్తాలిత సర్వభూమి ఫలకే**
**వర్ణాశ్రమాణాం స్థితిః.**
**వ్యక్తచిత్రే ప్రతి భాతి సతతం**
**దర్పోద్మకో హర్యతా**
**శాకాబ్దే శిఖివహ్ని చంద్రకలితే**
**శ్రీ దుర్మతే వత్సరే**
**మాఘే భాద్రపదే...శితే దక్షకే**
**రుద్రాద్వతి వనే శుభే భృగుసుతా**
**ఖ్యాతేచ రావేరదో,**
**శ్రీ మద్బుక్కణ భూజజ హరిహర**

క్షోణీశ సభూననాం, శ్రీ తలకంటీశ్వరి శ్రీ పాదభక్తి
........ఖారక బీజయోగ్య,
సాసార్వకాలం సుఖదాస్తు తస్మై
శ్రీ భుక్క భూపా.........
జాయపాయా త్పంకజ సంభవాది
విభుదస్తుమార్చితాం ఘ్రిద్వయే,
భూమౌ హర్యప భూమిపాలతనయం
శ్రీ బుక్క భూపాలకం,
........భూతవకాళి విలసన్మాన్య నిర్య త్ప్రభా
కాసారాంచిత పాదపంకజ యాగం

శ్రీ తల్లకంటేశ్వరీం
విశ్వేశ్వరేణ కరిణాహి........
శాసనం జయతు ఆదరేణ సలలిత........
పవహీ........ మయజమానం
మంగళమహా శ్రీ శ్రీ శ్రీ శ్రీ జేయును.

**యీ శాసనంలో చెప్పిన వంశావలి వివరము.**

| | | |
|---|---|---|
| | బుక్కరాజు | |
| | హరియపరాజు | |
| హరియపరాజు | | బుక్కరాజు |
| బుక్కరాజు | | హరియపరాజు |

యీ రాజులు తల్లకంటి దేవి భక్తులు అయినట్టుగా ప్రార్థన పూర్వకముగా వ్రాశినట్టు వున్నది గాని, యిందులో యెక్కువ మతలబు కనపడలేదు.

తరువాత ప్రతాపదేవరాయల పిమ్మట వీరి కొమాళ్లు విజయదేవరాయలు, రామచంద్ర రాయలు వారున్నూ, విజయదేవరాయల కొమారుడైన ముమ్మడి ప్రౌఢ దేవరాయలు మహారాయలున్నూ, యీయన కొమారుడు మల్లికార్జున రాయలు, తదుపరి సాళ్వ శ్రీ వీరనారసింహ దేవ మహారాయలుంగారి విద్యానగర సింహాసనాధీశ్వరులయి రాజ్యం యేలేటప్పుడు దానవులపాడు గ్రామం ఘండికోట శీమలోకి చెల్లుతూ వుండెను. యీ గ్రామములలో భూమి తల్లికంటిదేవికి నిర్ణయంచేశి యిచ్చిన భూమిలో స్థానంవారు ఆ భూమి సాగుబడి నిమిత్తం రయితులను కుదిరించగా, వాండ్లు తల్లకంటి దేవిగుడ్డి వద్దనె పల్లెకట్టుకొని వుండిరి. ఆ పల్లె పేరున్నూ దేవగుడి అనే వాడికెగా జనులు చెప్పుకొంటూ వుండిరి.



యీ దేవిగుడి పల్లెనుంచి యెత్తిన పైడి శ్రీ తల్లకంటి దేవికి ధూపదీప నయివేద్యములుకుగాను జరిగిస్తూ వుండెను.

యీవల కృష్ణదేవ మహారాయలు విజయ నగరమునందు సింహాసనారూఢుండై పృథివీ సాంమ్రాజ్యము శేయుచుండగాను దానవులపాటి గ్రామం మహారాయల యేలుబడిలోకి చెల్లుతూ వుండెను. దేవగుడి శ్రీ తల్లకంటి దేవికి కైంకర్యములకు నడుస్తూ వుండెను. అప్పుడు దేవగుడి స్థానంవారు దేవగుడి పొలంలోను సగంమంచి పల్లె పొలిమేర పడమటను రెండ పుట్ల యిద్దుంచేను జాతితో పెడకంటి కాపులు వులితలపు రెడ్డి కొడుకులు వోబుళ రెడ్డకిన్ని, చిలారెడ్డి కొడుకులు తాతిరెడ్డి కొడుకులు తాతిరెడ్డి బైరెడ్డికిన్ని ద్యముధం యిచ్చి శ్రీ కృష్ణ దేవమహారాయలకున్నూ సాళ్వ గోవిందరాజు వొడయులకున్నూ పుణ్యముగాను శ్రీ తల్లకంటి దేవిగుడి చుట్టూ ప్రాకారం కోట కట్టించినారు. యిందుకు రుజువు తల్లకంటిదేవి గుడికి వుత్తరనాగమునందున శాలివాహన శక వరుషంబులు 1437 అగునేటి ధాతు సంవత్సర కార్తిక శు.15 దివసమునందు వ్రాశిన శిలాశాసనం వున్నది. యీ కృష్ణ దేవ మహారాయలు రాజ్యం యేలేటప్పుడు దేవగుడి స్థానం వారు ఆరుగురున్ను చిననాగజియ్యల కొడుకు బసువనుమల్లు నాగన మొదలయిన జనులనకు దేవగుడి పొలంలో పద్దెనిమిది తులముచేను ద్యముధం యిచ్చి కృష్ణ దేవ మహారాయలకున్నూ సాళువ గోవిందరాజు వొడయలకున్నూ పుణ్యముగా దేవిగుడి మడపాల పందిలి మిద్దె భావిభైరవుని గుడిన్ని కట్టించినారు. యిందుకు రుజువు శాలివాహన శక వరుషంబులు 1440 అగు నేటి బహుదాన్య సంవత్సరం వైశాఖ బ. 5లు దివసమందు వ్రాశిన శిలాశాసనము శ్రీ తల్లకంటి దేవిగుడికి వుత్తరభాగమునందున నిల్వ పాతివున్నది.

యీ కృష్ణదేవ మహారాయలు వారి తదనంతరమందు శ్రీ అచ్యుత దేవ మహారాయలలు విజయనగరమందు సింహాసనాధీశ్వరుడు అయి రాజ్యం యేలేటప్పుడు వారివద్ద సుంకరాజు తిమ్మారాజుగారు కార్యదక్షులు అయివుండి, అప్పుడు చెన్నూరి సీమలోకి చెల్లుతూ వున్నటుషవంటి పినాకిని నదికి దక్షిణ భాగమందున దేవగుడికి అర పరువుదూరం వున్నటువంటి మౌజె, పెద్దండ్లూరు[4] గ్రామం తెలం కర్నాయని

4. పెదదండ్లూరు - అని.

తిమ్మానాయని కొమారుడయిన తలంగయ్య అనే ఆయనకు నాయంకరానికి పాలించి వుండగా, ఆ తెలంగయ్యగారు పెద్దండ్లూరు గ్రామంలోను కొర్లకుట్ట[5] వెనక పూర్వం దేవికి చెల్లే మాన్యానికి వుంత్తరం చేను ఖం. 3(మూడు) యెనమందుంచిన దండ్లూరు కాల్వ మోయను వూరికి వుత్తరాన మడి ఖం. 1(ఒకటి) ఆరుదుం దేవికి సమర్పించినారు. యిందుకు రుజువు శాలివాహన శక వరుషంబులు 1455 అగునేటి నందననామ సం॥రం పుష్య శు. 12లు దివసమందు వ్రావిన శిలాశాసనం శ్రీ తల్లకంటి దేవి గుడికి దక్షిణ భాగమందు పగిలి రెండు తునకలు అయివున్నది. వీరియేలు బడిలోనను దానవులపాటి గ్రామము రాయలవారి యేలుబడిలోకి చెల్లుతూ వుండెను. దేవగుడి గ్రామం శ్రీ తల్లకంటి దేవికి చెల్లుతూ వుండెను గనుక, అందువల్లను అమ్మవారికి సమస్త వుత్సవాలు చక్కగా జరుగుతూ వుండెను.

తరువాతను శ్రీ వీర సదాశివరాయ మహారాయలు విజయనగరమందు శింహాసనారూఢుండై రాజ్యం యేలేటప్పుడు దానవులపాటి గ్రామం ఘండికోట శీమకు చెల్లుతూ వుండెను. దేవగుడి గ్రామం శ్రీ తల్లకంటి దేవికి చెల్లుతూ వుండగాను, నందెల[6] తిమ్మరాజుగారు ప్రభుత్వం చేస్తూ వున్నప్పుడు, అమ్మవారికి పడితలాకు వుత్సవాలకు గాను పూర్వమందు దానవులపాటి గ్రామంలో సగం పొలం విడిపించి యిచ్చివుండిరి. ఆ భూమి యిపుడు ఫలం తక్కువ అయినందున అమ్మవారికి వుత్సవం పడితరములు చక్కగా నడవక నిలిచెను. యీ అమ్మవారు బహు సత్యం గలిగిన దేవత కాబట్టి పడితరం వుత్సవములు చక్కగా నడిచేలాగున చాయవలెనని స్థానం వారు చెప్పుకున్నందునను దేవగుడికి పూర్వాన వుండేటి సుగుమంచిపల్లె అనే గ్రామముయొక్క భూమిలోనను ఖ. 15 పదిహేను పుట్ల భూమి విడిపించి దేవగుడికి యిప్పించిరి. అందువల్ల శ్రీ తల్లకంటి దేవికి పడితరరములు, వుత్సవములున్నూ యథావిధిగా నడస్తూ వుండెను. అపుడు దేవగుడిలోకి దానవుల పాడు రెండు గ్రామములకున్ను దక్షిణ పినాకినీ నదికి దక్షిణ భాగమందు యర్రమల సామీప్యమందున వున్నటువంటిన్ని, చెన్నూరి శీమలోకి చెల్లుతూ వుండే తూగట్ల పల్లె గ్రామం సదాశివరాయలు శ్రీమన్ మహామండలేశ్వర

5. కొర్లకుంట - అని., 6. నంద్యాల - అని.



కొండ్రాయ తిమ్మదేవ మహారాయలుగారికి నాయంకరానకు పాలించి వుండగాను, కొండ్రాయ తిమ్మయదేవ మహారాయలుగారు తమ నాయంకరానకు చెల్లే తూగుట్లపల్లె గ్రామము శ్రీమద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్య వుభయ వేదాంత ప్రవర్తకులయిన కందాళ్ల అప్పళాచార్యులవారికి నిది నిక్షేపజల పాషాణ అక్షీణ ఆగామి సిద్ధ సాధ్య అష్టవిధ భోగ తేజ స్వామ్యములు సహితముగాను సర్వ అగ్రహారంగా యిప్పించిరి. యిందుకు రుజువు శాలివాహన శక వరుషంబులు 1468 అగు నేటి పరాభవ సంవత్సరం ఆషాఢ శు. 11లు దివసమందు వ్రాయించిన శిలాశాసనం దేవగుడి గ్రామాన తల్లకంటిదేవి ఆలయమునకు యెదుట సుంకేసుల చెట్టుకింద యిసుక దిన్నెలో కప్పబడి వుండ తొవ్వించి వ్రాయడం అయినది.

సదాశివ రాయలవారి యేలు బడిలోనె దానవులపాటి గ్రామానను వూరికి పశ్చిమమునకు భూమిరెడ్డి మున్నెల్లి చిన్నారెడ్డిగారు చింతలరాయుడు అనే విష్ణు దేవాలయం కట్టించి, విగ్రహము ప్రతిష్ఠ చేయించినారు. ఆ దేవునికి ఖం.1 యేదుం మాన్యం యిచ్చినారు

యీ ప్రకారం దేవగుడి శ్రీ తల్లకంటీశ్వరి అనే అమ్మవారికి నడుస్తువుండగా, సదాశివరాయ మహారాయల వారివద్ద యువరాజు అయివున్నటువంటి అళియ రామప్పయ్యగారు శాలివాహన శక వరుషంబులు **1486** అగునేటి రక్తాక్షి నామ సంవత్సరమందు దఖల్లి బాదషాహుల వల్ల కృష్ణా మలాపహారి సంగమస్థళమందు సైన్య సహితముగా మునిగిపోయిన వెనక, సదాశివ రాయలవారికి రాజ్యం స్వాధీనం అయి, వారి తట్టునుంచి యీ శివనందెల తిమ్మరాజుగారు ప్రభుత్వం చేస్తు వుండినప్పుడు రాయసంస్థానం నిండా కాయంలో వచ్చినందున, ఆ సమయమందు దేవగుడి గ్రామాన అమ్మవారికి గ్రామం యథాప్రకారం నడుస్తూ వుండెను. సదాశివ రాయల తదనంతరమందు శ్రీరంగరాయ మహారాయలు పెనుగొండ పట్నమందు శింహాసనాధీశ్వరుడై రాజ్యము యేలుతూ వుండగా, వారి తట్టునుంచి దానవుల పాటి దేవగుడి గ్రామాలకు వ్యవహార దక్షులయివుండి దేవగుడి పశ్చిమం పరువు దూరమునకు గొర్గెనూరి పొలంలోను పినాకిని యేటికి మొగాళం పెట్టి, ఆ వూరి పొలంలోనుంచి, యీవల దానవుల పాటి పొలంలోనుంచి యీవల దేవగుడి పొలానకు కాలువ తొవ్వించినారు. ఆ కాల్వకింద తరి యేరు పరిచిరి. అపుడు రాయ సంస్థానం లోనుంచి

దేవగుడి గ్రామం అమ్మవారి సర్వ అగ్రహారంగానె సెలవు యిచ్చివుండిరి. అయితే మధ్య వ్యవహార దక్షులయిన వారియొక్క లవుక్యంచాత తాము గ్రామంలో కొంతపైడి తీస్కుంటు వచ్చిరి. విజయ రంగరాయల వారి యేలుబడిలో యిదే ప్రకారం జరిగెను. యీావల వీర వెంకట పతిదేవరాయ మహారాయలు రాజ్యం యేలేటప్పుడు దానవుల పాటి గ్రామం రాయలవారి యేలుబడికి చెల్లుతూ వుండెను. దేవగుడి శ్రీ తల్లకంటి దేవమ్మకు రాయ సంస్థానంలో సెలవు యిచ్చివుండిరి. గాని వ్యవహారమనకు దక్షులయిన వారు దేవగుడి గ్రామంనుంచి పైడి తీసుకుంటూ వచ్చిరి. వీరి యేలుబడిలో తల్లకంటి దేవి అమ్మవారికి సమస్త వుత్సవములు, పడితర దీపారాధనలు యథావిధిగా నడుస్తూవుండెను. అప్పుడు శాలివాహన శక వరుషంబులు 1510 అగునేటి సర్వధారి సంవత్సరమునందు బిల్లేళ్ల రంగపతి రాజయ్య ఆనతిన దేవగుడి పూర్వభాగమునందు ముక్కాలు పరువు దూరమున వున్నందున చౌదూరికి ప్రతినామమయిన అనంతపుర అగ్రహార స్థితాశేష విద్వన్మహాజనాలున్నూ, గ్రామస్థులున్నూ దానవులపాటికి పశ్చిమాన యీవూరు పొలంలోనుంచి దేవగుడి సుగమంచి పల్లెపొలంలోనుంచి పినాకినీ యేటి మొగాళం నుంచి చౌదూరి పొలానకు కాల్వ త్రొవ్వుకున్నారు. ఆ కాల్వకింద తరి అచ్చుకట్టు యేర్పాటు అయినది. ఆ కాల్వ యీావల మ్లేచ్ఛాక్రాంతం అయినప్పుడు చౌదూరు గ్రామం వుజాడు అయి పోయినందున అప్పుడు పినాకినీ యేటిగాలినుంచి తెరయినుక నుంచి కాల్వ పూడిపోయి వుండగాను ఆ కాల్వకు తిరిగి మరమ్మతు చేయించేవారు లేకపోయినందున కాల్వ ఖిల పడిపోయినది.

శ్రీ వీరవెంకట పతిరాయ మహారాయలుగారి యేలుబడి అయిన తరువాతను నాలుగు అయిదు సంవత్సరములు దేశం అరాచకం అయివుండెగనుక పాళెగాండ్లు దొంగలవల్ల నుంచి అయ్యే వుపద్రవముల చేతను ప్రజలు నిభావు చేయలేక చాల బిచ్చలు అయివచ్చినందున, దేవగుడి, దానవులపాడు రెండు గ్రామములున్ను కేవలం వుజాడుగా వుండెను. అంతట ఘండికోట పెమ్మసాని తిమ్మానాయనింగారు సీమ ఆక్రమించినప్పుడు దానవుల పాటి గ్రామం కరణాలు ప్రథమలు రామరాజు, రెడ్లు నరెడ మల్లారెడ్డి వీరి ముఖాంత్రంగా గ్రామములలో రయితుల నలుగురిని పిలుపించి, కౌలు యిచ్చి గ్రామం కుదిరించిరి. తర్వాత దేవగుడి సుగమంచి పల్లెకూడా అదే ప్రకారం ప్రజలను రప్పించి కౌలు యిచ్చి, రూపు చేశిరి.



తర్వాత దేవగుడి, సుగుమంచి పల్లె గ్రామమలు రెండున్నూ జాతిలో పాకనాటి కాపులు అయిన చ(చి)దిపిరాల బుచ్చి లింగారెడ్డి అనే వానికి పెమ్మసాని తిమ్మానాయనింగారు అమరానికి పాలిచ్చిరి గనుక, ఆ లింగారెడ్డి రెండు గ్రామాదులు బస్తీ చేసుకొని రెండు గ్రామములు అనుభవించుకొని కొంతమందితో కూడా పెమ్మసాని తిమ్మానాయని దగ్గర కొలువు కొలుస్తూ దేవగుడిగ్రామందలో కాపుదనం వుండి పాళెగాణి వరసను వుభయ గ్రామములు అనుభవిస్తూ వుండి, దేవరగుడి గ్రామమందలి శ్రీ తల్లకంటి దేవమ్మకు ఆలయ ప్రాకారంయొక్క శింహ్వాద్వారా గోపురానకు ముందర తూర్పుతట్టున రచ్చమంటపం కట్టించినారు. యిందుకు రుజువు తలకంటీశ్వర ఆలయము యెదుట గోపురద్వారం పైమట్టు అడుగున యగ్రరాయి కప్పుబండకు శావనం వున్నది. రుధిరోద్గారి నామసంవత్సర కార్తిక ‌.బ.3లు దివసమందు వ్రాశివున్నది గాని శాలివాహన శకం వ్రాశివుండలేదు. ఆయన పెమ్మసాని తిమ్మానారాయని వారు ఘండికోట స్వాధీనం చేసుకొన్నవెనక వారియేలుబడి రుధిరోద్గారి నామ సంవత్సరం వరకు శాలివాహన శక వరుషంబులు 1545 అవుతూ వున్నది. పెమ్మసానివారు ఘండికోట యేలిన పరియంతరమున్ను వీరికి వుభయ గ్రామములుదేవగుడి సుగుమంచి పల్లెలు వీరికి అమరంగానె నడిచినది.

అంతట ఆలంగిరి బాదుశాహు వాగితట్టునుంచి మీరు జుమలా జుల్ఫకారఖాబాహదరు వారు ఫౌజుతో కూడా వచ్చి, పెమ్మసాని వారిని సాధించి ఘండికోట తీసుకున్న వెనక దేశం మ్లేచ్ఛాక్రాంతం అయిన పిమ్మట, చ(చి)దిపిరాల లింగారెడ్డికి అమరం నడిచే దేవగుడి, సుగుమంచిపల్లె గ్రామాలు రెండున్నూ జప్తి చేసుకొని[7].....

---

7. మధ్యలో ఆగిపోయెను.

# మల్లవంశ రాజవంశ ప్రశంసా పద్యములు

సీ. శ్రీమించు రవికులసింహా సనాధీశ!
దీశాళి కవి పద్మదీప్త మిత్ర!
మిత్రవిద్వజ్జన స్తోత్ర సంతతదాన!
దాననహరణ సత్యప్రభావ!
భావజరి పుపార్థ పటుశౌర్య సంపన్న!
పన్నగేశ మృగాంక భవ్యకీర్తి!
కీర్తిత మాధవ కీరాబ్జి సౌందర్య (?)
ధైర్యధీస్తుత శత్రుధర నృపేంద్ర!
యింద్రనందన విరోధీంద్ర విశ్రుతమాన!
మానవాదీశ కుమారనంత
రాజ! విద్యలభోజె! రమ్య భోగ బిడౌజ!
యవధారు! విన్నపంబల ఘుచరిత!
మీమల్ల వంశంబు మేదిని వెలయంగ
నల్లమరాజయ్య వేడ్క మెఱసి,
బలు వైరితతులను భండనంబున గెల్చి
సిద్ధవటంబు ప్రసిద్ధికెక్క
బలిమి లగ్గలుకొని పరరాజ భూములు
పౌరుషంబునఁగొట్టి ప్రబలి మెఱసెఁ;
దరువాత బలియుఁడై తిరుమల రాజయ్య
గడిమన్నె పాళెముల్ జడియఁగొట్టె,
విమత సంఘంబుల వేర్వేఱ సమయించి
యభిమన్యుకైవడి నాజిఁ దెగియెఁ;
బూని యాపిమ్మటఁగోనరాజేంద్రుండు
పరులకుఁదోడుగా నరుగుదెంచి
నరపతి సముఖాన దొరమన్నెరాజులు
భటకవీంద్రుల లీలఁ బ్రణుతిసేయ



నాహవ భూమిలో నహితులఁ బరిమార్చి
సురనాథ విభవంబుఁజూరగొనియె;
అంత మీతాత యనంత భూరమణుండు
కపటారి నృపతుల గర్వ మణఁచెఁ,
బెనుగొండ చెంతను బేరైన మన్నీలు
రాయలు రాజులు ప్రస్తుతింపఁ
బతి కార్యహితుఁడైన పాపనివిధమూన
మల్కబలంబుల మదమణంచె;
అలరంగ మీతండ్రియైన తిర్వేంగళ
నాథ భూరమణుండు నయవిదురుఁడు
పరికింప హరి పదభక్తిఁ బ్రహ్లాదుండు
భువిని బొంకని నరపుంగవుండు
మానసంపన్నుండు దానరాధేయుండు
రీతిమించిన రాజ ఋషియటంచు
బుధులెంచ వెలసి యీభూమిఁ బాలింపుచు
వేంకటపతిరాయ విభునికార్య
మీడేర్చి, యతనిచే హెచ్చైన సొమ్ములు
మెచ్చైన మలహరి మీనుడాలు
ముత్యాలకుచ్చులు మొదలుగాఁగలమేటి
బిరుదులు చేకొని యరుగువేళ
గడిదాటి యేదుల్లఖాను హిత బలంబు

[1]యాబదివేల హయంబులు ద్విరదంబు
[2]లిన్నూరు గూడ బాబాశావు కోరివచ్చి (?)
కందనవోలి దుర్గంబు ముట్టడి...
వేశిన వార్తను విన్నయపుడె
తన సేనలును దాను దండెత్తి యచ్చుటఁ
జేరి తుర్కలపైన బారుపెట్టి
పోట్లాడు సమయానఁ బోరి సహాయుండయి

1. యేఁబది యన్నచో యతిభంగము. 2. ఛందో భంగము.

యేగె ధర్మారావు[3] యీల్గి పోయె
ఆరీతినే పోయెనండి సర్దారావు
తక్కిన దొరలెల్లఁదల్లడిలిరి
వారినందరి నవ్వి వాజి రత్నమునెక్కి
తిరువేంగళేంద్రుండు ధీరుఁడగుచు
లక్షణ సద్గుణ లక్షణా నుజన్మం (?)
డగు తిమ్మరాజును నతిబలయుత
బాంధవ వరరాజ భటులను బేర్వేరు
లను బిల్చివారితో నొనరఁబలికెఁ
దమ తమ తండ్రులు తరతరంబుగ నరి
వరుల పట్ల తిరిగి విరిగె(?)
రుంగరు ధనములు తనువులు ధరనని
త్యంబులు.......................(?)
సత్య ప్రతాపయశంబు నిలుచు
పార్థివోత్తమునకు బంట్రోతునకునెల్ల
పగఱకు విఱుగుట పాడిగాదు
గోపాలరాజుతోఁగోరి పల్కిన పల్కు
సంఘటింపఁగ మంచి జగడమబ్బె
నెఱ సాహసంబునఁ బరమోపకారులై
యెన్నికకెక్కి వెయ్యేండ్లు మనిరి
[4]కలను తొల్లిటి శాతవాహనుచేత హతమైన
విక్రమార్కుండని వినుతికెక్కి
పట్టభద్రుండయ్యె నట్టి నీతియునెంచి
ముగురు దునేదార్లు మొనసినపుడు
వెన్నియ్యగాలేక మున్ననిఁదెగి కాశి
[5]లో రామరాజయ్య పూజ గొనఁడె
రాజశేఖరునకు రణము తథ్యము ధాత్రి
వెనుకకుఁ బోరాదు వీరవరుఁడు
రాహుత్తునకు నెందు రాబోను జెల్లదు

3. విసంధి, 4. ఛందోభంగము, 5. యతి భంగము.



మన్నెరాజుకు నింద వెన్నుచూపఁ
బ్రాణానకాశించి బ్రతుకంగఁజూచుట
కదు రాజధర్మంబు గాదంటుచుఁ
దనవెంట మొనకు రాఁదగిన వార్నెల్లను
రమ్మనితద్బ(ట) ప్రతతితోడ
భేరే పటహాశంఖ వారణఘంటికా
.............రవము లెసఁగ
.............బవరమున నిలిచి

గోవిందనామంబు కొనియాడు కొనుచును
నడచెను నరులు కిన్నరులు పొగడ
అట్టి జన్యములోన నల తుపాకీగుండ్లు
నమ్ములు మైఁదాక నళుకులేక
గజబృంహితములకుఁ గంపంబు నొందక
యడిదంపు మెఱపుల కదిరిపడక
కరులపై సింహంబు గమకించు తెఱఁగునఁ,
గ్రోల్పులి వేళ్లను గూల్చుపగిది,
మంతుకెక్కిన యట్టి మాంధాతకైవడి
దండివిద్వేషులఁ దరిమి తరిమి,
మత్త గజంబుల మహిమీఁదఁ బడఁగ్రుమ్మి
గుఱ్ఱాల నీటెల గుదియఁగ్రుచ్చి
గురుతైన వజ్రీల కొట్టి గుట్టలఁబెట్టి
కాలిమూకల (తల) కాయలేరి
సమరశాత్రువులచే సమిసి తమ్ముఁడుఁదాను
హరివాసరమున నాహరిని జేరె;
వారిచరిత్రలు వర్ణింపఁగా ఫణి
పతికిని వాక్పతిపతికి వశమె?
తాతదండ్రులకీర్తి భరణిపై వెలసెను
ఇపుడు దేవరచర్యలింత వినుము:
కలితగండరబాల కావేరి వల్లభ
కటక పురీ చూరకారబిరుద

రిపుగజ సింహ కాశ్యప గోత్రపావన
మతివరానంత కుమారనంత* ! 1

శా. శాంతిన్ మద్గుణదోష సంఘముల నెం
చంబోకు, కారుణ్య సం
క్రాంత స్వాంతమున్ శుభాన్వితునిగాఁ
గావించి పోషించుధీ
మంతా! మట్ల కుమారనంత! నృప స
మ్యగ్వాక్ప్ర సూనావళీ
కాంతంబై తగున్ యుదాహరణముం
గల్పించి పూరించితిన్. 2

సీ. ప్రకటించు వేంకటపతి దేవరాయలు
ఘనత మించిన రాజవనుమఁబొగడి,
మదమునేనుంగులు మంచి తేజీలును
బొందైన నవరత్న భూషణములు
సింహడాలును పస్పు జిగిమించు పావల్లు
కనక తపెల్లు(ట్లు?) బంగారు నేజ
మచ్చె(త్స్యె?) టెక్కము వీరమలహరి మొదలైన
బిరుదులు నీకిచ్చి పెంపుసేయ

తే. మెలఁగినాఁడౌర! మన్నీలు మెచ్చఁగాను
మహిత సద్గుణధౌరేయ మట్లరాయ!
కలరె నీసాటి యెవరగండ బిరుద!
లక్షణోపేంద్ర! తిరువేంగళక్షితీంద్ర! 3

సీ. కార్చిచ్చు కరణిఁబెన్వాక లాక్సమందు (?)
మందు తిత్తులకును సందడిలక,
ఘూర్ణిల్లఁ జిచ్చులు గ్రుమ్మరించు తుపాకి
డబ్బుడిబ్బునను దబ్బిబ్బుగాక,
జడిగొని పెనుచిత్త జల్లుగా భోరున

* ఇంతవఱకు సీసమాలిక, దీనియెత్తు గీతి కానరాదు.



దుమికించు రాళ్లకుఁ దొట్రుపడక
ప్రతి శబ్దమున్ దిశల్ పగులనార్బటి సేయు
బల్ ఫిరంగీ గుండ్ల కళుకు లేక

తే. యాహవము సేసి ఫాదుశాహాదులెంచఁ
గూలఁద్రోయవె గుట్టము కొండబురుజు,
మట్లయల్లధరాధి రాక్మొణి యనంత
రాజదేవేంద్ర! విక్రమరాఘవేంద్ర!

సీ. దురములో రావిళ్ల దొరలను బరిమార్చె
నవలీలగా మట్లనంతనృపతి,
కందనోలను రాయకార్యంబు లీడేర్చె
విజయుఁడై మట్ల తిర్వేంగళుండు,
తత తులాభారాది దానసంధానుండు
అయ్యమట్ల కుమార నంతనృపతి,
మార్కొన్న శూరుల మస్తకంబులు ద్రుంచె
మట్లరాజయ తనమహిమచేతఁ,

తే. బరగ నందఱ మీఱి సౌభాగ్యములను
గరిమ నౌరంగ జేగు(బు)చేఁగరితురంగ
భూషణంబులు తగినంది పొలుపుగాంచె
మట్లవెంకట రామభూపాముండలుండు 5

సీ. ఎవ్వఁడు రక్షించె నీరాచకులమెల్ల
సింహాసనము చెడి చేరినపుడు,
ఎవ్వఁడు సాధించె నెలమి సిద్ధవటంబు
శత్రుసంఘుంబుల సంహరించి,
ఎవ్వడు పోషించె నిల గురుజన బంధు
వరమంత్రి సత్కవీశ్వరుల ప్రేమ,
ఎవ్వడు గాంచె గుత్తెఱ తిమ్మభూపాల
వరుఁడిచ్చు మన్ననల్ వరుసతోడ,

తే. అతఁడు చెన్నొందు సూర్యవంశాబ్ధి పూర్ణ

చంద్రుఁడన మించి, సత్కళాసాంద్రుఁడగుచు
మాన ఘనుఁడైన కోన భూజానిసుతుఁడు,
భూరితేజుండు, మల్లెల భూభుజుండు. 6

సీ. చక్కఁగా నఱుకవా! చొక్కనాథుఁడెఱుంగ
మీఱి వైరుల నెల్లలూరికాడ,
కొట్టవా! దామెన గొర్లుగాఁ బోరిలో
రణభూమిఁ బోతు కొండ్రాయని కని
చెండవా! పొత్తపినుండి పాఱఁగఁజేరఁ
జండి వైరులు నీరుకొండలెక్కఁ
గొందూరి మల లమ్మకును బ్రీతిగాఁద్రోలి
కొట్టించవా! తలల్గుట్టలుగను,

తే. అహహా! గుఱ్ఱాలు గొడుగులునందలాలు
విడిచి పాఱఁగఁ దరమనా వెంటనంటి
సమర నిశ్శంక! మట్టలి శాసనాంక!
భ్యాములకెల్ల, కోనభూపాలయెల్ల! 7

ఉ. అక్కజమొప్పఁగా భుజప
రాక్రమ శక్తులనెంచి చూచితే
దిక్కులలోనఁ బోలిపలి
తిమ్మయబుక్కఁడు రాజునాఁటికిన్
మక్కువ మీ బలంబునను
మానవనాథుల లోన నంతకు
న్నెక్కుర మట్ల కోనధర
ణీశ్వరునెల్ల మరాజు నేఁటికిన్. 8

సీ. ఉదయాద్రిమన్నీల మద మింకఁజేయవా?
ఘోరాజిలోఁ గమల్కూరివద్ద,
రావిళ్లమూకల దీవిని చెఱపవా?
కొంచక గుఱ్ఱముకొండవద్ద,
పాళెంబు దీయక పచరించి నిల్వవా?
గుఱుతుగా కోళాల కోటవద్దఁ,



జేకొన్న చిరకీర్తి చెలరేగి మించవా?
ఛప్పన్నదేశాది సభలవద్ద,

తే. రాజదేవేంద్ర! పౌరుషరామచంద్ర!
దానరాధేయ! త్రిభువనదాత! రాయ!
విమలగుణ (వర) యల్లభూవిభుకుమార!
మంతుకెక్కిన బలవంత! మట్లనంత! 9

సీ. వీపు గాయమువాని వెదకిన లేఁడుగా!
మట్లనం తునిధరామండలమున,
నెఱయోధనగానట్టి నియ్యోగిలేడుగా!
మట్లనంతుని హితమంత్రులందు,
అజు ధిక్కరించలే నార్యుండు వేఁడుగా!
మట్లనంతుని సభామండపమున,
భోగమేమరియున్న పురుషుండు లేడుగా!
మట్లనంతుని పురమధ్యమునను,

తే. అనుచు దిగ్దేశములవార లభినుతింప
వార్తకెక్కితి వౌరౌర! కీర్తిమించి
యెల్ల భూపాలుసత్పుత్ర హితచరిత్ర!
యమిత గుణసాంద్ర! మట్లనంతావనీంద్ర! 10

ఉ. మాయురె! సద్గుణాభరణ!
మట్లకుమారయనంత! శౌర్యధా
రేయుని నిన్ను నాజినెది
రింపను శక్తులుగాక, కైదువుల్
వేయని రాజులున్, శరణు
వేఁడని మన్నెకొమాళ్లు, కానుకల్
సేయని శూర్లు, మ్రొక్కని వ
జీరులు లేరు వసుంధరాస్థలిన్ 11

సీ. 'సురుమాయి' బిరుదు భాసురలీల నీకిచ్చె
రాయలు నీపరాక్రమము మెచ్చి,

కనక తొప్పెట వెచ్చగనక నీకిచ్చెను
పట్టభద్రుడ! భవద్బలము పొగడి
మలహరివైరిసీమలు హరించుమటంచు
సెలవిచ్చి నీకిచ్చె విలసితముగ
మీనాంక ముఖిలభూ.....కమదిమికు
గెల్చి తెచ్చిన నాఁడె కృప నొసంగె

తే. మఱియుఁ దానెక్కు తేజేల మత్తకరుల
గొప్ప కట్టాణి ముత్యాల కుచ్చులొసఁగె
పచ్చపావడ కర్ణాటపతి యొసంగె
మట్ల తిరువేంగళక్ష మామండలేంద్ర 12

సీ. ప్రత్యర్థులకును వాగ్బంధనంబైనట్టి
మత్స్యధ్వజంబిచ్చె మట్లపురికి
కపట శత్రువులకు గర్భముల్ పగులఁగా
హెచ్చైన ముత్యాల కుచ్చులిచ్చె
పెంపుడ్గి పగతులు కంపంబునొందఁగా
దయసేసి పికిలిపూదండ లిచ్చె
అల్లుండును గొమాళ్లు చెల్లునౌనని నుతుల్
సేయ రత్నాంగి కుళ్లాయలిచ్చె

తే. రాజమాత్రుండె! వేంకట రాయఁడహహ!
అనుచు గజపతి గుండియ లాకళించె,
నశ్వపతి నోటఁ దడి లేక యలమటించె,
మట్ల తిరువెంగళ క్షమామండలేంద్ర! 13

ఉ. వెండియు మట్లురాజు తిరు
వెంగళనాథుఁడు కందమాలికా
భండన భూమిలోఁ దురక
భారులపైఁబడి సంహరించఁగాఁ
గండలు కొండలయ్యె, నెము
కక్ ధరణీజములయ్యె, నెత్తురుల్
గందపుటేరులయ్యెఁ, దల
కాయలు తారకలయ్యెఁ జూడఁగన్. 14



మ. హరిపాదాంబుజ భృంగ! మట్ల తిరువెం
గా! యింత గొప్పేలరా?
యరిమేనం బులిగాయముల్ దలఁపనా
హా! పోరుమామిళ్ల సం
గర సన్నద్ధుఁడవైతి, నిన్నగదరా
కల్లూరి యల్లాల సం
హరణ క్రీడలు మాచనోలి సమరో
ద్యద్వైరి సంహారముల్. 15

సీ. వేంకటాచలమున వెలయగోపురములు
పూని కట్టించిన పుణ్యుఁడితఁడు,
వితత తులాభార విత్తంబు ద్విజులకుఁ
దనరంగనిచ్చిన ధన్యుఁడితఁడు,
ప్రత్యర్థు లర్పించు బహుళార్థ కటకముల్
భటకవీంద్రులకిచ్చు భవ్యుఁడితఁడు
దొరమన్నెరాజులు పరదునేదార్లెంచ
రాయపట్టము నిల్పు రాజితండు

తే. రాజదేవేంద్ర విక్రమరాఘవేంద్రుఁ
డనఁగ జనులెంచ మించితౌ యఖిలదిశల,
వినుత బలవంత! రిపుభీమ విజయకుంత!
మహిత మహికాంత! మట్లకుమారనంత! 16

సీ. కలగడ పట్టణాక్రమ దక్షిణాకిర (?)
గుండ్లూరి సంగ్రహకుంభవిభవ
వేము పల్లీపురీ విజయధాటీధుర్య
యని మెలపాల గిర్యరివిదార
ఛప్పలిశాస్త్రవ సేనావిభంజన
తంగెడు పల్లెసాధన సమగ్ర
పినవేటికారిపు భేదనోగ్రచమూప
యతుల కుమాళ్లకాల్యర్త (?) విజయ

తే. మాధువర వక్ర సంహార మహితధుర్య!
సెట్టిపలిసాల సాధనసిద్ధ శౌర్య!
యుదయగిరిదుర్గ రిపుభయదోగ్రయాత్ర!
మహిత బలవంత! మట్లకుమారనంత! 17

సీ. మించి యుద్ధతిఁ గబళించఁగా మత్తారి
వీరులమెదడు గుండ్లూరివద్ద
గమకించి తుమురులుగా...గాశత్రుభూ
పతులయమ్ములను వెంపల్లెవద్ద
కృపలేక (చెండఁ)గా రిపులరక్తంబుల
న్మేల పాలగిరుల సమీపభూమిఁ
గసివోక మెసవెఁగా గర్వితాహితమాంస
ఖండమ్ములు కుమాళ్ల కాల్వచెంత

తే. నీకరణిఁ గొన్నిక్రీడలఁగాక యిపుడు
దలఁపనటువంటి వేడ్కలఁదనివి చెంద
నేరదఁట! పెద్దదయ్య।మా।నీకటారి
ఘోరజయవంత! మట్లకుమారనంత! 18

ఉ. కోడిగ మింతెకాక, తన
కున్ వయసెక్కుడి దమ్మ! నేత్రముల్
వాడిగదమ్మ! పంటఁబగ
పట్టినవాఁడు, సుధాధరంబుము
ద్దీదుగదమ్మ! యీ శిశువు
కెక్కుడి వల్పులటమ్మ! యాడికల్
వేదుకలాయె, మట్ల తిరు
వెంగళనాథునంత శౌరికిన్ 19



# మట్లవారి ప్రశంస

సీ. గుత్తిదుర్గాశక్తిఁ గూడిన మస్నీలఁ
పరిమార్చె నేరాజు భంగపఱచి,
బోకార్చె
యరసిపోవఁగఁ గొల్లలాడించె నేరాజు
పటుశక్తి నుదయాద్రి పట్టణంబు
సాధించె నేరాజు చలపట్టి భుజబలో
ద్యల్లీలఁ బోరుమామిళ్లపురము
కామలాపుర భయంకర వప్రమేరాజు
విక్రమ క్రమరూఢి నాక్రమించె

తే. నతఁడు తగు బద్దివోల్పట్టణాభిధాన
మాతృనామైక లక్ష్మాంబికాతటాక
వేంకటేశ ప్రతిష్ఠాది వివిధ సుకృత
శాలి, తిరువెంగళక్షమా పాలమౌళి. 1

సీ. నేత్రయుగ్మము మూసి నిర్జీవులైనట్ల
యుర్వి సాగిలఁబడి యున్నవారు
వెన్నంటి సుడిసిన వికృతాననములచే
వెఱచి మ్రొక్కుచుఁబూరిఁ గఱచువారు,
దోపిచ్చికు ళ్లూరిదోవలు గానక
దెసమొలచేఁ జెడి తిర్గువారు
తల క్రొవ్విదామర్ల ధర్మందు తమయిండ్ల
పట్టార్చునని తెగి తిట్టువారు

తే. బట్టఁబడువారు, గాయాలఁబడినవారు,
మెడలు పడువారు, ప్రాణముల్ విడుచువారు
నైరి (వైరులు) మట్లికుమారనంత
విభునియెలగోలు మూకచే విఱిగినపుడు. 2

---

1. యతి భంగము,

చ. పదరి, కుమారనంత! రణ
భార్గవ! నిన్నెదిరించు మాత్ర కన్
చెదరి తళుక్కునం జికిలి
చేసిన తావక ఖడ్గరాజమున్
కదనములోన దర్పణము
గాఁదల పోసిరా? కాకయుండినన్
మదవదరాతి కోటులకు
మాటకుఁ బండ్లిగిలించ నేటికిన్. 3

సీ. బిరుదు శత్రులమేనఁ బెట్టు సొమ్ములె కాని
పెట్టరునీ వద్ది భట్టివారు
హెచ్చువీరుల దోచి తెచ్చుకోకలె కాని
కట్టరు నీవద్ది కటికవారు
ప్రత్యర్థి యర్థియై పడమిచ్చిననుగాని
యందఱు నీవద్ది యడదవారు
మదువైరి చర్మంబు పొదుగు సిద్దెలె కాని
పట్టరు నీవద్ది పంజువారు

ఔర! నీయంత ఘనుని దిగంతరములఁ
గొలిచి బ్రతుకని మన్నీలు కూళలహహ!
సమరనిశ్శంక! మట్టిలిశాసనాంక!
లలిత గుణసాంద్ర! తిరువెంగ ళక్షితీంద్ర! 4

సీ. సురుమాయు బిరుదు భాసురలీల నీకిచ్చె
రాయలు నీపరాక్రమము మెచ్చి,
కనకతప్పెట హెచ్చుగన కనీకిచ్చెను
పట్టభద్రుఢ! భవద్బలము పొగడి
మలహరివైరి సీమలు హరించు మటంచు
సెలవిచ్చి నీకిచ్చె విలసితముగ
మీనాంక మఖిల భూమినాంకమిడె నీకు
గెలిచి వచ్చిననాఁడె కృపనొసంగె

తే. మఱియుఁ దానెక్కు తేజీల మత్తకరుల
నిచ్చి కట్టాణి ముత్యాల కుచ్చులొసఁగెఁ
బసపు పావడఁ గర్ణాటపతి యొసంగె
లక్షణోపేంద్ర! తిరువెంగ ళక్షితీంద్ర! 5



సీ. [2]విజరాజ మదసామ జేంద్రుల గడిదాటి
రానీరు నీదు వీరధ్వజంబు
ఉదయాద్రి తురగాద్రి మొదలైన గిరులను
వేటాడు నీడాలు విక్రమమున
సింహాసనంబెక్కి బెలఁగి రాయలచేతఁ
గొన్నది పూజ నీకులపతాక
కొలువని పాటిల గూబెలదొరలను
మేతగా కూయు నీకేతనంబు

తే. విజయసింహంబు గనుక నీ భుజబలంబు
రాయమన్నీలు సన్నుతుల్ సేయతువారు
మట్లకులభోజ! బాపురే! మగలరాజ!
లక్షణోపేంద్ర తిరువేంగ ళక్షితీంద్ర! 6

సీ. చక్కఁగా నఱుకవా! చొక్కనాథుఁడెఱుంగ
మీఱివైరుల నెల్లలూరికాడ,
కొట్టవా! దామెన గొర్లగా పోలితో
రణభూమిఁబోతు కొండ్రాయనికిని,
జెండవా! పొత్తపినుండి పారఁగబాఱు
చుండు వైరుల నీరుకొండ లెక్క
కొండూరి మాలలమ్మకును బ్రీతిగాఁదర్మి
కొట్టించవా! తలల్ గుట్టలగను

అహహ! గుఱ్ఱాలు గొడుగులు నందలములు
విడిచి పాఱంగఁ దరుమవా వెంటనంటి
సమరనిశ్శంక! మట్లలి శాసనాంక
భాగ్యములకెల్ల కోనభూపాలునెల్ల! 7

సీ. సాధించితివి మహోశ్చర్యంబుగాను సం
గ్రామదుర్జయ శత్రుభూములెల్లఁ,
జేసితి దానముల్ భూసురప్రతతుల
కారూఢ దారిద్ర్య హతముకాఁగ,

---

2. యతిధభంగము

సమకూర్చితివి శేషశైల భర్తకు మహో
 కైంకర్య విధులు లోకములు పొగడఁ,
బ్రబలించితివి దేవభవన భూముల ఘన
 ప్రాకార గోపుర భవన సమితిఁ

తే. జెలఁగి సత్కవివరులెల్ల సీమదొరల
కింత గలిగినఁజెప్పఁదురంతచేసి,
నిజము వర్ణింప శక్యమె నీప్రతాప
మహిమధర్మంబు! మట్లికుమారనంత! 8

సీ. ప్రకటించి వేంకటపతిదేవరాయలు
 ఘనతమించిన రాజవనుచుఁ బొగడి,
మదము నేనుంగులు మంచి తేజీలును
 బొందైన నవరత్న భూషణములు
సింహడాలును బస్సు జిగిమించి పావళ్లుఁ
 గనక తప్పెటలు బంగారు నేజ
మత్స్య టెక్కెము వీరమలహరి మొదలైన
 బిరుదులు నీకిచ్చెఁబెంపుసేయ

తే. మెలఁగినాఁడవు మన్నీలు మెచ్చఁగాను
మతిహిత సతర్ల(?) ధౌరేయ మట్లిరాయ
కలిగె నీనాట హైవరగండ బిరుదు!
లక్షణోపేంద్ర! తిరువెంగళక్షితీంద్ర! 9

సీ. దురములో రావిళ్ల దొరలను దెగదీర్చ
 నవలీలగామట్లనంత నృపతి
కందనోలను రాయకార్యంబు లీడేర్చ
 విజయుఁడౌ మట్లి తిర్వెంగళుండు
తత తులాభారాదిదాన సంధానుండు
 నరయ మట్లి కుమార నంత శౌరి,
మార్కొన్న శూరులమస్తకంబులు ద్రుంచె
 మట్లిరాజయ్య తా మహిమచేతఁ



తే. బరగ నందఱి మీఱి సౌభాగ్యములను
గరిమనమరంగఁ దేజుచేఁ గరితురంగ
భూషణంబులు తగనంది పొల్పుమీఱి
మట్లి వెంకటరామ భూమండలుండు. 10

కొమార అనంతరాజు:-

క. బసవనబోయఁడె బసవఁడు,
బసవనిపైకెక్కినట్టి భవుఁడవు నీవే,
కసవైరి వెలమలందఱు,
రసికాగ్రణి! మట్లనంత! రణహనుమంతా! 11

క. బసవన బోయఁడె వెలమలఁ
గసిబిసిగా నఱకినట్టి కండలు నెగయన్
బిసబిస వడిసెను గద్దలు
రసికాగ్రణి! మట్లనంత! రణహనుమంతా! 12

సీ. కలకడ పట్టణ క్రమదక్షణాశీల (?)
 గుండ్లూరు సంగ్రహ కుంతవిభవ!
వేమువెల్లీపుర విజయథాటీధుర్య!
 యనిమెలపాల గర్వరివిదార!
చెప్పలి శాత్రవసేనా విభంజన!
 తంగెడపల్లి సాధన సమగ్ర!
..............................

 ..............................

తే. మాధవర వప్రసంహార! మహితతేజ!
శెట్టి వెలిసాల సాధన సిద్ధ శౌర్య!
యుదయగిరిదుర్గ నృపభయదుగ్ర...త్ర!
మహితమహికాంత! మట్లికుమారనంత! 13

సీ. ఏరాజుముత్తాత ధారుణిఁ గైకొనె
 ధీరుఁడై తనదు కటారిమొనను,

ఏరాజు తాత దుర్వారదోర్బల శక్తి
వసుధలో రావిల్లవారి గెలిచె,
ఏరాజుఁగన్నయ్య శూరుఁడై నడచెను
ధారుణీస్థలి దునేదార్లమీఁద,
ఏరాజు తనకెందు నెదురు లేకేలెను
గువలయంబున రాచకులమునెల్ల

తే. అనుచు నీభట్లు దిక్కుల వినుతి సేయ
నున్నమన్నీలు రాజులు నిన్నుఁగొలువ (గొలిచి)
నీకు శరణని ప్రాణముల్ నిలుపుకొనిరి
మట్లి తిరువేంగళేంద్రు కొమారనంత! 14



# సేతుపతి సంస్థానం కైఫీయతు

## రామనాథపురం సేతుపతి సంస్థానమువారు రాజ్యపాలన చేసిన పూర్వోత్తరము

పూర్వం చక్రవర్తుల దినములలో ఈ రామేశ్వరం సేతు రేవు అయినషువంటి దాన్ని యెన్నటికిన్ని కావలి కాచుకుని ఉండేటట్టుగా, అక్కడ కాపురస్థులుగా ఉండబడ్డషువంటి వారల్లో యేడుగురిని కావలి కాచేటందుకు నిర్ణయించి వుంచివుండెను. ఆ చొప్పుననే వాండ్లు అనేక కాలాలలు పారంపర్యంగా కావలి కాస్తూ వుండేదినములలో కొంచం దినాలకుముందర, యీ యేడుగురిలో వకడు జయతుంగదేవుని యొక్క పుత్రుడైన జడైకదేవుడు అయిన వొడయాన్ సేతుపతి అనేవాడు శాలివాహన శకాబ్దంబులు 1527కి కిరస్తు శకాబ్దం. 1606 సంవత్సరం మధురమండలానకు రాజుగా ఉండబడ్డషువంటి కర్నాటకస్థులయిన కర్తలు మహారాజశ్రీ తిరుమల నాయనివారి వద్దకిపోయి, అందరికిన్ని పెద్దగావుండి యీరామనాథపురం రాజ్యాన్ని యేలేటట్టుగా సకల అధికారాలు తీసుకుని సకల బహుమానం పొందివచ్చెను. ఆ చొప్పుననే ఆయన దొరతనానకు లోపడి కడమ ఆరుగురున్ను కావలి కాచేవాండ్లున్ను, ఆదేశం కాపులు సకల జనులున్ను అణిగి నడుచుకొనిరి. యీ ప్రకారం పదిహేడు సంవత్సరములు రాజ్యంచేశి చనిపోయిరి.

యీ రాజ్యంచేశిన వొడయాన్ పల్లెవాడు సేతుపతికి నలుగురు కొడుకులు, ఒక కుమార్తె వుండెను. ఈ నలుగురు కొడుకులలో జ్యేష్ఠపుత్రుడు అయిన కుట్టన్ అనేవాడు సేతుపతికి శాలివాహన శకాబ్దంబులు 1544కి, కిరస్తు 1623 సంవత్సరం పట్టం కట్టుకుని పద్నాలుగు సంవత్సరాలలు దొరతనం చేశి సంతతి లేక చనిపోయెను. యితనికి వెనక యితని తమ్ముడయిన దశవాయిన సేతుపతి శాలివాహభ శకాబ్దంబులు 1558 సం॥కి కిరస్తు 1673 సంవత్సరం పట్టం కట్టుకుని, కొంచం దినాలలో యితని తమ్ముడయిన తంబుపెత్తన నాయడు అనేవాడు యీయన(తో) విరోధం చేసుకొని, మధురదొర అయినషువంటి తిరుమల

నాయనివారి వద్దకు పోయి, తాను దొరతనం చేశేటట్టుగా తనపేరటికి వుత్తర్వు తీసుకొని, ఫౌజునున్ను కూడా తీసుకొని, తన అన్న అయినటువంటి దళవాయి సేతుపతిని ఖయిదు చేయించి, త్వరగానె అతన్ని మధురకు పంపించి, మూడు సంవత్సరములు తానే యేకచ్ఛత్రాధిప తిగా రాజ్యం దొరతనం చేశెను.

ఆవల కయిదుగా వున్న దళవాయి సేతుపతి మీద మహారాజు రాజశ్రీ మధుర తిరుమలనాయని వారికి దయవచ్చి, తిరుగా శాలివాహన శకాబ్దం 1561కి జాతి సం|| 1640 సంవత్సరంలో దళవాయి సేతుపతికే పట్టం కట్టించి, తొమ్మిది సంవత్సరములు యీప్రకారం రాజ్యం యేలి చనిపాయను. యితని తమ్ముడు అయిన పెద్దణ నాయడి చేతులార అతనికి వుత్తరక్రియలు నడిపించి, చనిపోయిన దళవాయి సేతుపతికి పుత్రులు లేనందుచాత అతనియొక్క తోడపుట్టిన ఆమెకు ముగ్గురు కొడుకులు ధనుష్కోటి దేవుడు, రఘునాథదేవుడు, ఆదినారాయణ దేవుడు. యీమూడు పేళ్లు కలిగినవారు మధురమండలాధి పతియైన కర్తలువద్దికి పోయి శాలివాహన శక వరుషంబులు 1570కి కిరస్తు సం|| 1649 సంవత్సరం యీ ముగ్గురున్ను పట్టం కట్టుకుని వచ్చి, మూడుపాళ్లుగా రాజ్యం పంచుకుని పది సంవత్సరములు వీర్లు ముగ్గురు రాజ్యభారం చేస్తూవుండగా, పెద్దవాడున్ను, కడపటివాడున్ను చనిపోయినందున, నడిమి అయిన రఘునాథదేవుడు అనే ఆయన వారిరెండు భాగాలున్నూ వకటిగా చేర్చి, సకలమున్ను తాముగా యిరువైఆరు సంవత్సరములు యేకాధ్వర్యముగా రాజ్యభారం చేశిరి. ఆయనకు వెనుక ఆయన కొమాళ్లు యిద్దరు రాజసూర్య దేవుడు అనిన్నీ, ఆధీనదేవుడు అనిన్నీ, పెద్ద కొమారుడైన రాజసూర్యదే వుడు అనే ఆయన శాలివాహన శకాబ్దంబులు 1606కి, కిరస్తు 1685 సంవత్సరం పట్టం కట్టుకుని ఆరెనెలలు రాజ్యంయేలి చనిపాయెను. యితనితమ్ముడు అయిన ఆధీనదేవుడున్నూ పట్టం కట్టుకుని మూడునెలలు రాజ్యంచేశి చనిపోయను. వీర్లు యిద్దరున్నూ పుత్రసంతతి లేనివారు అయినందువల్లనున్ను, వీరి సహోదరీలు ఆడంగులకు పుత్రసంతానం లేనందువల్ల వీరిరాజ్యానికి దొరతనానికి యోగ్యమైన మనుష్యులు లేక తిరుగ యీ మరవార కులం అయిన బందుజనములున్ను, ఆ శీమ కాపులున్ను సంస్థానంలో వుండపడిన కార్యగాండ్లున్ను, చేరి, రఘునాథ దేవుడయిన ముసలివాడు సేతుపతికి శాలివాహన శకంబులు 1607కి



కిరస్తు 1686 సంవత్సరం పట్టం కట్టి 37 సంవత్సరాలు అతను రాజ్యం చేశి చనిపాయను. అతని కొమారుడు అయిన వాణిశంకరదేవుడు అతనియొక్క తల్లి మంచి మరవార కులంలో పుట్టిన చిన్నదికాదు గనుక, ఆమె కొమారుడు వాణిశంకరదేవునికి దొరతనం కాకపాయను. గనుక కిందట రఘునాథ దేవుడనిన్నీ, ముసలి అయిన సేతుపతి అనే ఆయన అనిన్ని చెప్పబడిన వారికి తోడబుట్టిన యీమెకుమారుడు విజయ రఘునాథ సేతుపతి అనే ఆయనకు శాలివాహన శకాబ్దంబులు 1644కి, కిరస్తు 1723 సంవత్సరంలో పట్టం కట్టుకొని 15 సంవత్సరాలు రాజ్యంయేలి సంతతిలేక చనిపాయను. అతనియొక్క అక్కకొడుకు తండ్ర తడుత్తవడు అనేవాడికి పట్టం కట్టేరి. అతను 4 నెలలు రాజ్యం చేస్తూవుండగా, తల్లి వంశం తక్కువజాతిగా ఉండినందున, యితను పట్టానికి యోగ్యతగా ఉండదు అనిన్ని, దొరతనానికి యోగ్యుడు కాదనిన్ని బంధువులలో వెలిగా వుండబడిన, పైన చెప్పబడిన భవానీశంకరదేవు తంజావూరికి పోయి, ఆ రాజుయొక్క దయ సంపాదించుకుని, బహుజనాన్ని కూర్చుకొనివచ్చి తండ్రదేవు అనే ఆయనను ఖయిదు చేశి, వధియించి తానుగా అయిదు సంవత్సరములు రాజ్యం యేలుకుని వస్తూవుండగా, శివగంగ పాళెగాడిమీద దండు కూర్చుకొని అతనితో యుద్ధం చేశేటప్పుడు ఆ పాళెయగాడికి(తో)డు అయినవాడు నాలుగుకోటలు వుడయాదదేవు అనేవాడు తప్పించుకుని తంజావూరు పోయిచేరెను. భవానీశంకరదేవుని వల్ల వధించబడిన తండ్రదేవుని యొక్క బంధువులయిన కట్టదేవు అనే ఆయన యిందుకు కిందటనే తంజావూరి రాజువద్ద కాచుకొని వుండెను. ఆయనతో కూడా శివగంగ పాళెగాడు అయిన నాలుకోట్టయ వుడయాదదే వున్ను అతనితో చేరి రాజుభేటీ చేసుకున్నంతలో వారి దయనిండా సంపాదించుకుని మాట్లాడినంతలో, వారి మద్దత్తువల్ల రాణువ కూర్చుకొని వచ్చి, భవానీశంకరదేవుని తోశివేశి, అతని దొరతనాన్ని శాలివాహన శకంబులు 1650కి కిరస్తు 1709 సంవత్సరం కట్టదేవు అయిన ముత్తు రఘునాథ సేతుపతికి రామనాథపురం దొరతనం పట్టం కట్టించి, యింతమాత్రం పనికి శివగంగపాళెగారు అయిన నాలుకోట్ట వొడయారదే వున్ను కూడావుండి ప్రయాసపడి నిరువాకం చేశినందువల్ల, కట్టయదేవు అతనియందున నిండా విశ్వాసం పుట్టి తనయొక్క రామనాథపురం శీమను అయిదు పాళ్లుచేసి అందులో రెండుపాళ్లు శీమను అతనికి ఆ చంద్రార్కముగా శిలా శాసనముగా అనుభవించేటట్టుగా శాసనము వేయించి యిచ్చెను.

కడమ మూడు పాళ్ల రాజ్యమున్ను కట్టదేవు అయిన ముత్తి రఘునాథ సేతుపతి ఆరు సంవత్సరములు దొరతనముచేశి, చనిపాయెను. ఆయన అక్కపురుషుడు రక్కదేవరు అనే ఆయన శాలివాహన శకంబులు 1669 కిరస్తు 1748 సంవత్సరం పట్టం కట్టుకుని కాపులకు రాజీగా దొరతనంలో నడవనందువల్ల అతన్ని తోశిపెట్టి శెల్లదేవరు అయిన విజయరఘునాథ సేతుపతికి శా. 1670కి కిరస్తు 1749 సంవత్సరం రాజ్యంయేలి 13 సంవత్సరములు రాజ్యంచేశి చనిపాయను. ఆయనకు దొరతనానికి యోగ్యమయిన సంతతి లేదు. యిటీవల పైన చెప్పబడినవారి యొక్క అక్క ముత్తు తిరువాయి నాచ్చియారు అనబడిన ఆడ కూతురు శా.శ. 1683కి కిరస్తు 1763 సంవత్సరం మొదలు రాజ్యాధికారం చేస్తూ వచ్చెను. యిట్లా ఆరు సంవత్సరములు అధికారం నడుస్తూ రాగా, ఆరిక్కాడు (ఆర్కాడు) నబాబు అయిన మముదల్లీఖాను సాయబు బహ్ దరువారు దొరతనంగా రామనాథపురం శీమను కట్టుకుని కిందటి దొరతనంగా వుండబడిన ఆడకూతురు ముత్తు తిరువాయి నాచ్చియారు ఆమెను సహ్ కుటుంబ సమేతముగా పారాలో వేయించి చిరుత్తరపురంలో కొంచపోయి కయిదు చేయించి వుంచి 12 సంవత్సరములు వుండెను. ఆ ఖయిదులో వుండగానే ముత్తు తిరువాయి నాచ్చియారు అనబడిన ఆడకూతురు చనిపాయను. అటువల శాలివాహన శకాబ్దంబులు 1701కి కిరస్తు 1780 సంవత్సరం చెన్నపట్నంలో వుండబడిన యింగిరీజు గవునరు వారి వుత్తర్వుమీద ఆరిక్కాటి నబాబు మమదల్లీఖాన్ సాయబువారు పైన చెప్పబడిన ముత్తు తిరువాయి నాచ్చియారు కొమార్తె అయిన మంగళేశ్వర నాచ్చియారునున్ను, కొమారుడయిన ముత్తు రామలింగ శేతుపతినిన్ని రామనాథపురం శీమదొరతనం చెయ్యడానికి పంపించినపిమ్మట, వీరు యిద్దరున్ను రాజ్యాధికారం చేస్తూ వచ్చిరి. యిట్లారాజ్యం చేస్తూ వచ్చి 15 సంవత్సరంలో ముద్దురామలింగ శేతుపతి దుష్టనడత వల్ల యింగిరీజు గవునరు మెంటువారు అతణ్ణి ఖయిదు చేయించి, రామనాథపురం విడిచి తిరుచిరపురంలో ఖయిదులో వేయించి, అతనియొక్క అక్కఅయిన మంగళేశ్వర నాచ్చియారు అనబడిన ఆడకూతురికి శాలివాహన శకంబులు 1716కి కిరస్తు 1795 సంవత్సరంలో పట్టం కట్టి యిదివరకు ఆమెయొక్క అధికారమే నడస్తూ వస్తున్నది.



# ఏళుమలె పాళ్యపట్టు తిరువెంగడనాథ స్వామిగుడి పద్ధావతులు

ధగాపురి పట్నం కిల్లాకు, గుడిదరవాజాకు దక్షిణపు మూడో కొత్తలం పాళ్యపట్టుయిలాకా, యేమంటేను, పూర్వములో యేళుమల సమీపములో త్రిముఖగిరి అనే పర్వతములో శ్రీమన్నారాయణమూర్తి అవతార సిద్ధిగా వెయ్యివన్నె బంగారు ఛాయగా వుండగల తేజిపైని యెక్కి విజయంచేశి వున్నందున, ఆ పర్వతానికి కుదిరమలె అని పేరు కలిగెను. ఆలాగు వుండే దినములలో, మధురలో రాజాంగం చేసే ఉగ్రమ పాండ్యునిపైని చోళరాజు సైన్య సమేతముగా వచ్చి యుద్ధం చేశేటప్పటికి, అందుకు నిర్వహింపలేక ఉగ్రమపాండ్యుడు భయపడి, ఆ కుదిరెమలై అనే పర్వతం జార్వునకు వచ్చి అచ్చట గుర్రాన్ని కట్టుకుని కొన్నదినములు వుండేటప్పటికి, శ్రీమన్నారాయణమూర్తి అయిన యీశ్వరప్పెరుమాళు ఆ పాండ్యునికి ప్రత్యక్షమై భయపడవద్దని అభయ(హ)స్త మిచ్చి, వారి శత్రువులు ఫలాయనమై పోగలదిగ అనుగ్రహించినారు. అప్పుడు ఆ పర్వతంపైని దేవాలయం కలుగచేశి, స్వామిని ప్రతిష్ఠచేశి, పూజ శాయవలెనని యెంచేటప్పటికి, స్వామి ప్రత్యక్షముగా వచ్చి, యీ ఘోరమైన అరణ్యములో దేవాలయం కట్టించ వలశినది లేదు. మేము యీ గిరి జార్వున భూమిలో అవతారం చేస్తున్నారం గనుక, నీవు అచ్చట వచ్చి, పూజశేయుము అని అప్పణ యిచ్చినారు. ఆ ప్రకారానికె స్వామి భూమిలో అవతారం చేసినారు. ఉగ్రమ పాండ్యుడున్ను స్వామిని పూజచేశి, యిటుగర్ల చేత గుడి కట్టించి, ఆ మూర్తికి తిరువెంగడనాథ స్వామి అని నామమునువుంచి, వుత్సవ విగ్రహములున్ను చేయించి పూజ జరిగిస్తూ వచ్చినాడు.

ఆపైని కొన్ని దినాలుకు మీదట యేళుమల పాళ్యం జమీందారి అయిన యెర్ర చిన్నమ నాయని వంశములో అయిదో పట్టమైన యెర్రకాము బొమ్మనాయుడు ఆ స్థళానికి యిటుగర్లచేత గొప్పగా కట్టించి, నిత్యపూజ

నడువగలదిగ చేయించినారు. అందుకు కొంత దినాలకు పిమ్మట 14 పట్టం కుప్పణనాయడు యిటు గర్లచేత వుండిన గుడివిప్పించి, రాళ్లపనిగా గర్భగృహం అర్ధమంటపం, మహామంటపం, గరుడునిగుడి యింతాన్ను కట్టించి, ధ్వజస్తంభమున్ను కలుగచేశి, బావి తవ్వించి, స్వామికి నిత్యం పూజ నడువగలదిగ తన పాళ్య పట్టుకింద వుండి చెరువుమళ్లలో మావు వకటికి సంవత్సరానికి యిద్దుం వడ్లు యిస్తూ రాగలదిగ చేయించి, యిప్ప చెట్లు పెట్టించి, గుడికి దానం చేశినారు. ఆపైని 15 పట్టం నల్లతాడు నాయని దినముల్లో వ్యాపార్లు తీసుకుని పోయి, పెరికలకు పెరికె 1కి వీసం కాసులు రుసుము కలుగ చేశి యిచ్చినారు.

తరువాత 17 పట్టం కామయనాయడు స్వామివిమాన మున్ను, ఆరు స్తంభాలమంటపం, వంటశాల, నాలుగుస్తంభాల మంటపం యింతాన్ను కట్టించి దేవాలయానికి ముందుగా వఖ గుంటాన్ను తవ్వించి, అందుకు రాళ్ల పనిగా సౌపానములు కట్టించి, గుడిబావికి రాళ్లు కట్టించి, గుడిచుట్టున్ను టెంకాయచెట్లు, నిమ్మచెట్లు పెట్టించి గుడికి దానంచేశి స్వామికి పూజ నడువగలందులకు పెరుమాళుపట్టి అనే గ్రామం కలుగచేశి, వాటిని గుడికి దానం చేశినారు. మరిన్ని కొంతజనం నెలలు *ఉంబళములు విడిచి యిచ్చి నిత్యం పూజ నడుస్తా వున్నది.

**సదరహి పాళ్యపట్టు యిలాకా మాసాంతం**
**సుబ్రహ్మణ్యస్థలం పద్ధావతులు**

పూర్వములో అగస్త్య మహామునులు కైలాసములో నుంచిన్నీ దక్షిణ ప్రాంత్యమునకు విచ్చేశి, చతుర్ముఖ పర్వతమునకు సమీపముగా వుండి తపస్సు చేశేటప్పటికి, వారికమండలములోని నీరు చెమర్చి ఆ నీరు వఖనది ప్రవాహముగా యేళుమలకు దక్షిణ పార్శ్వం వచ్చినది. ఆ నదికి కమండలనది అని పేరాయను. అందుకు కొంత కాలానికి మీదట యెర్ర చిన్నమనాయని వంశములో 15 పట్టం, నల్లతాదునాయని దినముల్లో దక్షిణం కళుకుమల సుబ్రహ్మణ్యస్వామి స్థలానికి మా సాంతానికి యీ ప్రాంత్యముల్లో వుండగల జనములు నెలనెలకు స్వామిదర్శనానికి పోతూవస్తూ వుండేటప్పటికి భక్తజనార్థముగా స్వామి *కమండలనది సమీపములో

* ఉంబళము = మాన్యము



స్వయంభుగా లింగస్వరూపముగా ఉద్భవించి, యీలాగున ఉద్భవించినారం అని అప్పుడు యేళుమల పాళ్యపట్టు దొరతనం చేశి 15 పట్టం నల్లతాదునాయని స్వప్నములో వుత్తర్వు యిచ్చినారు.

అప్పుడు సదరహి నల్లతాదునాయడు రాళ్లపనిగా స్వామికి గర్భగృహమున్ను, అర్ధమంటపం ఇంతయు కట్టించి, ముందుగా మయూరవాహనం వుండే మంటపం కట్టించి, తోపులు పెట్టించి, నిత్యం పూజకు కొంత మిట్టపంట భూమిన్ని, పల్లం వరిపంట వేర్వేశ్వరన్ కుళమనే చెరువున్ను విడిచియిచ్చి, ఆ మార్గములో వచ్చే వ్యాపార్ల పెరికె వకటికి పరకరూక మాన్యం కలుగచేశి యిచ్చి నిత్యపూజ నడువగలదిగ చేయించి, నెలనెలకు మాసాంత ఉత్సవమునకు నడుచు కుంటూ రాగలదిగ వేయించినారు. అది మొదలు పట్టి యీసరికి పూజ నైవేద్యం నడుస్తూ వున్నది.

మూల గ్రంథాంతమున ఇట్లున్నది: (Mark. rol. 85, fol. 52b,)

"The Kifyeth of yellore pallaputu.
Gentoo charactor of Language.

Rs. 5 Nov: 1804

# రామనాథపురం యిలాకా దేవస్థానాల కైఫీయతులు

### రామనాథపురం యిలాకా దేవస్థానం తిరువుత్తర కోశమంగ పద్ధావతులు స్థానీకులు వ్రాయించినది.

యీస్థలం బహుపురాతనముగా వుండతగినది. పురాణ శిద్ధముగా స్థలపురాణం వ్రాశియిచ్చి వుండేదాన్ని చూచుకొనేటందువల్ల సకలమున్నూ తెలియవచ్చును. మునుపు నడిచిన సంగతులు మేము విన్నవి యేమంటె:

యీస్థళానికి సప్త ప్రాకారములు వుండి జీర్ణముగా పోయినవని విని వున్నాము. గుడి గర్భగృహం. అర్ధమండపం, అంతరాళ మంటపం, మహామంటపం వరకు పురాతనపు పనిగా వున్నవి. స్వామిగుడి ఆరుకాళ్ల పీఠమున్నూ చుట్టూ ప్రాకారమున్నూ తిరుమాళి వోమంటపమున్నూ చుట్టూ ప్రాకారమున్నూ కట్టించినది తిరుమల శేతుపతి నాత్తదేవుడు. రగునాథ భూపాలమంటపమున్నూ, గంగానమ్మ మంటపమున్ను, విజయరఘునాథ భూపాలునికి మంటపమున్ను కట్టించి, అమ్మవారిగుడి గర్భగృహం, అర్ధమంటపమున్ను, ఆదిగంగ, అగ్ని తీర్థమున్ను జీర్ణోద్ధారణముగా విప్పి కట్టించినారు. హిరణ్య గర్భయాగమందు విజయరఘునాథ శేతుపతి పెద్ద గుడి కౌన మండపమున్నూ బైలు మండపమున్నూ అమ్మవారి గుడి కల్యాణమంటపమున్నూ కట్టించి, పంగయిప్పూంబునల్ అనే పుష్కరిణిన్ని జీర్ణోద్ధారణముగా కట్టించినది కుమారముద్దు విజయరఘునాథ శేతుపతి. అమ్మవారి గుడి తిరునడమాళిగె మంటపం కట్టించినది ఆదినారాయణత్తేవుడు. తపస్సు మంటపమున్ను, తూర్పు బయలు మంటపమున్నూ కట్టించినది ముద్దు విజయరఘునాథ సేతుపతి. సభాపతి గుడిముందటి మండపం కట్టించినది ముద్దు తిరువాయినాచ్చారు. పెద్దగుడి సప్తద్వార గోపురమున్నూ, పంచద్వార గోపురమున్నూ, అమ్మవారి గుడి గోపుర



మున్నూ కట్టించినది ముద్దు రామలింగ విజయరఘునాథ శేతుపతి. యేడోనాటి వుత్సవ మంటపమున్నూ, అగ్ని తీర్థంచుట్టూ ప్రాకారమున్ను కట్టించినది మంగళేశ్వరి నాంచారువారు.

యీ స్థళమునకు గ్రామభూములు నడుస్తూ వచ్చేది. గ్రామపెరీస్థు: పురాతనముగా నడుస్తూ వచ్చేది. తిరువుత్తర కోశమంగమల్లల్, ఆలంగుళం, పనెయడందల్, తిరువెలిపనెక్కుల్. యీ గ్రామములతో చేరిన మడకుళి యందలి గ్రామములున్నూ పురాతనముగా నడస్తూ వస్తూవున్నవి. కాడనెరిస్న్ని దానితో చేరిన మడకుళియెందలున్నూ, పాలయారెందలున్నూ హిరణ్య గర్భయాజి, ముద్దు విజయ రఘునాథ శేతుపతివారు విడిచియిచ్చి నడస్తూవస్తున్నది. నల్లిరుక్కై అనే గ్రామమున్నూ దానితో చేరిన మడకులియెందలున్నూ కుమార ముద్దు విజయరఘునాథ శేతుపతిగారే విడిచియిచ్చినది. పోగుటూ(లూ)రు సగమున్నూ విడిచి యిచ్చినది ముద్దు విజయరఘునాథ శేతుపతి. నోనేరి, పుదుశూళం యీ గ్రామములు విడిచియిచ్చినది ముద్దు తిరువాయి నాంచారువారు. ధర్మాసన గ్రామముల్లో గుడిరూకలు యిచ్చి రొఖ్ఖ క్రయానికి తీసి గ్రామములు మంగళేశ్వరి, విత్తానల్లూరు యివి నడుస్తూ వున్నవి.

# రామనాథపురం యిలాకా నైనారుగుడి పద్ధావతులు

**సద్యస్థలం స్థానీకులు వ్రాశియిచ్చినది.**

నాగనాథ స్వామికి పూర్వం చక్రవర్తులు విడిచియిచ్చిన గ్రామములు :

పరాక్రమ పాంఢ్యునివరకు రాజాంగం చేశిన రాజులు విడిచియిచ్చిన గ్రామములకు బలముగా శాసనములు యిచ్చిరి. పరాక్రమ పాంఢ్యునివరకు నడస్తూ వచ్చెను. అప్పుడు శాసనములు జీర్ణముగా పోయినందువల్ల తనకు వెనకటి కాలం పాతశాసనములు శోధింపతగిన బుద్ధివంతులు లేరు అనిన్ని, తనకు వెనకటికాలం రాజాంగం చేశేరాజులు ధర్మాన్ని పురోవృద్ధిగా నడిపించవలెను అనిన్ని తెలియగలదిగా స్వామి సన్నిధానములో మహా మంటపద్వారమునకు దక్షిణపు తట్టు గోడలో శిలాలిఖితం చేశి వున్నారు. యీ శిలాశాసన లిఖితం చేయబడిన గ్రామములు :

వల్లంగ్రామం, శిరుకుడి గ్రామం, పల్లవరాయ నెందలు, పుదుక్కుళం, వాణయవల్లం, మెలెందలు, నాగనాథ సముద్రం యీ యేడు గ్రామములున్నూ తాళయతిక్కోట ముల్లాదినముల్లో విడిచి యిచ్చినది.

1. తువార్ గ్రామం. యీ గ్రామం శశివర్ణ ముద్దు వడుగనాథ దొర విడిచియిచ్చినది.

2. తువార్ పీతాంబర నెందలు గ్రామం. యీ గ్రామం ముద్దురామలింగ శేతుపతి దినముల్లో విడిచియిచ్చినది.

3. శిన్నానేక్కుళం.

4. నాగలింగ పురం. యీ గ్రామం కట్ట కట్టదేవుని దినముల్లో విడిచి యిచ్చినది.

5. వాగక్కుళం యెందుల.



**అంతు గ్రామములు 12**

యీ ధర్మములు మునుపువుండిన రాజులు నడిపించిన ప్రకారానికి యిప్పుడున్నూ శాశ్వత్తుగా నడుస్తూ వస్తున్నది.

**శివగంగ పాళ్యప్పట్టు యిలాకా పుష్పవనం కాశీస్థలం పద్ధావతులు.**

స్వయంభుస్థలం. స్వామివిమానం, సూర్యవిమానం, గర్భగృహం, అర్ధమంటపం, యివి దేవతానిర్మితం. తరువాత అళకియ పాండ్యుడు కట్టించినది మహామంటపం, ఆరుకాళ్లపీఠం, వుత్సవ విగ్రహస్థాన మంటపం, మొదటి ప్రాకారం, రెండో ప్రాకారం, స్వామిగుడి గోపురం, అమ్మవారి గుడివిమానం, గర్భగృహం, అర్ధమంటపం, మహామంటపం, ఆరుకాళ్ల పీఠం చుట్టూ ప్రాకారం యింతాన్ను కట్టించినారు.

తర్వాత మధుర సుందరేశ్వర స్వామివారి 36 లీలరసవాద వుత్సవమునకు స్వామి పుష్పవన కాశీకి వేంచేపుచేశిమునుపటికి పొన్నన యారు అనే దేవదాసి అన్నదాన మంటపం కట్టించినది. అప్పుడు తిరుమల నాయనివారు పొన్ననయారు మంటపం కట్టించినారు. తర్వాత శాలివాహన శకాబ్దములు 1526 శోభకృతు సంవత్సరం పుష్పవనకాశీలో దీపాల గ్రామములో వుండగల పూవారడప్పుడు, పచ్చ అడప్పుడు (వీరు) అమ్మవారి గుడిగోపురం కట్టించినారు. రాయలవారి దినముల్లో రాయలవారు రాయగోపురానికి ఆరంభం చేశి, అవి కొదన పనిగా నిలిచివున్నవి. స్థలం ముద్ర, మడందె భాగపండారం, స్వామిగుడి నర్తనమంటపం కట్టించినాడు.

తర్వాత శాలివాహన శకాబ్దములు 1653కి సరిఅయిన నళసంవత్సరం ఫాల్గుణమాసమందు రామయ్య అనేవారు సభాపతి సన్నిధానమందున ఆరుకాళ్ల పీఠం కట్టించినాడు. తర్వాత శాలివాహన శకాబ్దములు 1670కి భవసంవత్సరం పుష్యమాస మందలి స్థలకరణం పూరణ లింగంపిళ్ల స్వామిగుడి ధ్వజస్తంభం, క్రింద మంటపం కట్టించినారు. మరిన్ని అమ్మవారిగుడి మొదటి ప్రాకారం కట్టించినారు. మణికర్ణిక తీర్థ సోపానములు, పుష్పవనకాశిలో వుండే అంబిలేశ్వర మూర్తిపిళ్ల కట్టించినాడు. సదరహి పిళ్లతండ్రి మణికర్ణిక తీర్థంగట్టున స్వామి తైలాభ్యంగన వుత్సవమంటపం కట్టించినాడు. తర్వాత తిరుక్కణత్తేవడు వుత్సవ

విగ్రహస్వామి సన్నిది ముందట మంటపం కట్టించినారు శివగంగేశ శివప్పెరియ ఒడయాత్తేవుని దినముల్లో అతను యీ స్థళంలో వుండే మంటపాదులు జీర్ణోద్ధారణ చేశే కొరకై కొత్తంగుళం అనే గ్రామం విడిచినారు. కిఫాయతులో అమ్మవారిగుడికి వర్ణమంటపమున్ను, స్వామి గుడి మొదటి ప్రాకారమున్ను, స్థళం సమీపంలో[1] వేగవతినది పొర్లి రాకుండా ఆనకట్టి కట్టించినారు. శాలివాహన శకాబ్దంబులు 1704కి దుందుభి సంవత్సరమందు విజయ రఘునాథ గౌరివల్లభప్పెరియ ఒడయాత్తేవడు వేగవతీ సోపానములు కట్టించినాడు.

సదరహి దేవస్థానానికి పూర్వం మొదలుపట్టి ఆయారాజులు విడిచియిచ్చిన గ్రామములకు ఫెరస్తు.

**అళకియపాండ్యుడు విడిచినది :**

పుష్పవనకాశి చెరువునీరు పారి పండే మళ్లలో మూడు భాగములలో సదరహి దేవస్థానానికి నడిచేభాగం. యిందులో చేరిన కొరప్పళ్లగ్రామం, పనయనెందలు, అపయనెందలు తుత్తిక్కుళం - ఇవి అయిదు.

**మహేంద్రపాండ్యుడు విడిచినది :**

మడప్పురం, కన్నియారెందలు, మంజనక్కుడి, ఒడ్డనెందలు, తప్పాళియెందలు, తెళియెందలు, సోమాళియెందలు, విల్వరాయనెందలు, కణక్కన్‌కుడి, ప్పానెందలు, పెత్తానెందలు, వినాయకనెందలు, కువనాచ్చియెందెలు, మొత్తం గ్రామము 13.

**శెరపాండ్యుడు విడిచిన గ్రామములు 23**

నొచ్చియెందలు, శెంజారు, వెంగిట్టికుళం, శాదురవెళ్లం, మానం గొండాన్, వెలంగుళం, కరుంబావూరు, కీళమాత్తూరు, శిత్తళూరు, వాటిలోకువ పాప్పాన్‌కుళం, అత్తికుళం వాటిలోకువకు శర్వకుళం, పళ్లక్కుళం, పాప్పాకుడి, శడంగి, కురుంగుళం, కన్నారిప్పు, పడమాత్తూరు, యిలందక్కుళం, మేలమాత్తూరు, పూవంది, ఓడకుళం, యేనాది అంతు గ్రామములు 23.

**పరాక్రమ పాండ్యుడు విడిచినది 9**

రాగ్యం చెరువు నీరు పారి పండే మళ్లలో వక మడవపాశనం.

---

1. వచ్చే వేగవతీనది హంగెట్ట యెత్తరాకనె రాతి అణ కట్టించినారు - అని మూలము.



మణావెట్టి పెత్తానెందలు, కందువారెందుల., వాలియారెందలు, పరయన్‌కుళం, వన్నెక్కట్టె, శెల్లప్పనెందలు, విల్లియారెందలు, మాకాళియెందలు, నణక్కనెందలు, అంతు గ్రామములు 9.

**కులోత్తుంగ పాండ్యుడు విడిచిన గ్రామములు 40.**

కొత్తంగుళం, మెలయెందలు, నళ్లనెందలు, ఆలంగుళం, యెడుత్తొరెందలు, కీళైచ్చొరిక్కుళం, ముదువందిడలు, పీక్కుళం, అచ్చంగుళం, కురుందక్కుళం, తాళిక్కుళం, పిచ్చపిళ్లయెందలు, వేలంపెట్టై, పెరమానెందలు, నడుంవెట్టి పూంబిడారు, తిరుయంబలం, వలయంగుళం, రాక్కన్‌కుళం, పుళియంగుళం, తిజమానెందలు, పాప్పాన్‌కుళం, ముళ్లియెందలు, కారెయెందలు, మరకతవల్లి, మేలైచ్చొరిక్కుళం, పణక్కనెందలు, ఆనెక్కుళం, శమ్మట్టియెందలు, పత్తుప్పట్టి, వెలంగుళం, శంగంగుళం, కరుశల్కుళం, నెదుంగుళం, వెప్పంగుళం, కురువైక్కుడి, తవత్తానెందలు, కొంబెరియెందలు, యెదిరి శరిచ్చాన్, కరుంగాలక్కుడి, అంతు మొత్తం గ్రామములు 40.

**వరగుణ పాండ్యుడు విడిచిన గ్రామములు 34**

అవరంగుళం, కీళెచ్చెంగుళం, శూరంగుళం, కళత్తూరు, పిళ్లయార్‌కుళం, మేలెచ్చెంగుళం, వణ్ణాన్‌కుళం, నాల్వేదంగళ్, కీళమరువంగుళం, కీవరశంకుళ,, తంబిక్కివరినెందం, పుళియంగుళం, శోణయారెందలు, కీళక్కల్లం గుళం, ముక్కుడి, యెరుమైక్కుళం, పూలాంగుళం, అరశక్కుళం, మణక్కుళం, కల్కుళం, వుడకుళం, మేలిమరుదంగుళం, మిన్నియారెందలు, ముడిచ్చినెందలు, కాంజరంగుళం, మెలక్కల్లంగుళం, వదుకంగుళం, పాప్పాన్‌కుళం, కల్లుమడై, అవియూరు, కుందుకుళం, కానత్తియెందలు, పుదుక్కుళం, విళక్కినెందలు. అంతు గ్రామములు 34.

**124 యివి స్వామివారికి విడిచిన గ్రామములు.**

యివిగాక కానూరిలో ఒరుచ్చింగైమడవ పాశనం మళ్లు. పిరమనూరిలో అయిదు మావులనేలలు. సదరహి పుష్పవనకాశీ కసుబాలో బాజారంపన్ను, గానగలవారి పన్ను, కల్లుచేశేవారిపన్ను, చిల్లర అంగళ్లపన్ను, తుంగ గుత్తకిఫాయతు, మామిడిచెట్లు, చింతచెట్లు, టెంకాయ చెట్లు, కసుబాసుంకం మహసూళ్లు. యింతాను పాండ్యుల దినాలు మొదలుపట్టి కర్నాటకస్తుల రాజాంగంలోనున్ను శేతుపతివారి అధికారములోనున్ను నడుస్తూ వచ్చెను.

తరువాత వుడయాత్తేవుని దినములలో యేర్పరచిన ప్రథమపట్టి ప్రకారం యిప్పుడు నడుస్తూవచ్చినది. పుష్పవనకాశీ గ్రామం చెరువునీరు పారిపండే మళ్లల్లో కలిగిన వుంబళములు :

మడప్పురం, మంజళ్‌కుడి, పిళ్లయారుకుళం, శూరంగుళం, పిళ్లయారెందలు, శోణయారెందలు, పుళియంగుళం, ముడిచ్చనెందలు, కొత్తంగుళం, కరువైక్కుడి, నెడుంగుళం, నయినాపేట, యిరుక్కమడై, తప్పాళియెందలు, ఆవరంగుళం, కళత్తూరు, మరుందంగుళం, శెంగుళం, మల్లాకోట; తంబిక్కిల్లానెందలు, కాంజిరంగుళం, మరకతవల్లి, శంగంగుళములో భాగం, తిరువంబలం, పిరమనూరిలో 5మావులనేలలు. యీ కిఫాయతునది.. పూజా ఉత్సవాదులలు యావత్తూ నడుస్తూ వస్తునన్నది.



# శూరక్కుడి చొక్కనాథ స్వామిగుడి యొక్క పూర్వ స్థలపురాణం

పూర్వమందు దేవేంద్రుడు వృత్రాసురుడితో యుద్ధం చేశినందుచే తను, ఆ వృత్రాసురుణ్ణి సంహారం చేశినందున ఆ బ్రహ్మత్యదోషం దేవేంద్రుణ్ణి చుట్టుకుని మిక్కిలిన్ని వుపద్రవం చేశినందున, ఆయన వృత్రహసత్య భయంవల్లను భూలోకంలో వుండే సకలమైన శివాలయములు, విష్ణు ఆలయములు దర్శనం చేసుకుంటూ, యేవిధం యీవుపద్రవం తీరబోతున్నదని విచారించి, ఆ క్షణమే మధురకు వచ్చి, అక్కడ స్వర్ణ పుష్కరిణిలో స్నానంచేశి, మీనాక్షి సుందరేశ్వరుల దర్శనం చేశినందున, ఆ బ్రహ్మత్యదోషం నివారణమాయను. అప్పుడు దేవేంద్రుడు మిక్కిలి సంతోషంతో కూడుకుని మీనాక్షి సుందరేశ్వరులను మిక్కిలిస్తోత్రం చేశి, నాటిదినం మొదలుకుని సంవత్సరానికి వకనాడు చిత్రాపౌర్ణమి చైత్రమాసమందు వస్తున్నది గనుక, ఆ దినం మీనాక్షిసుందరేశ్వరులను నీమముగా పూజ చేసుకుంటూ వుండెను. యీ ప్రకారం వుండేటప్పుడు వకకాల విశేషమందు మీనాక్షి సుందరేశ్వరులను పూజ శాయవలెనని వస్తూవుండగా, సూరక్కుడి దగ్గిరనుంచి వచ్చేటప్పుడు చిత్రాపౌర్ణమి వచ్చెను. అప్పుడు సుందరేశ్వరుడు వక పంచాంగం, బ్రాహ్మడువలెనె వచ్చి, దేవేంద్రుడితో, నేటిదినం చిత్రాపౌర్ణమి అని యెరుకచేసెను. అప్పుడు ఇంద్రుడు నిండాను విచారంతోడను నియమం తప్పిపాయనని విచారపడుతూ వుండగా, ఆ పంచాంగం బ్రాహ్మణ్ణి కానకపాయను. అంతట యేమో బుద్ధికి మోసం వచ్చెను. పంచాంగం బ్రాహ్మణుడు అబద్ధం చెప్పినాడో! ఆయననున్నూ కానమే! అని ఆ తావుననే వుండుకుని మిక్కిలి యోచన చేస్తూ వుండగా, మీనాక్షీ సుందరేశ్వరులు వృషభారూఢులై దేవేంద్రునికి యెదురుగా పోయి ప్రత్యక్షంగా దర్శనం యిచ్చినందున, ఆయనగారు వేచి, ప్రదక్షిణ నమస్కారములు చేశి ముకుళితహస్తుడై నిలుచునేటప్పటికి సుందరేశ్వరుడు చెప్పినమాట :

నేనే నీ భక్తిని శోధింపవలెనని పంచాంగం బ్రాహ్మడివలె వేషం వేసుకుని వచ్చి, యింతకు ముందుగా, నీకు పంచాంగం చెప్పిపోయినదని చెప్పెను. కాబట్టి యీస్థానమందు మమ్మున ప్రతిష్ఠచేశి పూజశాయమని పలకరించెను. అప్పుడు దేవేంద్రుడు విశ్వకర్మను రప్పించి, మీనాక్షీ సుందరేశ్వరులకు ఆలయం కలుగజేశి, ప్రతిష్ఠచేశి, పూజచేశి, గర్భగృహం మొదలయినవి కట్టించి, దేవాలయముకు కావలశిన దరోబస్తు పనులున్నూ కలుగజేశి, ప్రతిదినం పూజానైవేద్యం నడిచేటట్టుగా కట్టడయేర్పరచి, లింగానికి సుందరేశ్వరుడు అనిన్ని, అమ్మవారికి మీనాక్షి అనిన్ని నామధేయం కలగజేశి, తాను అమరావతి పట్నానికి పోయిచేరెను. తిరుగానున్న కొన్ని కాలాలకు వెనక దక్షప్రజాపతి యాగము చేశెను. అప్పుడు సాంబమూర్తికి వినాగా తక్కిన దేవతలకు అందరికి భాగం యిచ్చెను. అప్పుడు పరమేశ్వరుడికి నిండా కోపం కలిగెను. కాబట్టి ఆ కోపంలోనుంచి వీరభద్రావతారముగా దక్షప్రజాపతి యజ్ఞశాలలో వచ్చి, సమస్త దేవతలనున్నూ దండన చేశేటప్పుడు సూర్యుణ్ణి నిండా దండించి, నీవు తేజస్సు లేకపోదువుగాక! అని శాపం యిచ్చెను. అప్పుడు సూర్య భగవంతుడు, పరమేవ్వరుడికి అపరాథం చేస్తిమి గనుక, మనకు యిటువంటి దండన శాపమున్ను వచ్చెనని మనస్సులో యెంచుకొని, భూలోకానకు వచ్చి, పరమేశ్వరుడి దయకావలెనని శివస్థలాలు అన్నిన్ని దర్శనం చేశివస్తూవుండగా, శూరక్కుడి మార్గంగా వచ్చినందున, యీస్థళములో నున్ను శివదర్శనం చేసుకోవలెనని, మహా దైన్యముతో కూడాను పరమేశ్వరుడియొక్క గుడికి పోయి, సాంబమూర్తిని స్తోత్రం చేశేటప్పుడు, సుందరేశ్వరుడికి నిండా దయకలిగి, ఆకాశవాణిగా యీస్థళములో 12 సంవత్సరములు వాసంచేశి సాంబమూర్తిని పూజ చేస్తూవుండుము. నీకు యప్పటివలెనే శాపముతీరి, తేజస్సుతో కూడా నీలోకమునకు పోయి చేరి, సుఖముగా వుండుమని ఆకాశవాణి రూపముగా పలకరించెను. అప్పుడు సూర్యుడు నిండా సంతోషం కలిగినవాడై, ఆ సుందరేశ్వరుడికి ఆజ్ఞేయభాగమందు వక బాణపాతానికి వక తీర్థం కలగచేశి, ఆ తీర్థాన్ని కొంచువచ్చి ప్రతిదినం సుందరేశ్వరుడికి అభిషేకం చేశి, పూజానైవేద్య మున్నూ, చేశివేశి, తిరుగా ఆతీర్థం గట్టునపోయిన తపస్సు చేసుకుంటూ వుండెను.

అట్లా వుండేటప్పుడు 12వ సంవత్సరం చైత్రమాసం, చిత్రాపౌర్ణమి



నాడు సుందరేశ్వరుడికి దయవచ్చి, వృషభ వాహనారూఢుడై తీర్థం గట్టుయందు తపస్సు చేస్తూ వుండే సూర్యుడికి ముందు ప్రదక్షిణముగా వచ్చి, సూర్యుణ్ణి చూచి, నీ యొక్క తపస్సుచేతనున్నూ, భక్తిచేతనున్నూ చాలా సంతోషమాయను. నీకు కావలశిన వరాన్ని అడుగుము అని పలకరించెను. అప్పుడు సూర్యుడు చాలా సంతోషంతో పరమేశ్వరుణ్ణి చూచి, నాకు వీరభద్రస్వామి యిచ్చిన శాపం తీరవలెనని యెన్నటికిన్ని మిమ్మున గూర్చి యీ ప్రకారం దర్శనం చేస్తూవుండవలెనని పలకరించెను.

అప్పుడు సుందరేశ్వరుడు సూర్యుణ్ణి చూచి, నీవు అధికారివి కాబట్టి, నీలోకానికి పోయి అధికారం చేసుకుంటూ వుండుము. నీకు వీరభద్రస్వామివల్ల కలిగిన శాపం తీరిపోయినదినము చిత్రాపౌర్ణమి గనుక, ఆదినమందు విర్తరించి దీపాలు యీశ్వరుడి గుడిలో యవరు పెట్టుతున్నారో వారికి కైలాసం కలుగునని సాంబమూర్తి శలవిచ్చినవారై తిరిగి సూర్యునితో చెప్పినమాట:

నీవు ప్రతిసంవత్సరం చిత్రాపౌర్ణమినాడు యీ స్థళంలోకి రావలశినది. నీకు యీ తీర్థపుగట్టున నందివాహనారూఢుడనై పార్వతి సమేతంగా దర్శనం యిస్తాను. మరిన్ని నీవు తపస్సు చేశిన ప్రదేశమునకు సూర్యాశ్రమమనిన్నీ, అక్కడి తీర్థమునకు సూర్య తీర్థమనిన్నీ వరం యిచ్చి యీశ్వరుడు అంతర్థానమాయను. అప్పుడు సూర్యుడు యప్పటివలెనే తేజస్సుతో కూడా కూడుకుని ఆ దినమున్నూ సుందరేశ్వరుడికి పూజ నమస్కారములు చేశి, తన సూర్యలోకానికి పోయి చేరెను.

నాటిదినం మొదలుకుని ప్రతిసంవత్సరం చైత్రమాసములో వచ్చే చిత్రాపౌర్ణమినాడు సూర్యుడు, లోగడ తపస్సుచేశిన సూర్యాశ్రమానికి వచ్చి, సూర్యతీర్థములో (స్నానం) చేశి, సుందరేశ్వరుణ్ణి గూర్చి పూజచేస్తున్నాడనిన్నీ, ఆయన వృషభవాహనారూఢుడై పార్వతి సమేతంగా దర్శనం యిస్తున్నాడనిన్ని వాడుక కలిగినది.

అప్పటినుంచి యీ తీర్థానకు వుత్తరపు మూలలో సూర్య పుష్కరిణి అని తెలుగుభాషలోనున్ను, సూర్యనారాయణ ప్పొయిగై అనిన్ని, శూరక్కుడి అనిన్ని అరవంలో నామధేయం కలిగినది. తిరుగా బహుదినాలకు పిమ్మట ఆ స్థళం అరణ్యాక్రాంతమై పోయినప్పుడు, మధురలో సుందరపాండ్యుడు అనే వక పాండ్యరాజు రాజ్యపరిపాలన

చేస్తూ వచ్చినాడు. అప్పట్లో ఆ అరణ్యమును ఛేదించి, మృగములయొక్క వుపద్రవము లేకుండా చక్కపరిచి, మధురలో వుండే మీనాక్షి సుందరేశ్వరులకు మిక్కిలి భక్తుడైనషువంటిన్ని, పరాక్రమశాలి అయినషువంటిన్ని సుందరవిలాసుడు అనే పేరుగల వక సరదారుడు వుండెను. ఆ సర్దారుణ్ణి రాజైన సుందరపాండ్యుడు పిలిపించి, నీవు పోయి, సూర్యాశ్రమం, సూర్య తీర్థములయందు వాసంచేశి, అక్కడి మృగభయమున్ను, చోరభయమున్ను నివారణం చేశి వుండవలశినదని చెప్పి, ఆయనగారి విచారణ కింద కొంత శీమ విడిచియిచ్చి పంపించెను. అప్పుడు ఆ సుందరవిలాసుడు తన సైన్యాన్ని కూడా పిలుచుకుని మీనాక్షి సుందరేశ్వరులకు యెరుక చేసుకుని, యీ తావుకు పాండ్యుడు యిచ్చిన శీమను యేలుకుని, మృగ వుపద్రవములున్నూ, చోరభయమున్నూ అణచి వుండెను. అప్పుడు ఆ సుందర విలాసుడనే వాడు సుందరేవ్వరుడి యందు చాలా భక్తితోడను మధురకు పోయి మీనాక్షి సుందరేవ్వరులను ప్రతిదినం దర్శనం చేసుకుని వచ్చిన పిమ్మట భోజనం చేశేదిగాని, దర్శనాత్పూర్వం భోజనం చేయవలసినది లేదని నిష్కర్ష చేసుకుని వుండెను. దిన ప్రతిదినమున్ను యీ ప్రకారం వుండేటప్పుడు కొన్ని కాలాలకు వెనక వకనాడు సుందరేశ్వరుడు యీ సుందర విలాసుడనేవాడి స్వప్నంలో వక ముసలివాడివలెనే వచ్చి, నేను యీ వనంలో దేవేంద్రుడికి దర్శనం యిచ్చే నిమిత్తముగా వచ్చి లింగరూపముగా వున్నానుగదా! అట్లా వుండగా నీవు దిన ప్రతిదినమున్నూ మధురకు వచ్చి తిరుగులాడ వలశిన కార్యమేమున్నది? యీ వనం బైలుచేశి, నాగుడి జీర్ణముగా పోయినది గనుక, అది వయినముగా కట్టించి, నిత్యం పూజ నడిచేటట్టుగా చేశి, నాదర్శనం చేసుకుంటూ రమ్మని స్వామివారు పలుకరించెను. తక్షణమే సుందర విలాసుడు నిదురమేలుకొని ప్రాతఃకాలమందు అడివి అంతా శోధించేటప్పటికి, సుందరేశ్వరుడి లింగం, మీనాక్షి శిలావిగ్రహం యీరెండున్నూ కనుపడ్డవి గనుక యీ యిద్దరిన్నీ దర్శనం చేసుకుని, అడివి ఆద్యంతమున్నూ కొట్టించి, పట్నం కలుగచేశి, గర్భగృహం మొదలయిన మంటపాదులు కట్టించి, గోపుర ప్రాకారాదులు సకలమున్ను కలగజేశి, వీథులు విస్తీర్ణంగా వుండేలాగున యేర్పరచి, గ్రామములు భూములు నిష్కర్షచేశి, యెల్లరాయి వేశియిచ్చి, స్తోత్రవిలాసమున్నూ, నిత్యపూజానున్నూ నడిచేటట్టుగా దిట్టంచేశి, నాటిదినం మొదలుకుని యిక్కడనే స్వామిదర్శనం చేసుకుంటూ వచ్చెను.



## శూరక్కుడి మీనాక్షి సుందరేశ్వర స్వామివారి లీలలు

పురాతనం శిలాశాసన ప్రకారం కొచ్చవడయన్ మారత్రిభువన చక్రవర్తులు శ్రీ సుందర పాండ్యత్తేవరు యేలి అయిదో..... మౌళిలో సుందరవిలాసుడు అనే రాజుకు అరవంలో తిరుమేని యళగియనయినారు విశాలయత్తేవరకు పలకరించిన ధర్మం నెయిమండాన్ శూరక్కుడి చొక్కనాథ స్వామికి దేవస్థానముగా విడిచియిచ్చినది. యిల ఆదంగుడిన్ని యిలవూరు లోకువలో అరణప్పట్టి కాంజరంగుడి, వెట్టకుడి త్రిశూల స్థాపనం చేశి పూర్వమందు లీలలు విడిచినది.

శ్రీవెంకట పతిరాయలు రాజ్యపరిపాలన చేశి నడుపగలప్పటికి శాలివాహన శకాబ్దం 1543. దీనికి వెనక దుర్మతి సంవత్సరం వైయాశినెల తే10ది గురువారంన్ను తృతీయాన్ను కూడిన శుభదినమందు అచ్యుతప్ప విశాలయత్తేవరు యిచ్చినది కల్లంజి పట్టి అనే గ్రామం. శాలివాహన శకాబ్దాః 1548.. దీనికి వెనకను ప్రభవసంవత్సర వైయాశినెల 9తేది నాడు మతిచ్చ విశాలయత్తేవరు రథం కలగజేశి పెట్టి తాను పూర్వము స్వామి లీలార్థముగా గ్రామం విడిచి వయిచ్చినది తిరువెలంగుడి గ్రామములోను కడప్పవనం యెందలు వూరు నాలుగు యెల్లప్రకారం గ్రామం నులుక్కనెందలు గ్రామం, తిరుత్తలి యెందలు, నాగశూందయెందలు, శెలలూనెందలు, మరుప్పంపట్టి యెందలు, పడయినిప్పటి శూలుంద గ్రామం వెళిని గ్రామం, వొయ్యక్కొండాను భూమిలో అళదయెందలు, కానాట్టి కాడయెత్తాను యెందలు, రావత్తముండానం పట్టి గ్రామం, నేమానాట్లో నేర్పుగ పట్టిలో శంగర వయలు యెందలు, కయమశెయి యెందలు ఆద్యంతం పూర్వం గ్రామం యెందలు వగలో విడిపించిన యెందలు 16. యిందుకు యిప్పుడు నడిచే గ్రామములు: ఆత్తం గుడిగ్రామం వగైరా 10 గ్రామములు శ్రీ మీనాక్షి సుందరేశ్వరులకు సర్వమాన్యముగా నడుస్తూ వున్నవి.

# చిదంబరస్థళ మహోత్మ్యం కైఫీయతు

పూర్వం యీ చిదంబరక్షేత్రమందు, కృతయుగాంత్య మందు తిల్లవనంగా వుండబడ్డఘువంటి వనం కలదు. ఆ వనమందు వక సరస్సున్ను, వకశివలింగమున్ను కాంచనమయంగా వుండే గృహమున్నూ వుండెను. అప్పుడు వ్యాఘ్రపాదులు అనే మహాఋషి పరమేశ్వరునియొక్క నృత్యదర్శనం చాయవలెనని యీ స్థళమందు వుండే శివగంగలో స్నానం చేసుకుంటూ, ఆ లింగానకు పూజ చేసుకుంటూ, యీగృహానకు పశ్చిమ భాగమందు వక వృక్షం కింద తబుసు చేసుకుంటూ వుండెను. యిట్లావుండగా, ఆదిశేషు అయిన పతంజలి భగవానులు విష్ణువుకు శయ్యారూపముగా వుండగా, వకనాటి సమయమందు ఆ విష్ణువు బళువుగా వుండెను. అప్పుడు స్వామిని యీ ఆదిశేషు అయిన పతంజలి భగవానులు, స్వామీ! నేటిదినం మీదేహం విశేష బళువుగా తోచినది యేమి కారణమని అడిగినందున, స్వామి చెప్పినది; ఓయి శేషా! దారుకావనందు పరమేశ్వరుని నృత్యం దర్శనం చూస్తూవుంటిని. గనుక ధ్యానారూఢుడుగా వున్నందువల్ల నీకు బళువుగా కనిపించినది అని చెప్పెను. ఆ మాటలు విని స్వామీ! నాకు నృత్యదర్శనం లేకపాయనే! అని చాలా వ్యసనంతో ఆదిశేషుడు విష్ణువుతో చెప్పుకున్నందున, స్వామివారు శలవిచ్చిన మాటలు:

నీవున్నూ కైలాసానకు పోయి పరమేశ్వరుణ్ణి కూర్చి తబుసు చేస్తూవున్నట్టైతే, ఆయనగారు నీయందు కరుణించి, నీకు నృత్యదర్శనం కలగచేసునని మహావిష్ణువు చెప్పినందున, ఆదిశేషావతారమైన పతంజలి భగవానులు కైలాసానికి పోయి పరమేశ్వరుణ్ణి గూర్చి వెయ్యి సంవత్సరములు తబుసు చేశినందున, యీశ్వరుడు ప్రత్యక్షమై, నీకు యేమి కావలెనని అడిగినందున, స్వామీ! మీయొక్క నృత్యదర్శనం చేయవలెను. యితరాపేక్ష లేదని చెప్పినందున, అందుకు పరమేశ్వరుడు సంతోషించి, ఓయీ శేషా! నాయొక్క భక్తుడు వ్యాఘ్రపాదులు అనే మహాఋషి మాయొక్క నృత్యదర్శనార్థమై చిదంబరక్షేత్రమందు తపస్సు చేస్తూ వున్నాడు. నీవున్నూ ఆయనతో కూడా తపస్సు చేస్తూవుండు. నేను గురుపుష్యయోగం కూడిన దినమందు ఆ చిదంబర క్షేత్రానకు వచ్చి మీకు యిద్దరికి నృత్య దర్శనం



యిస్తున్నానని చెప్పిన పరమేశ్వరుని యొక్క అనుగ్రహాన్ని తీసుకుని, పతంజలి భగవానులున్ను యీ చిదంబర క్షేత్రానకు వచ్చి, వ్యాఘ్రపాద మహాఋషితో కూడా తపస్సు చేస్తూ వుండెను.

కొన్ని దినాలపిమ్మట గురుపుష్య యోగం కూడిన దినమందు పరమేశ్వరుడు సకలమైన దేవతలతోటట్టు కూడా యి చిదంబర క్షేత్రానకు బయలుదేరి వచ్చి మూలస్థానేశ్వరుని గుహకు దక్షిణ భాగమందు స్వర్ణమయంగా వుండే గుహయందు నృత్యం చేస్తూ వుండే పరమేశ్వరుణ్ణి యీ పతంజలి భగవానులున్నూ, వ్యాఘ్రపాద మహాఋషిన్ని యిద్దరు దర్శనం చేశిరి. అటు తరువాత లోకోపకారార్థంగా స్వామీ! మీరు సమస్తమైన జనులకున్ను ముక్తి యిచ్చేకొరకై యీ రూపముతోనె యీ క్షేత్రమందు వాసంగా వుండవలశినదని వ్యాఘ్రపాదులు, పతంజలి భగవానులు వీరిద్దరు అడుక్కున్నందున, పరమేశ్వరుడు మిక్కిలి సంతోషంగా చెప్పినది యేమంటె:

నాయొక్క కళలు యీ క్షేత్రమందు వాసంచేశేటట్టుగా వరమిస్తున్నా నని చెప్పి, అంతర్థానులై పాయను. అప్పటినుంచిన్ని పరమేశ్వరుడు సమస్తజనులకున్ను దర్శనమాత్రం చేత ముక్తి యిస్తూ, యిక్కడనే స్వామివారు నిలిచినారని పురాణ ప్రశిద్ధం. అంతట శ్రీ మహావిష్ణువున్ను పరమేశ్వరుడితో, స్వామీ! నేను యీ క్షేత్రపరిపాలన చేసుకుంటూ, మీయొక్క నృత్యదర్శనం చేస్తూ యీస్థళమందే వుంటానని చెప్పినందున, పరమేశ్వరుడున్నూ అంగీకరించెను. అప్పుడు వ్యాఘ్రపాద మహామునిన్ని, పతంజలి నగవానులున్నూ వీరిద్దరున్ను శివగంగలో స్నానంచేశి, మూలస్థాన లింగదర్శనమున్నూ పరమేశ్వరుడియొక్క నృత్యదర్శనమున్నూ, శ్రీ మహావిష్ణువుయొక్క దర్శనమున్నూ చేసుకుంటూ, యీ తిల్లవనమందు బహుకాలం సంచరిస్తూ వుండగా, కొన్నిదినాల పిమ్మట ఆ భూమి యేలే రాజుకు సింహవర్మ అనే కుమారుడు సింహరూపముగా ప్రథమ పుత్రుడు కలిగెను. మరికొన్ని దినములకు మరివక కుమారదున్నూ కలిగెను. కొన్ని దినాలకు ఆదేశపురాజు గతించినందున, తాను జ్యేష్ఠకుమారుడు అయినప్పటికి, తనకు సింహరూపము కలిగివున్నందున రాజ్యార్హత లేదనియెంచి, తనతమ్ముడికి పట్టాభిషేకం చేశి, రాజ్యాన్ని అతనివశం చేశి తాను అరణ్యముల్లో సంచరిస్తూ వుండి కాంచీపురానికి వచ్చి చేరెను.

అక్కడ శ్రీ యేకాంబ్రేశ్వరుడు వక మామిడి చెట్టుకింద వుండగా దర్శన, చేశి, అక్కడ వుండగానే వక బోయవాడు కండ్లపడెను. అప్పుడు వాణ్ణి చూచి, యీవనమందు యేమి ఆశ్చర్యములు వున్నవో, అవి నాకు తెలియచెయ్య వలశినదని అడిగినందున, ఆ బోయవాడు కాంచీపురం మొదలుకుని యీ చిదంబర క్షేత్రంవరకు యేక వనంగా వుండ దండకారణ్యంలో బైలుదేరివచ్చి యీ చిదంబర క్షేత్రానకు వచ్చినందుల, యీ క్షేత్రమందు వుండే గుహలున్నూ, సరస్సులున్నూ, స్వామియొక్క నృత్యప్రదేశములున్నూ, యీ తపస్సు చేశే అందరు రుషులనున్నూ చూచి మిక్కిలి సంతోషించి నంతలో, యీ బోయవాడు సింహవర్మతో మనవి చేశెనుగదా, స్వామీ యీ అరణ్యమందు దక్షిణంగా బహుదూరంలో రెండు గుహలు వున్నవి. అందుకు వుత్తరం వక సరస్సు వున్నది. ఆ సరస్సుకు దక్షిణనాగమందు వక శివలింగమున్నూ, ఆ లింగానికి దక్షిణభాగమందు స్వర్ణకాంచనమయంగా వుండే వక గుహయున్నూ అక్కడికి పశ్చిమభాగమందు వ్యాఘ్రరూపముగా వుండే వక ఋషిన్ని, ఆయనకు పశ్చిమభాగమందు సర్పరూపముగా వుండే వక ఋషీన్నీ తపస్సు చేస్తూవున్నారు. అని బోయవాడు చెప్పినమాటలు విని, ఆ సింహవర్మ అనే క్షత్రియుడు యీ చిదంబరక్షేత్రానికి వచ్చి, అక్కడనుంచి వ్యాఘ్రపాదులు, పతంజలి భగవానుల సన్నిధానానికి వచ్చి, ప్రదక్షిణ నమస్కారములు చేశినంతలో, వారు యిద్దరున్నూ యీ రాజును చూచి, వారి జ్ఞాన దృష్టిచేతను యితని వల్ల కావలశిన పనులు ఆద్యంతమున్ను మనస్సున తెలుసుకున్నవార్లై, ఆ సింహవర్మ అనే రాజును కూడా పిలుచుకుని సరస్సుగా వుండబడిన శివగంగలోనికి వచ్చి, ఆ రాజును స్నానం చేయించిరి. ఆ శివగంగలో స్నానం చేశిన మాత్రంచేతనే సింహ రూపంగా వుండే దేహంపోయి స్వర్ణమయంగా వుండే దేహం కలిగినందున, ఆయనకు హిరణ్యవర్మ అనే నామధేయాన్ని యేర్పరిచి, ఆయనకు మూలస్థానేశ్వరుడి దర్శనం చేయించి, కాంచనమయంగా వుండే గుహలో సభాపతి దర్శనాన్ని చేయించి, తమ యొక్క ఆశ్రమానికి పిలుచుకుని పోయి, కందమూల ఫలాదులచేతను రాజుకు ఆతిథ్యాన్నిచేశి, తమతో కూడ వుంచుకొని వాసం చేస్తూ వుండిరి.

మరికొన్ని దినములకు తర్వాత యీ సింహవర్మ తమ్ముడు రాజరికం చేస్తూ యీ సమాచారం విని యీ క్షేత్రానకు వచ్చి, అన్నకు ప్రదక్షిణ



నమస్కారములు చేశి, దేశంలోకి వచ్చి పట్టణం కట్టుకుని రాజ్యభారం చెయ్యవలశినదని మనవి చేశినందున, ఆ హిరణ్యవర్మ తనకు రాజ్యం నిమిత్తం లేదు. మీరే రాజ్యాన్ని పరిపాలన చేస్తూ, ఆ రాజ్యంలో వచ్చే ద్రవ్యంలో నాలుగులో వకభాగం నాకు పంపించవలశినది. నేను శివకైంకర్యం చేసుకుంటూ యీ క్షేత్రమందు వాసం చేస్తున్నానని చెప్పినందున, అదే ప్రకారం జరిగిస్తున్నానని ఆ హిరణ్యవర్మ తమ్ముడు చెప్పినవాడై తనరాజ్యముకు పోయి, తాను పట్టం కట్టుకున దినం మొదలుకుని తన దేశంలో కనుబడి అయ్యే ద్రవ్యంలో నాలుగోభాగం అన్నగారైన హిరణ్యవర్మకు పంపిస్తూ వచ్చెను. యీ ద్రవ్యంచేతను ఆరాజు యీ చిదంబర క్షేత్రంలో అనేక గోపురాలున్నూ, పట్టణ ప్రాకారాదులున్నూ, మంటపములున్నూ, ఆలయములున్నూ కట్టించి, ప్రతి సంవత్సరం ఆ సభాపతికి ఆరు వుత్సవములు జరిగిస్తూ సుఖంగా యీ క్షేత్రమందు వాసం చేస్తూవుండెను.

**పుణ్యతీర్థాల వివరం:**

పతంజలి నగవానులు స్నానం చేస్తూ వుండిన తీర్థంలో నుంచి, పతంజలి శేషశాయి రూపంలో నాగలోకాన్నించి వచ్చెను. తిరిగి ఆ తీర్థంలో నుంచె బైలువెళ్లెను గనుక, దానికి నాగతీర్థం అని పేరు కలిగినది. వ్యాఘ్రపాదులవారు స్నానం చేశినది పతంజలి తీర్థం (?) అని నామధేయం కలిగెను.

# ఆయక్కుడి పాళయప్పట్టు కైఫీయతు

మహారాజశ్రీ కర్నల్ కాలిన్ మక్కింజి సాహేబు దొరగారి హుజూరికి, కోయంబుత్తూరు జిల్లా తిండికల్ వగైరా, తాలూకా ఆయక్కుడి పాళయప్పట్టు జమీన్దార్ కుమార కొండమనాయడు మిక్కిలి వినయముతో సలాము చేశి వ్రాసుకున్న విన్నపము యేమంటే:

నా పూర్వీకులకు యీ పాళయపట్టు కలిగినందుకు వంశావళి వివరమైన యాదాస్తు.

పూర్వం నా పూర్వీకులైన పెరియ ఓబళ కొండమనాయడుగారు శాలివాహన శకం 1321కి విక్రమ సంవత్సరమందు డిల్లి పాచ్చాయి సంస్థానములో కొన్ని ఫౌజులకు యజమానుడై సరదారుగా వుండినప్పుడు మరాట దేశపురాజు మీద పేష్కస్తి రూకల నిమిత్యం యుద్ధానకు పంపినప్పుడు, అదేప్రకారం వారిమీద దండు యెత్తుకొనిపోయి, యుద్ధంచేశి, జయించి, వారిని చెయిపట్టుగా పెట్టుచున్నయెడల వారు సమాధానపడి సదరహి పేష్కస్తిరూకలు యావత్తున్ను యిచ్చి, బహు మరియాద చేశి పంపించినందున, అదే ప్రకారం తిరిగివచ్చి, డిల్లి హజరుతు ఫాదుషహ వద్ద, నడిచిన వృత్తాంతం యావత్తు చెప్పగా, ఫాదుషహ్ వారు బహు సంతోషపడి, ఉభయచామరం, శ్వేతచ్ఛత్రం, శ్వేతాశ్వం మొదలయిన బహుమానమున్ను యిచ్చి నిండా సన్మానించినారు.

యిట్లావుండగా, వకదినమందు సదరహి ఫాదుషహ్ గారు మేము వుండే వీథిలో విలాసముగా సవారీ వస్తూవున్నప్పుడు మా బావమరిదిగారి యింటివాకిటి ముందుర వున్న చిన్నదాన్ని చూచి యిచ్ఛయించి, దేవిడికిపోయి, సింహాసనంవద్ద కావలిగా వుండే మా బావమరిదిని పిలిచి, సదరహి మీయింటి చిన్నదాన్ని మనకు వివాహం చేశి యివ్వవలెనని అడిగినయెడల, మాలో అటువంటి వాడిక లేదని చెప్పేటప్పుడు, ఫాదుషహ గారికి నిండా కోపంవచ్చి, రేపటిదినంలోగా వివాహం చేయించి పెట్టకపోయినట్టైతే మేము బలవంతము చేతుమని చెప్పిరి. అందుమీదట యింటికి వచ్చి, మా బంధువులకంతా యెరుకచేశి, యోచించి,



కుటుంబములు సహితముగా వలసయెత్తి బయలుదేరి రాగా, ఫాదుషహ్ మనుష్యులున్నూ తరుముతూరాగా, మధ్యలో వక వది ప్రవాహం వచ్చినది. దాన్ని మా కులదేవతా ప్రసాదంవల్ల దాటి, యివతల గట్టుకు వచ్చి చేరితిమి. సదరహి ఫాదుషహ్ మనుష్యుల దాటడానికి వైపు లేక అక్కణ్ణె నిలిచిపోయిరి.

పిమ్మట, మేము బైలుదేరి రాయసంస్థానమైన ఆనెగొంది విజయనగరం పట్నానికి వచ్చిచేరి, వకసత్రములో వుంటూ వున్నయడల, రాయలుగారు వినబడి మమ్మున పిలిపించి, మీరు యెక్కడ వుండేది? యేమని అడిగినయెడల, పూర్వం డిల్లి పాదుషాహ్ గారివద్దనుండి, జరిగిన వృత్తాంతం యావత్తున్ను శ్రుతపరిచేటప్పుడు, వారు బహుసంతోషపడి, డాలు, తరవాయి, గుఱ్ఱము మొదలైన కొన్ని బహుమానములున్ను, కొన్ని రాణువునున్ను యిచ్చి, సరదారుగా నియమించి, పెనుగొండ సీమలో అహోబళం వగైరా కొన్ని గ్రామములను సర్వమాన్యముగా యిచ్చి, సర్వ జాగ్రతగా కాచుకుండమని, అప్పట్లో రాయసింసాసనానికి అధిపతియైన అంబ దేవ మహారాయలుగారు వుత్తరువు చేశిరి.

పిమ్మట ఆ మేరకు సదరహి అహోబళానికి పోయి, అక్కడి గ్రామాదులంతా విచారణ చేసుకుని, అహోబళంలోనే గృహనిర్మాణము చేశి, అందులో నివాసమై, అక్కడి స్వామివారినిన్ని సేవించుకుంటూ, సదరహి రాయలువారి సర్కారు పనులలో బహు జాగ్రతగా వుంటూ వుండినారు.

యిట్లావుండగా, మధుర సంస్థానములో చేరిన పళిని శివగిరి అనే కొండలో వుండే సుబ్రహ్మణ్య స్వామిగారు వీరి స్వప్నములో వచ్చి, మీరు కొద్ది దివసములో మధుర సంస్థానానికి కొన్ని హేతువులచేత రాబోతున్నారు. అప్పట్లో మీరు కోరుకున్న స్థలం యివ్వబోతున్నారు గనుక, మాగిరిని చుట్టియుండే అడివి స్థలమును అడిగి, పట్టిపాళయం కట్టుకొమ్మని స్వప్నం అయినది. యీ సంగతిని రాయసంస్థానములో నున్ను చెప్పుకొనిరి.

పిమ్మట నాలుగు అయిదు దినములలో పాండ్యరాజుకున్ను, చోళరాజుకున్ను యుద్ధమై, పాండ్యరాజు నిర్వహించలేక రాయసంస్థానానికి యెత్తుబడి వచ్చి యెరుగ చేశినయెడల, అప్పట్లో కోట్యం (కొట్టియం)

నాగమనాయడిని పిలిపించి, పాండ్య సంస్థానములో అనేక శల్యముగా వున్నది గనక, అక్కడికి పోయి శల్యములంతా తీరుపు చేశి రమ్మనిచెప్పి, కొంత దళమున్ను మా పూర్వీకులైన పెరియ కొండమనాయడి వగైరాలనున్ను కూడా కూర్చి పంపించిరి. అదే ప్రకారం మధురకు వచ్చి, అక్కడ వుండే శల్యములంతా నివర్తింప చేశినపిమ్మట, సదరహి నాగమనాయడు మధుర సంస్థానమును విడిచిపెట్టి రావడానికి మనసులేక రాయలవారి వుత్తరువును తోశివేశి తన స్వాధీనములో పెట్టుకొని వుండెను.

యిట్లావుండగా మా పూర్వీకులైన పెరియ ఓబళ కొండమ నాయడి వగైరావారు యిక్కడి శల్యములంతా తీర్చి అయినది గనుక, రాయలవారి వుత్తరవు ప్రకారం మనము అందరున్ను పోయి, రాయవారివద్ద యెరుక చేయవలెను. మనము యిక్కడ వుండడం బాగులేదని చెప్పినయెడల, నేను వచ్చేది లేదు; మీరు పోయి చెప్పుకోవలశినదని నిరాకరించి చెప్పినంతలో, వీరు బయలుదేరి పోయి నడిచిన వృత్తాంతం యావత్తున్ను రాయలువారి సముఖములో యెరుక చేశిన యెడల, వారికి కోపం వచ్చి, ఆ సభలో వుండేవారిని చూచి, కోట్యం నాగమనాయడి తలను తీసుకవచ్చేటందుకు యెవరికైనా సామర్థ్యము కలదా? యని చెప్పినారు.

అప్పుడు ఆ సభలోవున్న సదరహి కోట్యం నాగమనాయడి కుమారుడైన విశ్వనాథనాయడు వేచి నిలుచుకుని, నేను పోయి వారితలను తీసుకుని వస్తానని చెప్పేటప్పుడు, కొన్ని జనులను కూర్చి పంపించినయెడల వీరు మధురకు వచ్చి, వారితో యుద్ధం చేశి, చెయిపట్టుగా పట్టుకుని రాయలువారి యెదుట కొంచక పోయి విడిచినంతల్లో, వారికి కోపం వచ్చి, శిరసాజ్ఞ చేయమని ఉత్తరవైనది. అప్పుడు సదరహి విశ్వనాథనాయడు కత్తి దూసి కొట్టనూహించినాడు. యిట్టి సమయములో రాయలవారికి సంతోషం వచ్చి, ఆ వుత్తరువును నిలిపి, సదరహి నాగమనాయడికి యథాప్రకారం కోట్యం పనికి వుత్తరువు చేశి, వారి కుమారుడైన విశ్వనాథ నాయడికి పాండ్యదేశానికి పట్టం కట్టించి, అరియనాయక మొదలికి దళకర్తృత్వమున్ను, మా పూర్వీకులను కూడా పంపించి, అక్కడ బందోబస్తుచేశి అయిన తర్వాత, వీరు కోరుకున్న స్థలంలో భూమిని యివ్వమని ఉత్తరవైనది.. అదే ప్రకారముగా వారివెనక మధురకు వచ్చిచేరి, అరియనాయక మొదలారిగారు 72 బురులతో కోట వేయించి, అందులో 63 బురుజులకు కావలిన్ని యేర్పరిచి, వీరు కోరుకున్న ప్రకారం



భూమినిన్ని యిచ్చి, మకరతోరణం మొదలైన కొన్ని బిరుదులను బహుమానముగా యిచ్చినారు.

అటుతరువాత యిక్కడ పూర్వం దండకారణ్య వనముగానున్న, యిప్పుడు బిజ్జళనాయకన్ పట్టి అనే స్థలానికి తూర్పు దక్షిణముగా వున్న వక వటవృక్షముకింద, వలసగా దిగివున్న స్థలములో భోజనం చేశి, రాత్రి అక్కడనే వున్నయెడల, మా పూర్వీకులైన పెరియ ఓబళనాయడి స్వప్నములో, మా కులదైవమైన అహోబళ స్వామిగారు, నీతో కూడ నేను వచ్చివున్నాను. నాకు యిక్కడ వుండవలెనని మనస్సు వున్నది గనక, గుడి కట్టించమని వుత్తరవైనది. అదే మేరకు గుడి కట్టించి, అక్కడనే ఊరున్ను కలగ చేయవలెనని యత్నించగా, వక మనిషిమీద ఆవేశం వచ్చి, యిక్కడ ఊరు కట్టించవద్దు. యిక్కడికి ఆగ్నేయముగా వక గడియ దూరములో వక గొల్ల ఉన్నది తన పెనిమిటికి అన్నం తీసుకవచ్చి కాచుకున్నది. దాన్ని అడగమని వుత్తరవైనది. ఆ ప్రకారం సదరహి గొల్లచిన్న దాని వద్దకిపోయి అడిగినయడల, అది చెప్పిన ప్రకారం, అక్కణ్ణె ఊరున్ను కలగచేశి, దానికి ఆయపురి అని నామకరణం పెట్టి అక్కడనే వాసము చేశినారు.

యిట్లావుండగా, వారు వటవృక్షము కిందవున్న ఆలడిపెరుమాళ్లను సేవించడానికి నిత్యం పోతూవస్తూ ఉన్నప్పుడు, వకదినం రాత్రి స్వప్నములో ఆ స్వామివారు గొల్లచిన్నది ఉన్న స్థలానికి నేను రాబోతున్నాను. అక్కడ వక గుడిని నిర్మాణం చేయమని ఉత్తరవై అదేమేరకు గుడి కట్టించి, ఆ స్వామిని అక్కడ ప్రతిష్ఠచేయించి పూజించడానికి వక మనిషిని నియామకం చేశి అక్కడ వక కోటనున్ను వేయించి, అక్కడవుండి, మొదటి పట్టమైన పెరియ ఓబళ కొండమనాయుడుగారు ప్రభుత్వం చేశిన సంవత్సరములు 31.

రెండో పట్టం, సదరహి కుమారుడైన ఓబళ కొండమనాయుడు వారి కాలములో కొంత అడివిని కొట్టి, రయితులను చేర్చినదిన్నిగాక, సదరహి దేవాలయానికి ముఖ మంటపమున్ను కట్టించినారు. యిట్లావుండగా, వక దినం రాత్రి స్వప్నములో వడకొంగయనాట్టులో నుంచి (ఉత్తర కొంగుదేశము నుండి) వెలములు నూరిండ్లవారు కుటుంబ సహితముగా క్షామంచేత నిర్వహించలేక నీవద్దకు రాబోతున్నారు. వారికి

కావలసిన వత్తాసి (సహాయం) చేశి, వారికి యీ కొండలో ఊరు కలుగచేశి యివ్వమని స్వామి ఉత్తరవై, అదే మేరకు వారు రాగానై నిండా పరామర్శచేశి, ఆ కొండపైన మూడు ఊర్లు కలగచేశి, కొంత భూమిని నియామకము చేశిందిగాక, రాజధానికర్తలు వారి ఉత్తరువు ప్రకారం కుమారవర్గముగా నడుచుకుంటూ, యిరవై అయిదు సంవత్సరం దొరతనం చేశినారు.

మూడోపట్టం సదరహి కుమారుడైన కుమారకొండమ నాయుడి దినములలో ఓబళాపురం అనే గ్రామమునకు కొత్తగా నిర్మాణము చేశి, రయితులను స్థాపనచేశి, కోటయున్ను వేయించింది గాక, వరాహగిరి ప్రాంత్యమునందు యేనుగులు వుండుకొని, సుబ్రహ్మణ్య దేవాలయానికి పోతు వస్తువున్న, జనులను తొందరచేశి, పైరు మొదలైనదంతా ఫలచ్ఛేదం చేసుకుంటూ వుండి, వాటినంతా నిగ్రహించుకొని, బురు కావలి పనులలోనున్ను బహుజాగ్రతగా నడుచుకొని, స్వంత భూమిని యినాముగా అనుభవిస్తూ నలభై సంవత్సరములు ప్రభుత్వం చేశినారు.

నాలుగోపట్టం, సదరహి కుమారుడైన ఓబళ కొండమనాయడి కాలంలో కొన్ని భూములను చేర్చి, దొంగలు వగైరాలను నిగ్రహించుకుంటూ, బురుజు కావలి పనులలోనున్ను బహు జాగ్రతగా నడుచుకొని, స్వంత భూమిని యినాముగా అనుభవిస్తూ ప్రభుత్వం చేశిన సంవత్సరములు 18.

అయిదోపట్టం, సదరహి కుమారుడైన కొండమనాయుడి దినములలో, అక్కడికి దక్షిణ పార్శ్వమునందు వరాహగిరి సమీపములో వేటాడే నిమిత్యం పోయినప్పుడు అక్కడి వూరికి సమీపములో తుమ్మ చెట్టు కిందవున్న లింగమును చూచి, దర్శనము చేస్తున్న సమయములో, అక్కడి పొదలో నుంచి వక శశము బయలుదేరి దాన్ని వేటకుక్కలను విడిచి తరిమేటప్పుడు కొంతదూరం మట్టుకు పోయి, అది తిరుక్కొని యీ కుక్కలను తరిమివేశి పోయినదాన్ని చూచి, అక్కడ పుదుఆయక్కుడి అనే గ్రామమును నిర్మాణము చేశి, సదరహి లింగమును ఆవూరి మధ్యలో ప్రతిష్ఠచేయించి, అక్కడ వక గుంటనున్ను తొవ్వించి, వక కచ్చేరిన్ని కట్టించి, ఆ వూరి చుట్టూ కోటయున్ను వేశి, తమకు పారంపర్యముగా నడుస్తున్న భూమిన్ని యినాముగా అనుభవించుకుంటూ బురుజుకావలి పనులలో బహుజాగ్రతగా వుండి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 23.



ఆరోపట్టం, సదరహి కుమారుడైన ముత్తు కొండమనాయుడి దినములో, పెరియ కొళమనిన్ని, నడుక్కుళమనిన్ని రెండు గుంటలు తవ్వించి, అందుకు నీళ్లు వచ్చేటందుకు వకకాలువనున్ను తొవ్వించి, దానికింద కొంత నంజ సాగుబడి అయ్యేటట్టు యేర్పరచింది గాక అమరపూడి యనే గ్రామమును కలగచేశి, అక్కడ కోటయున్ను వేయించి, ప్రభుత్వం చేశిన సంవత్సరం 27.

ఏడోపట్టం, సదరహి కుమారుడైన పగడాల కొండమనాయకుడి దినములలో మేలుక్కోట యనే ఊరున్ను కట్టించి, కుమారనాయడి గుంట అని వక గుంటను తొవ్వించి దొరతనం చేశిన సంవత్సరములు 25.

ఏనిమదోపట్టం, ఓబళ కొండమనాయుడి దినములలో ఎట్టమనాయకన్ పట్టి, కంజమనాయకన్ పట్టి శంకర్ కుళం వగైరాలను కలగజేయించి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 11.

తొమ్మిదోపట్టం, సదరహి కుమారుడైన ఎట్టకొండమ నాయడి దినములలో పొట్టంబట్టి యనే గ్రామమున్ను, దేవనాయడి గుంటనున్ను యేర్పరచి, కొన్ని నేలను బ్రాహ్మలకు దత్తం చేశి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 17.

పదోపట్టం, సదరహి కుమారుడైన ముత్యాలు కొండమనాయుడి దినములలో కణక్కంబట్టి, పట్టికుక్కుళం వగైరాలను కలగచేశి, కొన్ని నేలను వక బ్రాహ్మడికి దత్తం చేశి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 25.

పదకొండోపట్టం, సదరహి కుమారుడైన కోటు కొండమనాయుడి గారి దినములలో శిందల్ వలశెయనె ఒక పట్టిని కలగచేశి, శ్రీరంగం వేదవ్యాస భట్టరులకు కొంత నేలను దత్తంచేశి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 25.

పన్నెండోపట్టం, సదరహి కుమారుడైన కుమార కొండమనాయుడు దినములో కొంబెప్పట్టి వగైరా 3 గ్రామములను కలగజేశి ప్రభుత్వంచేశిన సంవత్సరములు 18.

పద్మూడోపట్టం, సదరహి కుమారుడైన పెరియఓబళ కొండమనాయుడి దినములలో, కొంత అడివిని కొట్టించి కొంత భూమిని సాగుబడి చేయించిపెట్టి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 15.

పద్నాలుగోపట్టం, సదరహి కుమారుడైన కుమారకొండమ నాయుడి దినములలో వక కాలువ తొవ్వించి, పళయ ఆయక్కుడి అగ్రహారమున్ను కలగచేశి, వారలకు పెరుమాకుళం వగైరా రెండు గ్రామములను కొత్తగా నిర్మాణముచేశి, ఆ గ్రామములను సదరహి అగ్రహారీకులకున్ను, దేవస్థానానికిన్ని యినాం చేశి, యింకా చిల్లరగా కొన్ని బ్రాహ్మలకు భూములను యినాముగా విడిచింది గాక మయిసూరివారు యిక్కడ దిండిక్కల్ వరకు వచ్చి వ్యాపించినప్పుడు, తిరుమల నాయడి దళవాయి రామప్పయ్య వీరులతో కూడా దండెత్తి పోయి, సమాధానముగా వచ్చినారు.

రెండవది, తిరుమలనాయడుగారు సేతుపతి మీద యుద్ధానికి పోయినప్పుడు, కూడా పోయి రాజు మీద సన్మానముగా వచ్చిరి. మూడవది, తంజావూరి వారిమీద విజయరంగ చొక్కనాథ నాయుడుగారు యుద్ధానికి పోయినప్పుడు, కూడా పోయి రాజుమీద సన్మానముగా వచ్చినారు. యీ ప్రకారం ఉండి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 31.

పదిహేనోపట్టం, సదరహి కుమారుడైన కరుత్త కొండమ నాయుడి దినములలో శ్రీరంగ పట్నం హయిదరల్లీఖాన్ వారు దిండుకల్లుకు వచ్చినప్పుడ, సదరహి కరుత్తకొండమ నాయుడిగారిని పిలిపించి, యీ పాళయప్పట్టుకు కలి, 4000 రూకలు కిస్తి యేర్పరచి తీసుకుపోయినారు. అప్పుడు ఉండి దొరతనం చేశిన సంవత్సరములు 23.

పదహారోపట్టం, సదరహి కుమారుడైన కుమార కొండమనాయడి దినములలో, పరిక్కి వెంకటరాయులు దిండికల్లు సుబాకు వచ్చినప్పుడు పాళయప్పట్టు వారులనంతా పిలిపించినప్పుడు, సదరహి వారులనున్ను పిలిపించి సం.1కి కలి 5000, రూకలవంతున యిచ్చేటట్టు యేర్పరిచినందుకు, మీ రుసాయబున్ను, ఆ ప్రకారమే తీర్పుచేశినారు. యీ ప్రకారం ఉండి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 21.

పదిహేడోపట్టం, సదరహి సహోదరం తమ్ముడైన ఓబళకొండమ నాయడి దినములో దిండుకల్ సుబాసైదు సాయబున్ను మునుపటి



ప్రకారమె రూకలను తీసుకుంటూ వచ్చినారు. పిమ్మట రా. రా. మక్కుళోట్టు దొరల వగైరా కలకటరుగా వచ్చినప్పుడు సం.1కి 10000 కలి రూపకలువంతున యిచ్చేటట్టు నిష్కర్షచేశి, ఆ ప్రకారం నడుచుకుంటూ, బ్రాహ్మలకు కొంత భూమిన్ని యిచ్చి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 16.

పద్దెనిమిదో పట్టం సదరహి పిన్న తండ్రి కుమారుడైన నా తండ్రిగారు పెరియ ఓబళ కొండమనాయడి దినములలో, ఆరడేను సాహెబు దొరగారు దిండుకల్ శీమ వగైరాలకు కలకటరై వచ్చినప్పుడు టీపుసులతాను మీద జనల్ బ్రౌనుగారున్ను నిజామల్లి సరదారులతో కూడ శ్రీరంగపట్నానికి దండెత్తి ధారాపురములో వచ్చి, మకాము చేసుకొని తొండమానున్ని, మా తండ్రిగారినిన్ని పిలుపించిన యడల 500 జనములతో కూడా, నా తండ్రిగారు ధారాపురానికి పోయి సదరహి దొరలను కనుపించుకున్న యెడల, వారు మిక్కిలి సంతోషపడి, నా తండ్రిగారి తోకూడా వచ్చిన జనులలో ధారాపురములో 200 జనమున్ను, కాంగయములో 300 జనమున్ను వుంచి, ఠాణాపెట్టమని ఉత్తరవై ఆ ప్రకారం ఠాణయం పెట్టియుండి కొన్ని దినములు జరిగిన తరువాత, శ్రీరంగపట్నం స్వాధీనమైన పిమ్మట సదరహి ఠాణాయమును యెత్తి వేయమని ఉత్తరువు చేశినారు.

తిరిగిన్ని విరూపాక్షి కుప్పళనాయడిమీద నున్ను, పెరియ మరుదైశిన్న మరుదై శేర్వకారుడి మీదనున్ను, సదరహి ఆర్డీసు దొరగారున్ను, కర్నల్ యిన్నీసు దొరగారున్ను దండెత్తినప్పుడు, నా తండ్రిగారిని పిలిపించి కుంపినీ కార్యమునకు జనులను యిచ్చి వత్తాసి చెయ్యమని అడిగినయెడల 300 జనమున్ను, వక శేర్వకారుణ్ణి వెంబడి పంపించినపుడు, సదరహి పెరియ మరుదేశేర్వకారుడి వగైరాలును పెట్టుకున్న తర్వాత సదరహి జనులు 300న్ను ఉత్తరువు తీసుకొని ఊరికి వచ్చిచేరిరి.

యిందుకు మునుపు లార్డు ఆల్బట్టు దొరగారున్ను కర్నల్ యిన్నీసు దొరగారున్ను దిండల్లులో వచ్చి దిగినప్పుడు నా తండ్రిగారి సహితముగా నన్ను పిలిపించినప్పుడు అక్కడికి పోయి వారిని భేటీ చేసుకున్న యెడల, కుంపిణికి నిండా వత్తాసి చేశిన వారని నిండా సంతోషపడి, నాకు

వక పతకమును బహుమానము చేశి కష్టికుమార కొండమనాయుడని పేరున్ను యిచ్చినారు.

మేస్తరు ఆర్డీనుధొరగారు పైమాషీదారులను పిలువనంపించి, సదరహి ఆయక్కుడి పాళయప్పట్టును కొలతవేయమని ఉత్తరవైన ప్రకారం కొలిచిన వివరం: ఉద్దేశం:

పూర్వ పశ్చిమం 5 ఘడియల దూరం దక్షిణోత్తరం కొండ సహా 15 ఘడియలదూరం యీ చతురశ్రములోగా వున్న గ్రామం భూమియావత్తు ఆయక్కుడి పాళయపట్టులో చేరినదని చెప్పబడును. యిందులోగా అసల్ గ్రామం 8, ఉపగ్రామం 10, అంతు గ్రామములు 18.

సదరహి పాళయప్పట్టుకు చతురశ్రంలోగ వుండె నేల వివరం. 25 భాగం, గోలుసుతో అడివి, మిట్ట, నంజ, పుంజ సహా, గుంట 45183 ≡ యిందుకు తపశీల్ యెన్నటికి సాగుబడి కాని పరంబోకు భూమి 6629, 1110111 దేవాదాయం బ్రహ్మాదాయం వగైరా గుంట 2373, 111 ≡ 1 నంజగుంట 4338-1, పుంజగుంట 30841, 11≡ , అంతు గుంటలు 45183, 11≡

ఆయక్కుడి పాళయప్పట్టులో పట్టం కట్టుకున్నవారి 18 పట్టములకు శక సంవత్సర వివరం.

శాలీవాహన శకం 1321కి విక్రమ సంవత్సరం మొదలు, శకం 1372 ప్రమోదూత సంవత్సరం వరకు సం.411కి పట్టముల వంశావళి వివరం.

1. పెరియ ఓబళ కొండమనాయుడు విక్రమ సంవత్సరం మొదలు సాధారణ సంవత్సరం వరకు సంవత్సరములు 31.
2. ఓబళ కొండమనాయుడు విరోధికృతు సంవత్సరం మొదలు యువ సంవత్సరం వరకు సంవత్సరములు 25.
3. కుమారకొండమ నాయుడు ధాతుసంవత్సర మొదలు రాక్షస సంవత్సరం వరకు సంవత్సరములు 40.



4. ఓబళ కొండమనాయుడు నళ సంవత్సరం మొదలు శ్రీముఖ సంవత్సరం వరకు సంవత్సరములు 18.
5. కుమార కొండమనాయుడు భవ సంవత్సరం మొదలు దుర్ముఖ సంవత్సరం వరకు సంవత్సరములు 23.
6. ముత్తు కొండమనాయుడు హేవళంబి సంవత్సరం మొదలు రుధిరోద్గా సంవత్సరం వరకు సంవత్సరములు 27.
7. పగడాల కొండమనాయుడు రక్తాక్షి సంవత్సరం మొదలు సర్వధారి సంవత్సరం వరకు సంవత్సరములు 25.
8. ఓబళ కొండమనాయుడు విరోధ సంవత్సరం మొదలు వికారిరి సంవత్సరం వరకు సంవత్సరములు 11.
9. ఎఱ్ఱ కొండమనాయుడు శార్వరి సంవత్సరం మొదలు నళ సంవత్సరం వరకు సంవత్సరములు 17.
10. ముత్యాల కొండమనాయుడు పింగళ సంవత్సరం మొదలు విషు సంవత్సరం వరకు సంవత్సరములు 25.
11. కోట్టు కొండమనాయుడు చిత్రభాను సంవత్సరం మొదలు విరోధికృతు సంవత్సరం వరకు సంవత్సరములు 30.
12. కుమార కొండమనాయుడు పరీదావి సంవత్సరం మొదలు శుక్ల సంవత్సరం వరకు సంవత్సరములు 18.
13. పెరియ ఓబళ కొండమనాయుడు ప్రమోదూత సంవత్సరం మొదలు తారణ సంవత్సరం వరకు సంవత్సరములు 15.
14. కుమార కొండమనాయుడు పార్థివ సంవత్సరం మొదలు రాక్షస సంవత్సరం వరకు సంవత్సరములు 31.
15. కరుత్తు కొండమనాయుడు నళ సంవత్సరం మొదలు బహుధాన్య సంవత్సరం వరకు సంవత్సరములు 23.
16. కుమార కొండమనాయుడు ప్రమాది సంవత్సరం మొదలు వికారి సంవత్సరం వరకు సంవత్సరములు 21.

17. ఓబళ కొండమనాయుడు శార్వరి సంవత్సరం మొదలు రాక్షస సంవత్సరం వరకు సంవత్సరములు 16.

18. పెరి ఓబళ కొండమనాయుడు నళ సంవత్సరం మొదలు ప్రమోదూత సంవత్సరం వరకు సంవత్సరములు 15.
అంతు పట్టములు 18కి సంవత్సరము 411.

పందొమ్మిదో పట్టమైన కుమార కొండమనాయుడనే నేను శకం 1733కి, ప్రజోత్పత్తి సంవత్సరం మొదలు నా తండ్రిగారు ఉండగానే నేను పట్టానికి బాధ్యస్తుడుగా యేర్పడి, నా తండ్రిగారు నిశ్చయించుకున్న ప్రకారం వరహాలు 4795, 111 వంతున ప్రతి సంవత్సరమున్ను సర్కారుకు చెల్లించుకుంటూ, పాళయపట్టు సర్కారు పనులలో బహుజాగ్రతగా వుంటున్నాను.

యిదిగాక పూర్వం, ఉత్తరములోనుంచి వచ్చిన ముగ్గురు సరదారు లలో పళణి చిన్నోబనాయుడు, రెట్టయంబాడి బోడి తొప్పానాయుడు వీరు యిద్దరున్ను మాకు సమీప బంధువులుగా వున్నందున, వారితోపడుచు లను యిచ్చి పుచ్చుకుంటూ సంబంధం నడుస్తూ వచ్చేది.

సదరహి పళిణి, రెట్టంబాడి యీ రెండు పాళయప్పట్టువారులున్ను వకరికి వకరు దాయాదులుగానున్నారు యిదిగాక పాళయపట్టులో పారం పర్యముగా పట్టమయ్యేది యేలాగంటె, పూర్వం పట్టములో వుండేవారికి శరీరావధాన సమయములో పెద్ద కుమారుణ్ణి పిలుపించి, మంగళస్నానము చేయించి, వస్త్ర భూషణాదులతో అలంకారము చేశి, పట్టపు ఆయుధమును అతని వద్ద యిచ్చి తీసుకున్నవాడై, చావడి నటనాటకశాలలో కొలువును జరిగించేది. ఆ పట్టములో వుండేవాడు తండ్రిని చూడగూడదు. తండ్రి దైవీకముగ పోయినా, బైట తెలశేటట్టు విచారపడగూడదు. కర్మములు పోయినా, బైట తెలిశేటట్టు విచారపడగూడదు. కర్మములు చేశే పనులు యావత్తున్ను చిన్న కుమారుణి చేత జరిపించే మామూలు.

యిదిగాక నా తండ్రిగారైన పెరి ఓబళ కొండమనాయుడు గారు అక్షయ సంవత్సరములో, రెట్టయంబాడి ముతాగ్రామాదులు 17న్ను యేలంలో ఎత్తి ముతాబేరేజు మూడువేల నన్నూట చిల్లర వరహాలను



సర్కారుకు చెల్లించుకుంటూ వచ్చిన ప్రకారం, నేనున్ను చెల్లించుకొని, సదరహి ముతానున్ను నేనే షనుభోగం చేసుకుంటూ వస్తున్నాను.

యీ ప్రకారం కుంపిణీవారి వుత్తరవు చొప్పున నడుచుకుంటూ, ఆయక్కుడిలో వుంటున్నాను. 1816 సంవత్సరం యేప్రేల్ నెల 16తేది ఆయక్కుడి జమీందార్ కమట్టి కుమార కొండమనాయుడు.

# పళణి పాణిపాత్ర ఒడయారి మఠం కైఫీయతు

కోయంబుత్తూరు జిల్లా అయ్యంబల్లి తుకుడీ దిండకల్లు శీమలో చేరిన పళిణిలో వుండె పాణిపాత్ర ఉడయారి వంశావళి మొదలైనది.

యిక్కడ పురాణకథలను కొంత వ్రాశియున్నది. అనగా, అగస్త్యుల వారి వుత్తరువు మీద హిడింబాసురుడనే వాడు, ఉత్తరపు కేదారం, ఈశాన భాగములోనుంచి సత్రగిరి, శివగిరి యనే రెండు పర్వతాలనున్ను కావడిగా కట్టుకొని యిక్కడికి వచ్చినయెడల, బహుబళువుగా వుండియు, మొయ్యలేక అక్కడ కింద పెట్టివేశినాడు. పిమ్మట కొన్ని హేతువులచేత అగస్త్యులున్నూ అక్కడికి వచ్చి, స్వామిని దర్శించి పోయినారు. హిడింబాసురుడు స్వామిని నిండా ప్రార్థించిన యెడల, అతనికి కొంత వరమున్ను యిచ్చినారు. అటుపిమ్మట బ్రహ్మదేవుడు, దేవేంద్రుడు భోగరు అనే ఋషీశ్వరులు వీరంతా స్వామిని బహుకాలము పూజించినారు.

భోగరనే ఋషీశ్వరులు పూజించే కాలములో కలియుగం పుట్టినది. ఆయన శిష్యుడైన కన్నడియ పరదేశి, పులిప్పాణిపాత్ర ఉడయారు అనేవారు అష్టాంగయోగ సిద్ధులు గలవారై, కలి 116 సంవత్సరములకు పైన సదరహి స్వామిని, భోగలవారి ఆజ్ఞప్రకారం పూజచేసుకుంటూ వచ్చినారు. అక్కడ షణ్ముఖనది యని వొక యేరువున్నది. అందులోనుంచి తిరుమంజనానికి తీర్థం తీసుకొని రావడం.

పిమ్మట, ఆయనశిష్యుడు నయనారప్పండారత్తారు అనేవారు సదరహి స్వామిని పూజించుకొని వచ్చినారు. ఆ కాలములో శేరన్ పెరుమాళు అనే మలయాళపు దేశపురాజు అక్కడికి వచ్చి, ఆ స్వామిని దర్శించి, గర్భగృహ, అర్ధమంటపం మొదలైనదిన్ని కట్టించి, శిలాశాసనమున్ను చేశియున్నాడు.

పిమ్మట సదరహి నయినార పండారమనేవాడు గురువులవారి వుత్తరవు ప్రకారం వివాహం చేసుకొని, పిమ్మట, అతని కడుపులో పుట్టిన



కారన్‌పాడిపాత్ర ఉడయారు అనేవాడు పూజించుకుంటూ వచ్చినారు. అతని కుమారుడు కుమారస్వామి పాత్ర ఉడయారు. అతనికుమారుడు పాణీశ్వర పులిప్పాణి ఉడయారు. వీరు గతించిపోయిన సమధిస్థానమున్ను వున్నది.

యిట్లావుండగా కలి శక సంవత్సరం 4285కి పైన ఆరుముఖ పులిప్పాణి పాత్ర ఉడయారు సదరహి దేవాలయం వగైరాలను పూజ చేస్తున్నకాలములో, ఉత్తరాదిలో నుంచి చెంచుజాతియైన కోసల చిన్నోబనాయడు వగైరా 160 యిండ్లవారు వరాహగిరి వద్దున వచ్చి దిగియుండి, పిమ్మట సదరహినాయడు, ఆరుముఖ పులిప్పాణిపాత్ర ఉడయారివద్ద శిష్యత్వాన్ని పొంది, ఆ స్వామిని దర్శించి, వారి కటాక్షంవల్ల అక్కడనే గ్రామములను యేర్పరచుకొని వృద్ధికరముగా వుండి, ఆ పళిణి పాళయప్పట్టును యేలుతూ, ఆ శివగిరిమీద వుండే సుబ్రహ్మణ్య స్వామికి పూజమొదలైనదిన్ని చక్కగా జరుపుతూ వుండిందిగాక, అతని వంశములో ఉద్భవించిన వారలంతా సదరహి ఆరుముఖ పులిప్పాణిపాత్ర ఉడయారి వంశస్థులను శిష్యత్వమును పొందినవార్లైరి.

యిట్లావుండగా, రామప్పయ్య అధికారం చేస్తువున్న దినములలో, వారు ఆ స్థలానికి వచ్చి, ఆ స్వామి అష్టబంధనం చేశి, కుంభాభిషేకం చేశేటప్పుడు, పండారపువారు పూజచేస్తే, బ్రాహ్మలు తీర్థప్రసాదం పుచ్చుకోవడానికి యుక్తపడలేదని 4 శివబ్రాహ్మలను పూజకు యేర్పరిచిరి, అందుకుగాను వారలకు కొంత స్వతంత్రమును నిష్కర్ష చేశి, తిరుమంజనం, పుష్పం, చందనం వగైరా కార్యములను సదరసి పండారపువారలే యెప్పటివలెనే వుండి జరిపించేటట్టు యేర్పరచి దిట్టం చేశి, ఆ ప్రకారం జరుగుతూ వస్తున్నది.

యిదిగాక నవరాత్రియందు భోగరువారు నిష్ఠలోవున్న స్థలమందు వుండే దుర్గమొదలైన దేవతలకు కాపుకట్టి, పూజచేశి, విజయదశమినాడు విల్లున్ను అంబున్ను యేనుగమీద పెట్టుకొని, గ్రామప్రదక్షిణం చేస్తున్ను, మహర్నవమిమంటపానికి పోయి, అంబువేశి అయిన తర్వాత, గుడికిపోయి, అక్కడ పరివట్టం కట్టుకొని, పాణిపాత్ర ఉడయారు మఠానికి వచ్చేది.

యిదిగాక, యీ మఠానికి పట్టానికి వచ్చేవారికి పట్టం కట్టే వివరం: ధొరలు కార్యస్థులు మొదలయిన వారంతాచేరి, శివబ్రాహ్మలచేత

యాగశాలవేశి, కలశస్థాపనం చేశి, పట్టాభిషేకమును జరిపించి, సకల వాద్యములతో గ్రామప్రదక్షిణం చేశేది.

యిదిగాక, యీ మఠానికి లోగడ 5 పట్టం అయిన తర్వాత మధ్లయో అనేక పట్టములవారిపేరు తెలియలేదు. పాళయప్పట్టువారు యిక్కడికి వచ్చినదినము మొదలు కొని పట్టపువారల వివరమును వ్రాశియున్నది.

మొదట ఆరుముఖ పులిప్పాణి పాత్ర ఉడయారు పట్టం మొదలుకొని 16 పట్టంవరకు కట్టుకున్న వారిపేరులను వివరించి యుండేదిగాక, యిప్పుడు శ్రీముఖ సంవత్సరం, అల్పిశినెల, 28తేది హరికృష్ణ పులిప్పాణిపాత్ర ఉడయారికి ఆచార్యభిషేకం చేశి, పట్టంకట్టి, వారు యీ అధీనములో యజమానుడై యున్నారు. వీరికి పల్లకి, ఉభయచామరం, సురీటీ, ఛత్రం, దివిటీ, యిది మొదలయిన బిరుదులంతా కలవు. అది యిప్పుడు పెట్టుకొనేటందుకు నిర్వాహకములేదు. యీ ప్రకారం 1816 సం.యేప్రేల్ నెల, 28 తేదికి, అరవం ధాతు సం. చిత్రినెల 18తేది, హరికృష్ణ పులిప్పాణి పాత్ర ఉడయారి చైవ్రాలు.



# నిలకోట్టై పాళయప్పట్టు కైఫీయతు

మధురజిల్లా, దిండుకల్ వగైరా తాలూకా, నిలకోట్ట పాళయపట్టు జమీందారు కూళప్పనాయడి వంశావళి మొదలైన కైఫీయతు

పూర్వం రాయసంస్థాపనము మీద బాలీశరు దండెత్తి వచ్చినప్పుడు, సంస్థానం యెత్తుబడియై పయ్యే సమయములో, మ.రా.రా. రాయలువారు యెర్రని వస్త్రములను తీసుకవచ్చి పెట్టి, యిందులో, సంసారమునందు ఆశలేనివార్లై వెనక తియ్యక ముందుకు పొయ్యేవార్లు యెవరో వార్లంతా యీ యెర్రవస్త్రములను యెత్తుకొని తాంబూలం తీసుకుంటు రణరంగానికి పొమ్మని వుత్తరువు చేశిరి.

అప్పుడు, మా పూర్వీకులు పెంజువల్లక్కారు గోత్రముల వారిన్ని, మాక్కళ నాయడి గోత్రముల వారినిన్ని పిలుచుకొనిపోయి, పరసైన్యములో పడి, యుద్ధం చేశి, బహుస్తోమమును హతంచేశి, విరగ కొట్టించి వచ్చినారు. అప్పుడు రాయలవారు నిండా సంతోషపడి శ్వేతాశ్వం, శ్వేతచ్ఛత్రం మొదలయిన బహుమానం చేశి, వస్త్రాభరణాదులు యిచ్చి, మధురకు పడటమ మూడు ఆమడ దూరములో యెన్నటికి నిలకడగా వుండేటట్టు వకకోట వేసుకొమ్మని ఉత్తరవైనది. అదే ప్రకారం మంటిచేత వకకోట వేశి, అందుకు నేలకోట అని నామధేయం వుంచి, అందులో కొన్నిదినములు వాసముగా వుండినారు. అప్పుడు రాయలు వారు, ఆ అడివినంతా కొట్టి దురస్తుచేశి, సాలుకు 1000 మాడలు సర్కారుకు చెల్లించమని ఉత్తరవు చేశిరి. అవ్వట్లో మా పూర్వీకులైన మాక్కళనాయడు అనేవారు బదులు వ్రాశిన వయినం:

యిక్కడ అడివి, నిండా అరణ్యముగా వున్నది. తాము ఉత్తరవు చేశ్ని ప్రకారం మాచేత జరగనేరదని వ్రాసుకున్నయెడల, 10 సంవత్సరము లకు యినాం చేశియున్నాము. అడివిని కొట్టి దురస్తు చేయమని ఉత్తరవై అదే ప్రకారం దురస్తుచేశి, ఆ భూములను 10 సంవత్సరమునకు యినాముగా అనుభవించిన పిమ్మట సాలు 1కి 1000 మాడలువంతున

సర్కారుకు చెల్లిస్తూ వచ్చిరి. యీ ప్రకారం సదరహి మాక్కళనాయడు ప్రభుత్వం చేశిన సంవత్సరములు 12.

రెండోపట్టం, సదరహి కుమారుడైన కూళప్పనాయడు చిన్నవాడైనందుచేత, దొంగలరాటు శానా అయినందున భూమి వశవర్తి లేకవుండినది. అట్టి తరుణములో, ఆ మధురశీమకు అధిపతియైన చంద్రశేఖర పాంద్యునివద్ద పోయి కాచుకున్న యెడల, ఆ సమయమందు చోళదేశంలోనుంచి వీరశేకర చోళరాజు అనేవాడు సదరహి పాండ్యరాజు మీద దండెత్తినపుడు, అతడు నిర్వహించలేక, రాయసంస్థానానికి పొయ్యేటప్పుడు, మా పూర్వీకులైన కూళప్పనాయడున్ను కూడా పోయినాడు.

పిమ్మట కొన్ని హేతువులచేత కోట్టం నాగమనాయడి కుమారుడైన వశ్వనాథ నాయడికి మధురకు పట్టమై వచ్చినప్పుడు, అతని వద్ద వచ్చి కాచుకున్న యెడల సదరహి విశ్వనాథ నాయుడున్ను దళవాయి అరియనాయక మొదలారిన్ని మధురకు చుట్టు కోటవేయించి, అందుకు 72 బురుజులను యేర్పరచి, దానికి 72 పాళయప్పట్టు వారలను కావలిగా నియమము చేశేటప్పుడు మా పూర్వీకులను విచారించి వక బురుజు కావలిగా నియమము చేశి, అందుకుగాను నిలక్కోట వగైరా 9 గ్రామములను యినాం చేశినారు.

అటుపిమ్మట కైత్తాత్తుకోట పంచపాండ్యులమీద యుద్ధానికి పోయినప్పుడు, మీ పూర్వీకులనున్ను కూడా రమ్మని పిలిచినయడల, వీరున్ను కూడా పోయి యుద్ధం చేశి వారలను జయించి వచ్చినారు పిమ్మట సదరహి విశ్వనాథ నాయడు తిరుచనాపల్లికి పొయ్యేడప్పుడు మాపాళయప్పట్టు మార్గాన వచ్చినయెడల దండు సరఫరా చేశి విందు మొదలయినది చేయించి పెట్టి అక్కడ వుత్పత్తిచేశిన గుంట గ్రామాదులంతా చూపించినయడల నిండా సంతోషించి ఒంబదు గ్రామం కూళప్పనాయుడని పేరున్ను యిచ్చి, నీయంత త్రాణి గలవాడు యెవరు లేదని చెప్పి సం.1కి 1000 మాడలు సర్కారుకు కట్టుతూ వచ్చేటట్టు నీమంచేశినారు. ఆ ప్రకారం వుండి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 25.

మూడోది సదరహి కుమారుడైన పెరియ శింగమనాయడు తోపారూకలను చెల్లిస్తుయేలిన సంవత్సరములు 25. నాలుగోపట్టం, సదరహి కుమారుడైన కూళప్పనాయడు సాలుకు 2000 మాడలువంతున కుట్టకొని



యేలిన సంవత్సరములు 30. అయిదవది, సదరహి కుమారుడైన పెరియ నాగమనాయడు అదేప్రకారం తోపారూకలను కట్టుకొని యేలిన సంవత్సరములు 30. ఆరోది సదరహి కుమారుడైన కూళప్పనాయడు సదరహి ప్రకారం రూకలు కట్టుకొని యేలిన సంవత్సరములు 25. యేడోది అతని కుమారుడు శిందమనాయడు అదేప్రకారం రూకలు చెల్లించుకొని యేలిన సంవత్సరములు 30. యెనిమిదోది, సదరహి కుమారుడైన నాగమనాయడు అహోబళం నరసింహ స్వామిగుడి కట్టి, ప్రతిష్ఠ చేయించి సదరహి ప్రకారం యేలిన సంవత్సరములు 25. తొమ్మిదోది సదరహి కుమారుడైన పెరియ మాక్కళనాయడు తిమ్మరాయడి దేవస్థానం గుడి కట్టించి యేలని సంవత్సరములు 35. పదోది, సదరహి కుమారుడైన కూళప్పనాయడు అళగరుగుడిన్ని కట్టించి, గుంటను తొవ్వి,చి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 25. పదకొండోది, సదరహి కుమారుడైన బీడుకూళప్ప నాయడు యేలిన సంవత్సరములు 30. పన్నెండోది, సదరహి కుమారుడైన దండు కూళప్పనాయడు, రామప్పయ్యగారు సేతుపతి యుద్ధానికి పోయినప్పుడు, వీరున్ను కూడా పోయి యుద్ధం చేశేయడల, ఆ సేతుపతి యిలాఖావారు పామనేరుదాటి పారిపోయిరి. అప్పుడు ఆపామనేటికి గట్టుకట్టి,చి వారలతో యుద్ధంచేశి పట్టుకొనివచ్చినారు. గనుక, దండుకూళప్పనాయుడని రామప్పయ్యగారు పేరుయిచ్చినారు. యీ ప్రకారం వుండియేలిన సంవత్సరములు 25. పద్మూడోది, సదరహి కుమారుడైన నాగమనాయడు నేలకోటను రాళ్లతో కట్టించి, అగ్రహారం ప్రతిష్ఠచేశి, గుంటను తొవ్వించి యేలుతూ వచ్చిన సంవత్సరములు 30. పద్నాలుగోది, సదరహి కుమారుడైన కూళప్పనాయడు ఈశ్వరుని గుడి కట్టించి, రెండు గ్రామములను కలగచేశి, రెండు గుంటలనున్ను తొవ్వించినారు. వీరు యేలిన సంవత్సరములు 25. పదిహేనోపట్టం, సదరహి కుమారుడైన శిద్దమనాయుడి దినములలో హైదరల్లీఖాన్ దిండుకల్ శీమను కట్టుకొని 5000 మాడలు తోపారూకలు నిశ్చయించినప్పుడ, రెండు గ్రామములను వక వర్తకునివద్ద కుదవవుంచి రూకలు తీశి శ్రీరంగ పట్టణానికి పంపించిన యెడల, సదరహి వర్తకుడు చనిపోయినాడు. అప్పుడు ఆ రెండు గ్రామములను సదరహి హైదరల్లీఖాన్ వారు బలవంతముగా కట్టుకున్నారు. అపుడు ఉండియేలిన సంవత్సరములు 30. పదహారోది సదరహి కుమారుడైన కూళప్పనాయడి వారి దినములలో దిండుకల్లుకు సైదుసాయబు అధికారముగా వచ్చినప్పుడు అతడు 5900 మాడలు

తోపారూకలు నిశ్చయించి, ఆ ప్రకారం కట్టుకొని ప్రభుత్వం చేశిన సంవత్సరములు 15. పదిహేడోది, సదరహి కుమారుడు కూళప్పనాయుడి దినములో రంగమక్కుళోట్టు దొరగారు కలకటరుగా వచ్చినారు. వారివద్ద మా సంగతి యావత్తు తెలియచేశిన యెడల, వారు చాలా విచారించి, సదరహి రెండు గ్రామాలున్ను కూడా జారీచేశి, కలి 5900 మాడలు తోపా నిశ్చయించినారు. ఆ ప్రకారం కట్టుతు వచ్చినయెడల, ఉంజి దొరగారు కలకటరుగా వచ్చినయెడల, వారు సదరహి రెండు గ్రామములను జప్తి చేశివేశిరి. గనుక రూకలు నిలువబడినది. అటువెనక, ఆరడీసుదొరగారు కలకటరుగా వచ్చినారు. అప్పుడున్ను రూకలు నిలువబడినది. యిదిగాక నావద్ద వున్నకొన్ని ఆయుధమువగైరా సామానులను కొండలో దాచిపెట్టి వుంటిని. అది అగుబడినందుచేత నా మీద కోపం చేశి, నా పాళయప్పట్టును కొందరు శిపాయీలు మొదలైన మనుష్యులను పంపించి, జప్తి చేశి, వారి ఠాణాపెట్టినారు. అప్పుడు నా సంసారము మొదలనైనవారులను వేరేవక వూరికి పంపించివేశి, నేను ఆ నైయూరు కళ్లనాటుకు పోయివుంటిని.

పిమ్మట, అక్కడనుంచి కొన్ని జనులను చేర్చుకొని, రాత్రిక్రి రాత్రియే నేలకోటకు వచ్చి, కుంపిణీ మనుష్యులతో యుద్ధం చేశినయెడల, నిర్వహించలేక కొండమార్గముగా పరిగెత్తిపోతిని. షప్పుడు ఆరడీసు దొరగారు యీ సంగతి వినబడి నిండా కోపము వచ్చి అప్పుడు ఒక *విళంబరం వేశినారు. అది యేమంటె: నాతలను తీసుకవచ్చేవారికి వేయి వరహాలు యినాం యిచ్చేటట్టున్ను నా సంసారం మొదలైనవారలను పట్టి తీసుకవచ్చిన వారికి 500 రూపాయలు ఇనాం యిచ్చేటట్టున్ను ప్రసిద్ధి పరిచినయెడల, నా సంసారమునంత కొందరు పట్టియిచ్చివేశినారు. యీ సంగతి యావత్తున్ను నాకు మిక్కిలి అంతరంగ స్నేహితుని చేత వినబడి, యిఘను తల పోతున్నదని యోచించి, నేను బిచ్చపు వాడివలె వేషం వేసుకొని, సదరసి ఆరడీసు దొరగారు ఉదయాన లేచి బయిటికి వచ్చేటప్పుడు వారికాళ్లమీద పడినయడల, యెవరని అడిగిరి. నేను, కూళప్పనాయడని చెప్పినంతలో ముక్కుమీద చెయిపెట్టుకొని, ఆశ్చర్యముగ ఘడియశేపుని నిలిచి చూచివేశి, హాజరుగా వుండమని ఉత్తరువు చేశినారు. ఆ ప్రకారం కాచుకుని 10 దినములు అయిన పిమ్మట

* విళంబరం = ప్రకటన



ఖర్చుకు లేదని మనివి చేసుకున్నందుకు నా ఆయుధములను అమ్మిన బాబతలో 131 చిల్లర కలిరూకలను యివ్వమని ఉత్తరవైనది.

పిమ్మట, అదిన్ని శెలవైన వెనక తిరిగి చెప్పుకున్న యెడల నెల 1కి 50 రూపాయలువంతున సంబళం నిశ్చయించినారు. తర్వాత మేస్తర్ బేరీసు దొరగారు కలకటరుగా వచ్చినారు. వారి దినములలో వరుషం చక్కగా కురిశి నా పాళయప్పట్టు గ్రామాదులయందు చక్కగా సాగుబడి అయి, అధికరూకలు ఉత్పత్తి అయినది. అప్పట్లో సదరహి దొరగారు రక్తాక్షి సంవత్సరమందు నన్ను పిలిపించి, కలి 21479 మాడలు రూకలను యిచ్చి, సం.1కి కలి 11750 మాడలును బేరీజు నిశ్చయించి, నా పాళయప్పట్టు శీమను జారీ చేశినారు.

పిమ్మట, రక్తాక్షి సంవత్సరం మొదలు ప్రమోదూత సం. వరకున్ను చక్కగా వరుషం లేక పోయినందున, ప్రతి సంవత్సరమున్ను 4 వేలు, 3వేలు కమ్మివచ్చి, అందుకు మునుపు కుంపినీవారు యిచ్చిన రూకలతో భర్తీచేస్తు వస్తిని. ప్రమోదూత సంవత్సరములో వెయ్యిమాడలు బాకి నిలిచి, అందుకుగాను సర్కారులోనుంచి అమీనాను నియమముచేశి పంపించి వున్నారు. యీ ప్రకారం వుండి ప్రభుత్వం చేశిన సంవత్సరములు 27.

దీనికింద సదరహి జమీందారి వంశావళి క్రమమముగా శకములను వ్రాయబడమవుతున్నది. శాలీవాహన శకం 1288 రుధిరోద్గారి సం. మొదలు శకం.1732 ప్రమోదూత సంవత్సరం వరకు సం.444కి పట్టం 17. యిందుకు వివరం:

2. కూళప్పనాయడు భవ సంవత్సరం మొదలు విళంబి సంవత్సరం వరకు సంవత్సరములు 25.

3. పెరియశిందమ నాయడు విళంబి సంవత్సరం మొదలు దుందుభి సంవత్సరం వరకు సంవత్సరములు 25.

4. కూళప్పనాయడు దుందుభి సంవత్సరం మొదలు ఖర సంవత్సరం వరకు సంవత్సరములు 30.

5. పెరియనాగమ నాయడు ఖర సంవత్సరం మొదలు రౌద్రి సంవత్సరం వరకు సంవత్సరములు 30.

6. కూళప్పనాయడు రౌద్రి సంవత్సరం మొదలు తారణ సంవత్సరం వరకు సంవత్సరములు 25.

7. శిందమనాయడు తారణ సంవత్సరం మొదలు ప్రమోదీచ సంవత్సరం వరకు సంవత్సరములు 30.

8. నాగమనాయడు ప్రమాదీచ సంవత్సరం మొదలు ఈశ్వర సంవత్సరం వరకు సంవత్సరములు 25.

9. పెరియమాక్కళనాయడు ఈశ్వర సంవత్సరం మొదలు విరోధికృతు సంవత్సరం వరకు సంవత్సరములు 35.

10. కూళప్పనాయడు విరోదికృతు సంవత్సరం మొదలు యువ సంవత్సరం వరకు సంవత్సరములు 25.

11. బీడుకూళప్పనాయడు యువ సంవత్సరం మొదలు క్రోధి సంవత్సరం వరకు సంవత్సరములు 30.

12. దండుకూళప్పనాయడు క్రోధి సంవత్సరం మొదలు విభవ సంవత్సరం వరకు సంవత్సరములు 25.

13. నాగమప్పనాయడు విభవ సంవత్సరం మొదలు హేవిళంబిసంవత్సరం వరకు సంవత్సరములు 30.

14. కూళప్పనాయడు హేవిళంబి సంవత్సరం మొదలు దుర్మతిసంవత్సరం వరకు సంవత్సరములు 25.

15. శిందమనాయడు దుర్మతిసంవత్సరం మొదలు వికృతి సంవత్సరం వరకు సంవత్సరములు 30.

16. కూళప్పనాయడు వికృతి సంవత్సరం మొదలు క్రోధి సంవత్సరం వరకు సంవత్సరములు 15.

17. కూళప్పనాయడు క్రోధి సంవత్సరం మొదలు ప్రమోదూత సంవత్సరం వరకు సంవత్సరములు 27.

మొత్తం సంవత్సరములు 444.

Printed by
**Royapettah Stationery and Printing and Allied Products**
**Producers Indl. - Co.op Society Ltd.**
26, Koya Arunagiri First Street Royapettah
Madras - 600 014. ☎ : 84 56 70